ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

18-4-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 77, పేజీలు : 12 వెల : 6.50

కరోనా తాజా కేసులు తొమ్మిదివేలు పైనే 2లో

తైవాన్ జలసంధిలో అమెరికా యుద్ధనౌక 9లో



సోమవారం విజయవాడలో ఇఫ్తార్ విందు ప్రార్థనల్లో సీఎం జగన్, డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా తదితరులు

## మైనార్టీల సంక్షేమానికి పూర్తిస్థాయిలో చర్యలు

ఇఫ్తార్ విందులో సీఎం జగన్ 2లో

# చిరుధాన్యాలకు ప్రత్యేక బోర్డు



## ఇక వేగంగా కొనుగోళ్లు

## మిల్లెట్ల ప్రాసెసింగ్‌పై ప్రత్యేక దృష్టి

## జిల్లాకో ఆహారశుద్ధి కేంద్రం ఏర్పాటు: సీఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్ 17, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో ప్రత్యామ్నాయ పంటల సాగులో భాగంగా చిరుధాన్యాలను ప్రోత్సహించేందుకు ఏపీ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. వరి,వాణిజ్య పంటల సాగుతో పాటుగా చిరు ధాన్యాల ఉత్పత్తికి ఊతంగా ప్రభుత్వం నిలుస్తోంది. ప్రత్యేక చిరు ధాన్యాల(మిల్లెట్స్) బోర్డు ద్వారా కొనుగోళ్ళను వేగవంతం చేస్తోంది.ఇందుకు సంబంధించి సీఎం జగన్మోహనరెడ్డి పూర్తి స్థాయిలో చర్యలను చేపట్టాలని అధికారులకు కీలకాదేశాలు జారీ చేస్తున్నారు.సమాచార శాఖ ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి రైతుల అభ్యున్నతికి రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని ముఖ్యమంత్రి జగన్ తెలిపారు.రైతులకు పంట పెట్టుబడి సాయంతో పాటు,వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ,మార్కెటింగ్ సదుపాయాలను కల్పిస్తోందన్నారు.సన్న,చిన్నకారు రైతులకు, కౌలుదారులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.చిరుధాన్యాలను ప్రోత్సహించే దిశలో సీడ్ కమ్ మిలెట్ ప్రోసెసింగ్ యూనిట్లు అందుబాటులోకి వస్తాయన్నారు.నియోజకవర్గాల వారిగా తొలివిడతలో 3250 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు,మలివిడతలో అదే సంఖ్యలో ఏర్పాటు చేస్తామన్నారు.వీటిలో హార్వేస్టర్లు, 85హబ్స్ ఏర్పాటు చేస్తారు. మూడవ దశలో ఈ ఏడాది డిసెంబరునాటికి 4250 సెంటర్లు. 535 హార్వెస్టర్లు,85 హబ్స్ ఏర్పాటు చేస్తారు.మొత్తంగా 10750 కమ్యూనిటి కేంద్రాలు అందుబాటులోకి వస్తాయన్నారు. మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్లల్లో సదుపాయాల కోసం రూ. 14,562 కోట్లు వ్యయం చేస్తున్నట్లు వివరించారు. అరటి, చీనీ, టమోటా,ఉల్లి, నిమ్మ,పసుపు,మిర్చి తదితర పంటలకు మార్కెట్ లేక,కనీస గిట్టుబాటు ధరలు లభించక ఆందోళన చెందుతున్నారన్నారు.పంటలు అమ్ముకునేందుకు ఏ రైతు ఇబ్బంది పడకూడదన్నారు.ఆయా పంటల విషయంలో ఫుడ్ ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించాలన్నారు.పంటల అమ్మకాల కోసం రైతులు రోడ్డు ఎక్కే పరిస్థితి రావొద్దన్నారు.మళ్లీ అలాంటి పరిస్థితులు ఎక్కడా కన్పించలేదన్నారు.రైతుల ప్రయోజనాలు కాపాడాలంటే ఏ పంట,ఎంత వరకు కొనుగోలు చేయాలి.ఎంత ఫుడ్ ప్రాసెసింగ్‌కు తరలించాలన్న దానిపై అధికారులు దృష్టిపెట్టాలన్నారు.రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాలన్నారు.ఫుడ్ ప్రాసెసింగ్‌తోపాటుగా, మిల్లెట్‌ప్రాసెసింగ్‌పైనదృష్టి పెట్టాలన్నారు. ≫2



సోమవారం ఎర్రగుంట్లలో మీడియాతో మాట్లాడుతున్న దస్తగిరి

## అవినాష్, వైఎస్సార్సీ నేతల నుంచి ప్రాణహాని

### అప్రూవర్ దస్తగిరి ఆందోళన

**కడప క్రైం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** కడప ఎంపీ వై.ఎస్.అవినాష్‌రెడ్డి, వైకాపా నాయకులు, ఆ పార్టీ అధిష్టానంతో తనకు ప్రాణ హాని ఉందని వివేకా హత్య కేసులో అప్రూవర్‌గా మారిన అతని మాజీ కారు డ్రైవర్ దస్తగిరి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఎర్రగుంట్లలో దస్తగిరి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ తాను అప్రూవర్‌గా మారడాన్ని అవినాష్‌రెడ్డి, వైకాపా నాయకులు విమర్శిస్తున్నారని అప్రూవర్‌గా మారిన సందర్భంలో ఎందుకు విమర్శించలేదని, అప్పుడు ఎందుకు వారు మాట్లాడలేదని ఈ సందర్భంగా దస్తగిరి ప్రశ్నించారు. సునితమ్మ వద్ద నుంచి తాను రూ.70వేలు తీసుకొని అప్రూవర్‌గా మారినట్లు ఆరోపిస్తున్న అవినాష్ ఆమె వద్ద నుంచి నాకు ఏ అకౌంట్‌కు డబ్బులు వేసిందో నిరూపిస్తే నేను జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని లేకుంటే మీరు రాజకీయాల నుంచి వైదొలుగుతారా అని ప్రశ్నించారు. వివేకాను హత్య చేస్తే తన జీవితం బాగు ≫2

### బాలికపై అత్యాచారం కేసు

## ఇద్దరికి జీవితఖైదు

### బాలికకు రూ.7లక్షల పరిహారం

**గుంటూరు లీగల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** స్థానిక శారదాకాలనీకి చెందిన మైనర్ బాలికపై అత్యాచారం చేసి,గర్భవతిని చేసిన సంగడిగుంటకు చెందిన వ్యక్తికి,అతనికి సహకరించిన మరో మహిళకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ గుంటూరు పోక్సో కోర్టు న్యాయమూర్తి కె.సీతా రామకృష్ణారావు సోమవారం తీర్పు చెప్పారు. బాధితురాలైన బాలికకు ప్రభుత్వం రూ.7లక్షలు పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం శారదా కాలనీ,ఆర్చిసెంటర్‌కు చెందిన, తల్లి దండ్రుల్లేని 16సంవత్సరాల మైనర్ బాలికను కూలి పనులు అదే ప్రాంతానికి చెందిన కడియం కోటేశ్వరీ తనవెంట, నిత్యం తీసుకెళ్ళేది.లాలాపేట హోల్‌సేల్ మామిడి పండ్ల దుకాణం వద్ద పనిచేస్తుండగా, కోటేశ్వరీ ద్వారా పరిచయమైన బత్తుల అర్జున్‌రావు,బాలికపై పలుమార్లు అత్యాచారం చేశాడు.2017మే 15వ తేదిన బాలిక అనారోగ్యానికి గురవ్వగా పరీక్షించిన డాక్టర్లు గర్భవతిగా తేల్చారు.దీంతో అర్జున్,కోటేశ్వరీలపై పోలీసులకు ఫిర్యాదు చేయగా, డిఎస్పీ సీతారామయ్య దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేశారు.అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కారుమంచి శ్యామల నిందితులిద్దరిపై నేరం రుజువు చేయడంతో వారికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ, బాలికకు పరిహారం చెల్లించాలని న్యాయమూర్తి సీతారామ కృష్ణారావు ఆదేశించారు.

### విపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా..

# సంక్షేమ పథకాలు ఆగవు

### వైవిఎస్, సజ్జల, చెవిరెడ్డితో సిఎం జగన్ కీలకభేటీ

**విజయవాడ,ఏప్రిల్17,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలకు అనుకున్న లక్ష్యాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను అందజేస్తూ ముందుకు సాగిపోవడమే మన పనిగా పట్టుకోవాలని ఏపీ సీ ఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ప్రజలకు నాలుగేళ్ళగా మంచే చేస్తున్నాం,అదే మన పట్ల వారిలో విశ్వాసం పెంచిందన్నారు.జగనన్న మనకు చేస్తానన్న సంక్షేమాన్ని అందిస్తాడన్న నమ్మకం వాళ్ళలో ఉందన్నారు. వారికి మన పట్ల నమ్మకం ఉందన్నారు.విషప్రచారాలు, కట్టుకథలు ప్రజలతో మనం మమైకమై చేస్తున్న మంచిని అడ్డుకోలేవన్నారు.రాష్ట్రంలో తాజా పరిణామాలపై సీఎం జగన్, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, చెవిరెడ్డి భాస్కరరెడ్డిలతో సోమవారం ప్రత్యేకంగా బేటీ అయ్యారు.సీఎం జగన్ అనంతపురం పర్యటన రద్దు, అధికారిక సమీక్షలను రద్దు చేసుకున్న క్రమంలో ఈ బేటీ జరిగింది.సాంకేతికంశాలు ఇతర కారణాల రీత్యా అనంతపురం పర్యటన రద్దు చేసుకున్నట్లు ఈ బేటీలో ప్రస్తావించారు.

ఈ నెల26న అనంతపురం పర్యటన సాగుతుందని తెలిపారు.ఆయా సంక్షేమ పథకాలకు సంబంధించి మన తీసుకుంటున్న చర్యలు మంచిఫలితాలను ఇస్తున్నాయని సీఎం జగన్ ఈ బేటీలో వ్యాఖ్యానించారు.జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంపై సీఎం జగన్ మాట్లాడారు.మంచిగా ఈ కార్యక్రమానికి ప్రజామద్దతు లభిస్తున్నట్లు సజ్జల సీఎం జగన్ వివరించారు.ఈ సందర్భంఠ ప్రజలే ప్రభుత్వంగా ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ,రాష్ట్ర సర్వతోముఖాభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం మనం నడుపుతున్నామని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.సంక్షేమ పథకాలు ఎంత మేరకు ప్రజలకు అందుతున్నాయి.ఎవ్వరికైనా పెన్షనులు వంటి ఆగితే వాటి కారణాలను అన్వేషించి,తక్షణం వారికి ఆ సాయం ఇచ్చేదిశలో చర్యలు తీసుకోవాలని భావిస్తున్నామన్నారు.7లక్షలమంది జగన్న సైన్యం జనం మధ్యకు ధైర్యంగా వెళ్తున్నారు.మనం చేసిన పనులు ఆత్మస్థయిర్యంతో,నమ్మకంతో చెబుతున్నారు.

ఇది మన అన్న చేసాడు.ఇంకా చేస్తాడని తెలుపుతున్నారన్నారు. ఎమ్మెల్యేలు,ఇన్‌చార్జీలు, సమన్వయకర్తలు, కన్వీనర్లు, గృహసారధులు,వలంటీర్లు కలిసికట్టుగా ఇంటింటికి వెళ్తున్నారని తెలిపారు. జగనన్న ప్రతినిధలుగా వచ్చిన వీరందరిని,తమ ఇంటికి బంధువులొచ్చినంత సంబంరంగా ప్రజలు చిరునవ్వుతో ఆహ్వానిస్తున్నారన్నారు. తమ ఇళ్ళ వద్దకు ఎప్పుడొస్తారా అని ఎదురు చూస్తున్నట్లు ఫీడ్ బ్యాక్ వస్తుందన్నారు.

ఇంచుమించు 75లక్షల కుటుంబాల మేగా సర్వేను జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలు కలుసుకున్నట్లు ఈ బేటీలో సజ్జల రామకృష్ణారెడ్డి ప్రస్తావించారు.దాదాపు 60లక్షల మంది కుటుంబాలకు చెందిన వారి నుంచి మిస్ట్‌కాల్స్ వచ్చాయని తెలిపారు.ఈ బేటీలో తన బాబాయి వివేకానందరెడ్డి హత్యకేసులో వైఎస్ భాస్కరరెడ్డి అరెస్ట్, ఎంపీ అవినాష్‌రెడ్డి సిబిఐ విచారణ,నేటి నుంచి రేపటి వాయిదా తదితరంశాలను ప్రస్తావించారు.

అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ కేసులో తెలంగాణా హైకోర్టు విచారణ వాఇదా తదితరంశాలు వచ్చాయంటున్నారు.ఈ విషయంలో విపక్షాల విమర్శలపై గట్టిగా తిప్పి కొట్టేదిశలో నాయకులు,కార్యకర్తలు వ్యవహరించాల్సిన అంశాలపైన ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం!



సోమవారం విజయవాడలో న్యాయవాదులు నిరసన దీక్షను నిర్వహిస్తున్న దృశ్యం

## సిఐడి నోటీసులపై లాయర్ల ఆగ్రహం

### రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు

### సిఐడి, న్యాయవాదులకు మధ్య ముదురుతున్న 'వార్'

**విజయవాడ క్రైం,ఏప్రిల్ 17,ప్రభాతవార్త:** సిఐడి పనితీరుపై ఒక ప్రైవేటు రౌండ్ టేబుల్ సమావేశంలో విమర్శించారని ఆరోపిస్తూ,సిఐడి పోలీసులు రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు,బెజవాడ సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్,న్యాయవాది గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్,హైకోర్టు న్యాయవాది జడ శ్రవణ్‌కుమార్ తదితరులకు తమ ముందు హాజరుకావాలని, వారి వద్ద ఉన్న మెటీరియల్‌ను సమర్పించాలని నోటీసులివ్వడానికి నిరసనగా బెజవాడ బార్‌లో న్యాయవాదులు సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు. బార్ అధ్యక్షులు,తదితర వక్తలు మాట్లాడుతూ ముక్తకంఠంతో సిఐడి వారు చేస్తున్న అధికార దుర్వినియోగంపై తమతమ అభిప్రాయాలను వివరించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుకూలంగా పనిచేయాలని, సిఐడి పరిధి దాటి వ్యవహరిస్తున్న తీరుపై కోర్టులో సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మేము రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడిన దానికి ఆధారాలు చూపించమంటూ నోటీసులు ఇవ్వడం వాక్ స్వాతంత్ర్యాన్ని కాలరాయడమేనన్నారు.వారిరికార్డులో పేర్కొన్న వాటినే తాము మాట్లాడామన్నారు. ≫2



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న రైల్వే జిఎం ఎకె జైన్

## 18వేల కోట్లు దాటిన ద.మ.రైల్వే ఆదాయం

### అసాధారణ వృద్ధి సాధించిన ద.మ.రైల్వే: జిఎం అరుణ్‌కుమార్ జైన్

**గుంతకల్లు రైల్వే, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గత 2022-23 ఆర్థిక సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ సామర్థ్యాలను కనబరిచి రూ.18973.14 కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్జించిందని జనరల్ మేనజర్ అరుణ్‌కుమార్ జైన్ వెల్లడించారు. అదనపు జనరల్ మేనేజర్ ఆర్.ధనుంజయులు, కీలక విభాగాలకు చెందిన సంబంధిత ప్రిన్సిపల్ ఉన్నతాధికారులు బి.నాగ్యా, కెఆర్‌కె.రెడ్డి, పిడి మిశ్రా, నిర్మాణాల విభాగం ముఖ్య పరిపాలన అధికారి నిరజ్ అగర్వాల్, పౌరసంబంధాల విభాగం ముఖ్య నిర్వహణ అధికారి సిహెచ్ రాకేష్‌లతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ గత ఆర్థిక సంవత్సరంలో వివిధ రంగాలలో సాధించిన ప్రగతి వివరాలను వివరించారు.

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ సోమవారం రైల్ నిలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జోన్ ప్రారంభమైనప్పటి నుంచి అత్యుత్తమ పనితీరును నమోదుచేయడం ద్వారా వివిధ రంగాలలో విభిన్న విభాగాలలో అసాధారణమైన పనితీరును కొనసాగిస్తూనే ఉందని తెలిపారు. క్రియాశీలకమైన ప్రణాళిక, వాటి నిర్వహణ ద్వారా అన్ని విభాగాలలో దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది అంకితభావంతో చేసిన ప్రయత్నాల సహకారంతో జోన్ 2022-23లో రూ.18,973.14 కోట్ల అత్యుత్తమమైన స్థూల ఆదాయాన్ని నమోదు చేసింది. మునుపటి అత్యుత్తమ ఆదాయాన్ని 2018-19లో 15,708.88 కోట్లు నమోదు చేసింది. 2021-22లో జోన్ రూ.14,266 కోట్లు ఆదాయం చేకూరుంది. ముఖ్యంగా, జోన్ యొక్క నిర్వహణ నిష్పత్తి కూడా 2021-22లో 98.25శాతం నుంచి 2022-23లో 88.23శాతంకి మెరుగుపడింది. గూడ్స్‌షెడ్ అభివృద్ధి, టారిఫ్, నాన్-టారిఫ్ ప్రోత్సాహక చర్యల అమలు చేయడంవలన సరుకు రవాణా వినియోగదా ≫2

# హరీష్‌కు పవన్ వత్తాసా?



### దిగజారుడు రాజకీయాలు పవన్ మానుకోవాలి

### ఆంధ్ర ప్రజలను అవమానించిన హరీష్‌రావును ఏమీ అనకూడదా?: మాజీ మంత్రి పేర్ని నాని

**విజయవాడ,ఏప్రిల్17,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ చవకబారు.దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని ఏపీ మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) హితవు చెప్పారు. తెలంగాణ మంత్రి హరీష్‌రావు ఆంధ్రా ప్రజలను అవమానిస్తుంటే ఆయనకు వత్తాసు పలికేరీతిలో పవన్ కల్యాణ్ మాట్లాడటం, తనకు ఎదో జరిగిపోయినట్లు బాధపడటం చూస్తుంటే ఆశ్చర్యం వేస్తుందన్నారు.తెలంగాణా మంత్రి హరీష్‌రావు వ్యాఖ్యలపై పవన్ ఎందుకు మాట్లాడలేదన్నారు. పైగా హరీష్‌రావు వ్యాఖ్యలను ఘాటు ఖండించిన మంత్రులను పవన్ తప్పుపడుతున్నారన్నారు.వారిని హరీష్‌రావుకు క్షమాపణ చెప్పాలంటున్నారన్నారు.ఏపీ మంత్రులు మాట్లాడటంపై పవన్ తెగ బాధపడుతున్నారన్నారు. కన్నతల్లి లాంటి మన రాష్ట్రాన్ని గురించి అనుచితంగా మాట్లాడితే ప్రతిస్పందించకూడదా అని పవన్‌ను సూటిగా ప్రశ్నించారు.తెలంగాణా ప్రజలపైగాని, అక్కడి ప్రభుత్వంపైనగానీ తమకు ఏలాంటి కోం లేదన్నారు.వారితో కలిసిమెలిసి ఉంటామన్నారు.పవన్ కల్యాణ్‌కు హఠత్తుగా వారిపై ప్రేమ ఎందుకు పుట్టుకు వచ్చిందని ప్రశ్నించారు.ఏపీ మంత్రులకు,వైఎస్సార్సీపీకి వార్నింగ్ ఇస్తాడా? అంటే పవన్ కల్యాణ్ ఎవరికి వక్తాలా పుచ్చుకున్నాడు,హరీష్‌రావుకా!, ఎవరి పక్షాన మాట్లాడుతున్నాడన్నారు.అసలు తన పరిస్థితి ఏమిటో అద్దంలో చూసుకున్నాడా! అని ప్రశ్నించారు.పవన్ కల్యాణ్ ఈ రోజు ఉదయాన్నే ఒక వీడియోలో తెలంగాణా మంత్రి మీద వైకాంగ్రెస్ పార్టీ నేతలంటూ స్పందించాడన్నారు. ఇందుకు రెండు కారణాలు కన్పిస్తున్నాయి. వాటిలో మొదటి ఏంటంటే పవన్ ఒక అమాయకుడు రూ.50లక్షలో /రూ.కోటితో ఒక పెద్ద వ్యాన్ కొనిచ్చాడన్నారు,దాంతో యాత్రకు సిద్దమగుతుండగా మరో పక్క చంద్రబాబేమో వద్ద అంటున్నాడు.నా కొడుకు పాదయాత్ర చేస్తున్నందున.నీ యాత్ర ఆపు అన్నాడేమో ,అందుకని వారాహి వ్యాన్ కదలడం లేదన్నారు. మొదట్లో మాత్రం వారాహి వ్యాన్‌కు అటుఇటూ తలపాగాలు పెట్టుకుని వ్యక్తుల్ని పెట్టి సినిమా స్టైల్‌లో టీజర్‌ను రిలీజ్ చేసుకున్నారు.తీరా బండి బయల్దేరే ముందు బాబు పర్మిషన్ లేకపోవడంతో వారాహి ఆరంభ సూరత్వమైందన్నారు.రెండో కారణాన్ని పరిశీలిస్తే,తెలంగాణపై పవన్ కల్యాణ్‌కు ఎనలేని స్వామి భక్తి పెరిగిందన్నారు. తెలంగాణలో ఒక మంత్రి ఏ సందర్భంలో ఏం మాట్లాడారో నాకు తెలియదు ఆంధ్ర వైఎస్సార్సీపీ మంత్రులు,నేతలు మాట్లాడకూడదని పవన్ స్పందించాడన్నారు. మూడు, నాలుగురోజుల దాటిన విషయాన్ని ఆయన ఈ రోజు తెరమీదకు తీసుకొచ్చారన్నారు.విషయాలపై కనీస స్పృహ లేకుండా, అవగాహనా రాహిత్యంగా పవన్ ఏదీబడితే అది మాట్లాడితే నమ్మేయడానికి ఆంధ్రా ప్రజలు పిచ్చోళ్ళు కాదన్నారు.హరీష్‌రావు ఆంధ్ర పట్ల చులకన వైఖరిని మానుకొకుంటే తీవ్ర స్థాయిలో బదులిస్తామన్నారు.

## కోడికత్తి కేసు 20కి వాయిదా

**విజయవాడ,ఏప్రిల్17,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి విపక్షనేతగా ఉన్న సమయంలో ఆయనపై విశాఖ విమానాశ్రయంలో కోడికత్తితో హత్యయత్నం చేసిన ఘటనపై విచారణను ఎన్ఐఏ కోర్టు ఈ నెల 20వ తేదికి వాయిదా వేసింది.సోమవారం ఈ కేసులో పలు కీలకంశాలను విచారణ సంస్థ ఎన్ఐఏ దర్యాప్తులో పరిధిలోకి తీసుకుని చార్జ్‌షీట్ దాఖలు చేసిందని సీఎం జగన్ తరపు న్యాయవాది ఇనకోల్లు వెంకటేశ్వర్లు ఎన్ఐఏ కోర్టుకు తీసుకుని వెళ్లారు. ఈ కేసులో కుట్రకోణం లేదంటూ ఎన్ఐఏ కౌంటర్ దాఖలు చేసిందని ఆరోపించారు. ≫2




సోమవారం న్యూఢిల్లీలో కంప్రెస్డ్ బయోగ్యాస్‌పై జరిగిన సమావేశంలో కేంద్రమంత్రి హర్‌దీప్‌సింగ్‌పురి తదితరులు

# మైనార్టీల సంక్షేమానికి పూర్తిస్థాయిలో చర్యలు

**విజయవాడ,ఏప్రిల్17,ప్రభాతవార్తప్రతినిధి:** ముస్లిం,మైనార్టీ వర్గాల సంక్షేమానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు.విజయవాడ విద్యాధరపురంలోని మినీ స్టేడియంలో ఏపీ ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసింది.సంప్రదాయక రీతిలో ముస్లిం టోపీ,ఇతర వస్త్రాలను ఆయనకు ముస్లిం పెద్దలు అందజేశారు.ముస్లింలందరితో కలిసి ఇస్లాం మతాచారాలను అనుసరిస్తూ సీఎం జగన్ ముస్లిములందరితో కలిసి నమాజ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వ అభ్యున్నతి,సీఎం జగన్,ఆయన కుటుంబ సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ ముస్లింలు ప్రార్థనలను చేశారు.ఈ సందర్భంగా సీఎం జగన్ ముస్లిం పెద్దలంతా ఆశీస్సులు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రాభివృద్ధి కోసం.మనందరి ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని వారంతా ప్రార్థించడం సంతోషంగా ఉందన్నారు.వారందరి ప్రార్థనలు సఫలం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.దేవుని ఆశీస్సులతో అందరు బాగుండాలని కోరుకుంటున్నట్లు వివరించారు. ముస్లిమైనార్టీలకు సంక్షేమపథకాల్లో ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు.స్థానిక సంస్థల్లో,నామినేటెడ్ పదవులను ఇస్తున్నామన్నారు. డిప్యూటీ సీఎం,శాసనమండలి డిప్యూటీ చైర్మన్ పదవులు అందించామన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా మాట్లాడుతూ ముస్లిము సంక్షేమం కోసం అంకితభావంతో అండగా నిలిచిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు.ఒక కుటుంబ సభ్యునిగా ఆయన ముస్లిముల అండగా నిలిచారన్నారు.ప్రభుత్వంలో ఏకంగా డిప్యూటీ సీఎంగా తనకు అవకాశం కల్పించారన్నారు.శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా ముస్లిం మహిళను నియమించారన్నారు.నలుగురు ఎంఎల్‌సీలకు అవకాశం కల్పించారన్నారు.గత ప్రభుత్వ ముస్లిములకు అన్యాయం చేసిందన్నారు.మంత్రివర్గంలో కనీసం స్థానం కల్పించలేదన్నారు.ముస్లిములకు రిజర్వేషనులతో సహా మజీదులు,మదరసాలకు సహకరిస్తున్నారన్నారు. మసీదుల్లో మత గురువులకు వేతనాలు అందిస్తున్నారన్నారు.షాదీతోఫా అమలులో ముస్లిము యువతలకు సహకరించడమే కాకుండా వారు విద్యాపరంగా నిలద్రొక్కునేందుకు సహకరిస్తున్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తులను పరిరక్షిస్తున్నారన్నారు.మంత్రులు జోగిరమేష్, కారుమూరి వెంకట నాగేశ్వరరావు, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ పలువురు ముస్లిమ్ పెద్దలు.ప్రజా ప్రతినిధులు,వైఎస్సార్‌సీపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిఐడి నోటీసులపై లాయర్ల ఆగ్రహం

≫ గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఇది ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించారు.ప్రాథమిక హక్కులను సిఐడి పోలీసులు కాలరాస్తున్నారన్నారు. పలువురు నేతలు వచ్చి సంఘీభావాన్ని ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు బార్ అసోసియేషన్‌లలో న్యాయవాదులు సిఐడి నోటీసులకు నిరసనగా తమ విధులను బహిష్కరించారు. కొన్ని చోట్ల ధర్నాలకు దిగారు. మొత్తం మీద న్యాయవాదులందరూ సంఘటితంగా ఒక్కటవడంతో సిఐడికి న్యాయవాదులకు మధ్య 'వార్' ముదురుతున్నట్లు కనిపిస్తోంది. నిరసన కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యులు చలసాని అజయ్‌కుమార్,సూరాబత్తుల మల్లేశ్వరరావు తదితరులు కూడ సంఘీభావాన్ని ప్రకటించారు. సీనియర్ న్యాయవాదులు చేకూరి శ్రీపతిరావు తదితరులు మాట్లాడుతూ సిఐడి పోలీసుల వైఖరిని ఖండించారు. రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులకు సిఐడి పోలీసులు నోటీసులు పంపడాన్ని నిరసిస్తూ న్యాయవాదులను విధులను బహిష్కరించడమే కాక పలు చోట్ల ధర్నా కార్యక్రమాలను,నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. సైబర్ నెట్ వర్క్ చైర్మన్, సీనియర్ న్యాయవాది పూనూరి గౌతంరెడ్డి కూడా నిరసన శిబిరాన్ని సందర్శించారు.

# చిరుధాన్యాలకు ప్రత్యేక బోర్డు

≫ ఉద్యాన పంటలను సాగు చేసే రైతులను దృష్టిలో ఉంచుకుని వారికి ప్రయోజనం కలిగించేందుకు రాష్ట్రంలో జిల్లాకు ఒక్కటి తగ్గకుండా 25 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాట్లు చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. సరిగ్గా మార్కెటింగ్ జరుగక,గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు కలిగిస్తున్న ఏడు,ఎనిమిది రకాల పంటలను గుర్తించి,వాటి ప్రాసెసింగ్‌తో పాటు,వాల్యు ఎడిషన్ ఏం చేయగలమో ఆలోచించాలన్నారు.ఫుడ్ ప్రాసెసింగ్‌పై ప్రఖ్యాత కంపెనీలతో ఒప్పందం చేసుకోవాలన్నారు. పంటలు అమ్ముడు పోవడం లేదని, రైతులు ఆందోళన పడకూడదన్నారు.వీటన్నింటికి సంబంధించి ఎక్కడెక్కడ ఏమి చేస్తున్నారో దానిపై నెల రోజుల్లో నివేదిక సిద్ధం చేయాలన్నారు.అదే విధంగా రైతు భరోసా కేంద్రాల స్థాయి నుంచి ఎక్కడెక్కడ ఫుడ్ ప్రాసెసింగ్ చేయగలమనే ఆలోచన చేయాలన్నారు.ఎప్పటిలోగా వాటిని ఏర్పాటు చేయగలం,ఇందుకు ఎంత ఖర్చు అవుతుందనే వాటిపై సమగ్ర నివేదికను రూపొందించాలన్నారు.తదనుగుణంగా ఒక కార్యచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లామన్నారు. టమోటో ఉత్పత్తులు మన రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో ఉంటాయన్నారు.టమోటోను నిత్యావసర వినియోగంతో పాటుగా,ప్రాసెసింగ్ వీలుగా కుడా వినియోగంలోకి తీసుకునే విధంగా వంగడాలను ఎంపిక చేసి సాగు చేయాలన్నారు.పంటల ఉత్పత్తులకు ఖచ్చితంగా డిమాండ్ ఉంటుందని, మార్కెటింగ్‌లో దళారుల ధరలను మందగింప చేయడం వలన ఇబ్బందులు తలెత్తున్నాయన్నారు. ఈ పరిస్థితిని నియంత్రించడానికి మనం రైతులకు మార్కెటింగ్ కల్పిస్తున్నామన్నారు. అరటి,చీనీ,టమోటా,బత్తాయి,నిమ్మ ఇతర పంటల సాగుదారులు లాభాల్లో ఉండాలన్నారు. రాయలసీమ, ప్రకాశం వంటి ప్రాంతాల్లో 10 ఎకరాల్లోపు,మిగిలిన చోట్ల ఐదు ఎకరాల్లోపు రైతులకు డ్రిప్,స్ప్రింక్లర్ల సదుపాయాల్లో ప్రాముఖ్యతను ఇవ్వాలన్నారు.దీనిపై పూర్తి స్థాయిలో ఆలోచనలు చేసి,ఒక కచ్చితమైన కార్యచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. రైతు భరోసా కింద ప్రభుత్వం వీరికి మూడు పర్యాయాలుగా ప్రతి ఏటా పంటల సీజన్లలో పెట్టుబడి సాయాన్ని అందిస్తుందన్నారు. అయినప్పటికి సాగు పద్ధతుల్లోను,విత్తనాలు,ఇతరత్రా రైతులకు అండగా నిలిచిఉండాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేన్నారు.ఆ దిశలోనే వారికి రైతు భరోసా కేంద్రాల ద్వారా పరిపూర్ణ సహకారాన్ని అందిస్తోందన్నారు. రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానంగా ఏర్పాటు చేస్తున్న బహుళార్థక ప్రయోజన (మల్టీ పర్పస్) సెంటర్ల ద్వారా అధికార యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ చేపట్టాల్సి వుందన్నారు.ఈ కేంద్రాల్లో దాదాపు 14 రకాల సదుపాయాలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. డ్రైస్టోరేజీ,డ్రైయింగ్ ఫ్లాట్ ఫాం,గొడౌన్లు,హార్టికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్లు, యంత్రపరికరాలు, ప్రోక్యూర్‌మెంట్ సెంటర్లు,ఈ- మార్కెటింగ్, జనతా బజార్లు, ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్లు తదితర సదుపాయాలు అందుబాటులో ఉంటాయన్నారు.

# కోడికత్తి కేసు 20కివాయిదా

≫ సీఎం జగన్‌పై జరిగిన హత్యాయత్నం కేసులో2018 జనవరి1 ఎన్ఐఏ దర్యాప్తును ప్రారంభించిందని తెలిపారు.సాక్షులనువ విచారించిందన్నారు.సీఎం జగన్ అనేక విషయాలను ఎన్ఐఏ ఎదుట ఉంచారన్నారు.ఈ విషయాలపై ఎలాంటి విచారణ జరపకుండాన 23 జనవరి2019 చార్జీషీటు దాఖలు చేసారన్నారు.10మే2019నదాడికి ఉపమోగించిన వస్తువులు అప్పగించారన్నారు.దాడి జరిగిన ఆరు నెలల తరువాత ఈ పనిచేసారన్నారు.నిందిడుతు అప్పటి ప్రభుత్వ హయంలో జన్మభూమి కమిటీ సిఫార్సుతో తానలంక గ్రామంలో ఇంటి స్థలం తీసుకున్నారని న్యాయవాది కోర్టుకు తెలిపారన్నారు. నిందితుడు శ్రీను పథకం ప్రకారమే హర్షవర్ధన్ రెస్టారెంట్‌కి వెళ్ళారన్నారు.నిందితేడే శ్రీను తన గ్రామంలో ఏర్పాటు చేసుకున్న ఫెక్ల్సీపై ఒసినీనటుడు ముందుగా చెప్పిన గరుడ ఫోటో ఎందుకు వచ్చిందని అంశంపైన,ఇతర విషయాలపై ఎన్ఐఏ ఇప్పటివరకు ఎలాంటికేసు డైరీ ఇవ్వలేదని కోర్టు దృష్టికి విన్నించలేదన్నారు.కేసులో విచారణలోతుగా జరగాలన్నారు. ఈ క్రమంలో ఎన్ఐఏ న్యాయవాది తమకు ఈ కేసుల వాదనలు విన్పించడానికి గడువు కావాలని కోరారు.దీంతో కోర్టు విచారణను ఈ నెల20కి వాయిదా వేసింది.

# కరోనా తాజా కేసులు తొమ్మిదివేలు పైనే

## మరో 24 మంది మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** భారత్‌లో కరోనా కేసులు గత 24 గంటల్లో స్వల్పంగా తగ్గాయి. 9111 కొత్తకేసులు నమోదుకాగా 24 మంది చనిపోయారు. ముందురోజు 10,093 కేసులతోపోలిస్తే కొంతమేర తగ్గాయి. ప్రస్తుతం క్రియాశీలకేసుల సంఖ్య 60,313కి పెరిగింది. మొత్తం కరోనా కేసుల్లో క్రియాశీల కేసులు 0.13శాతంగా ఉన్నాయి. మరణాలు కూడా 24 మందిచనిపోవడంతో మొత్తం మృతుల సంఖ్య 5,31,141కి పెరిగింది. గత 24 గంటల్లో 6313 మంది రోగులు రికవరీ అయ్యారు. మొత్తం రికవరీ రోగులు సంఖ్య 4.42కోట్లకు పెరిగాయి. జాతీయ స్థాయిలో రికవరీరేటు 98.68శాతంగా ఉంది. మరణాలు 1.19శాతంగా ఉన్నట్లుఆరోగ్యశాఖ ప్రకటించింది. ఇక రోజువారి పాజిటివిటీ రేటు 8.40 శాతంగా ఉంది. వారం ప్రాతిపదికనచూస్తే 4.94 శాతంగా ఉంది. 220.66 కోట్ల కరోనా టీకాలు వేసినట్లు ఆరోగ్యశాఖ బులిటెన్‌లో వివరించింది.

## స్వలింగ వివాహాల అంశం చట్టసభలకే వదిలేయండి: కేంద్రం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** స్వలింగ వివాహాలకు చట్టబద్ధత కల్పించాలంటూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లను కేంద్ర ప్రభుత్వం మరోసారి వ్యతిరేకించింది. ఈ పిటిషన్ల విచారణ అర్హతను ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టులో వ్యాజ్యాన్ని దాఖలు చేసింది. తమను తాము ఉన్నత నాగరికులుగా భావించుకునే కొందరు,వారి అభిప్రాయాలను సమాజం ఆమోదించాలనే ఉద్దేశంతో ఈ పిటిషన్లు వేశారని కేంద్రం అభిప్రాయపడింది. ఇలాంటి బంధాలను ప్రస్తుతమున్న వివాహ వ్యవస్థతో సమానంగా పరిగణిస్తే అది ప్రతి పౌరుడిపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని కేంద్రం అభిప్రాయపడింది. అంతేకాకుండా వివాహా లను గుర్తించడం పూర్తిగా చట్టపరమైన అంశమని, దీనికి కోర్టులు దూరంగా ఉండాలని కోరింది. వివా హం చట్టబద్ధత అనేది ఒక సామాజిక-చట్టపరమైన వ్యవస్థ. రాజ్యాంగం ప్రకారం, దీన్ని చట్టసభలు సృష్టించాయి.




సోమవారం న్యూఢిల్లీలో ప్రపంచ బుద్ధిస్ట్ సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, తదితరులు

# నేడు కడపకు చంద్రబాబు

## జోన్ 5 సదస్సుకు హాజరు

**కడప, ఏప్రిల్ 17 ప్రభాతవార్త బ్యూరో:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మంగళవారం కడపకు రానున్నారు. కడప నగరంలోని పుత్తా ఎస్టేట్ నందు జరిగే ఆ పార్టీ జోన్-5 సదస్సులో ఆయన పాల్గొననున్నారు. జోన్-5 పరిధిలోని 35 అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జులు, ముఖ్యనేతలు ఈ సదస్సుకు హాజరుకానున్నారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసుల రెడ్డి, కమలాపురం, కడప ఇన్‌చార్జిలు పుత్తా నరసింహారెడ్డి, అమీర్ బాబు ఇతర ఆ పార్టీ నేతలు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ సదస్సు అనంతరం చంద్రబాబు కడపలోని అమీన్‌పీర్ దర్గాను సందర్శించి అక్కడే ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొంటారు. అనంతరం రాత్రి బద్వేలులో బసచేసి మరిసటి రోజు ప్రకాశం జిల్లాకు వెళ్ళనున్నారు.

# 'ప్రజాస్వామిక వ్యవస్థలో భారత రాజ్యాంగానికి తూట్లు'

**విజయవాడ,ఏప్రిల్17,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాస్వామిక వ్యవస్థలో భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ అంబేద్కర్ ఆశయాలను నెలబెడుతున్నామంటూ ప్రగల్బాలు పలికే నేతలు ఆత్మవంచకులను పలువురు వక్తలు వ్యాఖ్యానించారు.మహాత్మాగాంధీ సమస్త జన సంక్షేమాన్ని కాంక్షించారన్నారు.వారి ఆశయాలకు ప్రస్తుత రాజకీయ నేత్తలు.పాలకులకు ఉద్దేశపూర్తితంగా తిలోదకాలను ఇచ్చి, వారి బొమ్మలతో ప్రజలను ఆకట్టుకునే గారడీ ఆటగాళ్ళ మాదిరిగా మారారన్నారు. రాహుల్‌గాంధీ,పార్లమెంట్‌లో ప్రధానిని ప్రశ్నిస్తే ఏకంగా ఆయన ఏంపీ అర్హత వేసారన్నారు.విజయవాడ హోటల్ ఐలాపురంలో గాంధీ వెల్ఫేర్ ట్రస్టు చైర్మన్ ఆర్ఆర్ గాంధీ నాగరాజ్ మాట్లాడుతే దేశంలో గాంధే సిద్ధాంతాలకు,అంబేద్కర కల్పించిన హక్కులపై కుటిల నీతి కుట్రపన్నుతున్నప్పుడు ప్రజాస్వామ్యవాదులు ఏకంగా కావాలన్నారు,చీకటి నుంచి వెలుగుకు అని గాంధీ అంటే,మోడీ వెలుగు నుంచి చీకట్లో అంటున్నాడన్నారు.వామపక్ష, ప్రజాతంత్ర,దళిత,బహుజనులు సంఘటితంగా ఉద్యమించాలన్నారు.

కాంగ్రెస్ నగర అధ్యక్షుడు నరహరశెట్ట నరసింహారావు,మాట్లాడుతూ సమ స్యాత్మక విధానాలపై విశ్లేషణ, అభిప్రాయం పటిష్టంగా ఉండాలన్నారు. యువతులు,ఇతర ఆసక్తి కలిగిన వారిలో ప్రాచీన చిత్రకళల్లో మంచి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.విజయవాడ రాజధాని ప్రాంతంలోని వారికి ఈ శిక్షణ ఏర్పాటు చేసామన్నారు.అయితే ఆసక్తి వున్న ఇతర ప్రాంతాలకు చెందిన వారైత తమ వ్యక్తిగత శ్రద్ధను బట్టి శిక్షణ తీసుకొవచ్చని తెలిపారు.విజయవాడ మొగల్‌రాజ్‌పురంలోని కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ, అమరావతి ప్రాంగణంలో గాంధీ ట్రస్టు మహిళా అధ్యక్షురాలు ఆర్ఎన్ శివరంజని.ట్రస్టు అధ్యక్షురాలు బాపతి భారతీ తదితరలు ఈ కార్యక్రమంలో పాల్గన్నారు.

# అమర్‌నాథ్ యాత్ర రిజిస్ట్రేషన్లు షురూ..

## భక్తులకు ఈ సారి కొత్త రూల్స్!

**శ్రీనగర్, ఏప్రిల్ 17:** అమర్‌నాథ్ యాత్రలో పాల్గొనే భక్తుల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. జమ్మూకశ్మీర్‌లో జులై 1 నుంచి ఆగస్టు 31వరకు 62 రోజులపాటు ఈ యాత్ర సాగనుంది. అనంతనాగ్ జిల్లాలోని పహల్గాం ట్రాక్, గాందర్బల్ జిల్లాలోని బాల్టాల్ ట్రాక్‌లకు సోమవారమే రిజిస్ట్రేషన్లు ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ ద్వారా భక్తులు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా మొత్తం 542 బ్యాంకు శాఖల్లో రిజిస్ట్రేషన్లు అందుబాటులో ఉన్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంకు, ఎస్‌బ్యాంకు, ఎస్‌బిఐ బ్యాంకులు ఈ సేవలు అందిస్తున్నాయి. అయితే అధికారులు ఈ యేడాది రిజిస్ట్రేషన్‌లో కొత్త రూల్‌ను తీసుకొచ్చారు. యాత్రలో పాల్గొనబోయే భక్తులు కచ్చితంగా ఆధార్‌తో రిజిస్ట్రేషన్ చేయించి వేలిముద్ర స్కాన్ చేయాల్సి ఉంటుంది. ఈ యాత్రకు సంబంధించి జారీచేసిన మార్గదర్శకాలు.. 13-70యేళ్ల భక్తులే ఈ యాత్రలో పాల్గొనేందుకు అర్హులు. అందుకూ కచ్చితంగా ఆరోగ్య ధ్రువ పత్రాన్ని పొందుపర్చాలి. ఆరు వారాలకు పైబడిన గర్భిణీలు యాత్రలో పాల్గొనడానికి అనుమతి లేదు.అమర్‌నాథ్ గుహలోని శివలింగాన్ని దర్శించుకునేందుకు ఏటా లక్షలాది మంది భక్తులు దేశ నలుమూల నుంచి తరలివెళ్తుంటారు. ఈ నేపథ్యంలో ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# ప్రాణహాని

≫ పడుతుందని ఆ సమయంలో చెప్పి ప్రస్తుతం జైలులో ఉన్న నిందితులందరూ ఈనాడు ఎందుకు విమర్శిస్తున్నారో తెలపాలన్నారు. తన వరకు వచ్చే సరికి అవినాష్‌రెడ్డి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని వీరి వద్ద నుంచి తనకు ప్రాణ హాని ఉందని దస్తగిరి తెలిపారు. నా ప్రాణానికి ఏమి జరిగినా వీరందరూ బాధ్యత వహించాలని దస్తగిరి ఈ సందర్భంగా తెలిపారు.

## వారం - వర్జ్యం

**18-4-2023 మంగళవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తె అశ్వని
త్రయోదశి మ.12-45; ఉత్తరాభాద్ర రా.12-37
వర్జ్యం ఉ.10-55 ల 12-26
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. మానసిక సంఘర్షణకు లోనవుతారు.

**వృషభం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఆకస్మిక ధన యోగం.

**మిథునం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. ఉద్యోగులకు పని వత్తిడి ఉంటుంది.

**కర్కాటకం:** ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**సింహం:** ఆరోగ్య సమస్యలుంటాయి. నిరుద్యోగులకు ఉద్యోగం లభిస్తుంది.

**కన్య:** వృత్తి రంగాల్లో వున్నవారికి యథాతథంగా ఉంటుంది.

**తుల:** విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. విద్యార్థులకు విజయం.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారులు విడిపోతారు. రుణాలు లభిస్తాయి.

**ధనుస్సు:** ఉద్యోగంలో ప్రతికూలతలుంటాయి. వృథా ఖర్చులను నియంత్రించడం మంచిది.

**మకరం:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. ముఖ్యమైన పనులు పూర్తి అవుతాయి.

**కుంభం:** రుణాలు చేయాల్సి వస్తుంది. కుటుంబంలో ఐకమత్యం కొరవడుతుంది.

**మీనం:** కుటుంబ సౌఖ్యం. ఉద్యోగులు సంయమనంతో వ్యవహరించడం మంచిది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 18వేల కోట్లు దాటిన ద.మ.రైల్వే ఆదాయం

≫ రుల అవసరాలను పరిష్కరించడానికి జోన్ విభిన్నమైన కార్యక్రమాలను చేపట్టింది. దీని ఫలితంగా కొత్తగా రైల్వేల ద్వారా రవాణా చేసేందుకు వినియోగదారులు మొగ్గుచూపడం జరిగింది. దీని ఫలితంగా దక్షిణ మధ్య రైల్వే 131.854 మిలియన్ టన్నుల అత్యుత్తమ సరుకు రవాణా, రూ.13,051.10 కోట్ల అత్యుత్తమ సరుకు రవాణా ఆదాయాన్ని సాధించింది. మునుపటి అత్యుత్తమ పనితీరు 2018-19లో సాధించబడింది. ఇందులో సరుకు రవాణా, ఆదాయం వరుసగా 122.5 మిలియన్ టన్నులు, రూ.10,954.69 కోట్లు. ప్రయాణికుల రైళ్ల విభాగంలో, దక్షిణ మధ్య రైల్వే తన పరిధిలో 100 శాతం మెయిన్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను తిరిగి ప్రవేశ పెట్టిన మొదటి రైల్వేగా నిలిచింది. ప్రత్యేక రైళ్లను నిరంతరం ప్రవేశ పెట్టడం, డిమాండ్ ఉన్న రైళ్లలో తాత్కాలిక, శాశ్వత కోచ్‌ల పెంపుదల, రోజువారీ ప్రాతిపదికన అదనపు కోచ్‌లను జోడించడం వంటి చర్యల వలన దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికుల రవాణాల్లో అత్యుత్తమ ఆదాయాన్ని సాధజంచడంలో దోఓహదపడింది. రూ.2022-23లో 5,140.70 కోట్లు (గతంలో 2018-19లో అత్యుత్తమ రూ.4089.78 కోట్లకు పోల్చితే ).ప్రయాణికుల విషయానికొస్తే.. 2021-22లో 127.4 మిలియన్లతో పోలిస్తే 2022-23లో 255-59 మిలియన్ల మంది ప్రయాణికులు దక్షిణ మధ్య రైల్వే ద్వారా ప్రయాణించారు. ట్రాక్ జోడింపు పరంగా, సరైన ప్రణాళిక, వేగవంతమైన అమలు ఫలితంగా జోన్ తన రైలు నెట్‌వర్క్‌కు అత్యుత్తమంగా ట్రాక్‌ను జోడించగలిగింది. 2021-22లోమనుపటి అత్యుత్తమ 344 కిమీలతో పోలిస్తే 2022-23లో రికార్డు స్థాయిలో 384.42 కిమీలు జోడించబడ్డాయి. 2022-23 ఆర్థిక సంవతస్రంలో 50.015 కి.మీ. కొత్త లైన్లు జత చేయగా, 151.486 కి.మీ. డబుల్ లైన్, 182.915 కి.మీ. మూడో లైన్లు రైలు నెట్‌వర్క్‌కు జోడించబడ్డాయి. **విద్యుద్దీకరణ :** 2022-23లో దక్షిణ మధ్య రైల్వేలో రికార్డు స్థాయిలో 1,016.9 రూట్ కి.మీలు విద్యుదీకరణ చేయడంతో జోన్ విద్యుదీకరణలో మునుపెన్నడూ చూడని వేగవంతమైన అమలువలన. ఇది ఏ ఆర్థిక సంవత్సరంలోనైనా జోన్ సాధించిన అత్యధిక విద్యుదీకరణ మాత్రమే కాదు, భారతీయ రైల్వేలో గత ఆర్థిక సంవత్సరంలో అన్ని జోన్లలో కెల్లా అత్యధిక విద్యుదీకరణ కూడా. ఇంకా, జోన్‌లో రికార్డు స్థాయిలో 1,743.42 రూట్ కి.మీలు రైలు ట్రాక్ గరిష్టంగా గంటకు 130 కి.మీ వేగంతో రైళ్లను నడిపేందుకు అప్‌గ్రేడ్ చేయబడింది. భారతీయ రైల్వేలో గత ఆర్థిక సంవత్సరంలో అన్ని జోన్లలోకెల్లా అత్యధికం ఇదే. రైలు నిర్వహణ యొక్క సామర్థ్యాన్ని, భద్రతను పెంచడానికి, దక్షిణమధ్య రైల్వే గత ఆర్థిక సంవత్సరంలో జోన్ చరిత్రలో అత్యధికంగా 66 ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్ సిస్టమ్‌లను కూడా ప్రారంభించింది. గత ఆర్థిక సంవత్సరంలో అత్యుత్తమ పిఓహెచ్ అవుట్ టర్న్‌ని అందించిన వర్క్‌షాప్‌ల ద్వారా ప్యాసింజర్, ఫ్రైట్ విభాగాలు రెండింటిలోనూ జోన్ సాధించిన విజయానికి సహకారం లభించింది. లాలాగూడ, తిరుపతి వర్క్‌షాపులు 3,046 కోచ్‌లను సాధించగా, రాయనపాడు వర్క్‌షాపు 2022-23లో 6,300 వ్యాగన్‌ల పిఓహెచ్ అవుట్ టర్న్‌ను సాధజంచింది. 2019-20లో 2,966 కోచ్‌లతో అత్యుత్తమ పనితీరు కాగా, 2018-19లో 6,018 వ్యాగన్‌లు అవుట్ టర్న్ సాధించాయి. భారతీయ రైల్వేలలో మెటీరియల్ మేనేజ్‌మెంట్‌లో జోన్ అగ్రగామిగా కొనసాగుతోంది. ఇదే పంథాను కొనసాగిస్తూ, దక్షిణమధ్య రైల్వే స్క్రాప్ అమ్మకాలను రూ.2022-23లో 391 కోట్ల రూపాయల ఆదాయం ఆర్జించింది. ఇది 2014-15లో రూ.354.83 కోట్లు మునుపటి కంటే అధికం.

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:17/04/23

DAY - SINGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 645849
2nd Prize Rs.7000/- 18367
3rd Prize Rs.3500/-
00254 01836 19318 55797 64758
82320 83501 87705 90431 91056
4th Prize Rs.200/-
0954 1354 2610 3286 4347 4707 5390
6971 8136 8917
5th Prize Rs.100/-
1171 2208 2403 3662 4075 4151 7807
7810 8360 8925
6th Prize Rs.50/-
0153 2057 2833 4111 6224 7683 9026
0216 2090 2919 4371 6319 7772 9178
0365 2131 2939 4450 6359 7961 9179
0471 2216 3066 4638 6364 8155 9432
0731 2245 3133 4641 6570 8161 9582
0860 2266 3308 4708 6807 8236 9607
0873 2267 3343 4819 6966 8432 9862
0914 2518 3545 4938 7001 8520 9868
1020 2521 3632 5062 7060 8586 9875
1245 2625 3650 5143 7109 8662 9879
1365 2635 3721 5202 7253 8679
1407 2686 3873 5250 7326 8681
1591 2721 3930 5354 7373 8783
1600 2788 3962 5913 7467 8815
1765 2821 4010 6215 7548 8966

DAY - KUIL SERIES Dr No:183
1st Prize Rs.100000/- 143563
2nd Prize Rs.7000/- 99444
3rd Prize Rs.3500/-
05214 12312 14418 18713 20730
30580 55697 66187 80676 99429
4th Prize Rs.200/-
0674 0990 2007 2539 3970 4203 4211
5929 7637 7747
5th Prize Rs.100/-
1253 1282 2305 4669 4736 5753 8283
8360 9098 9879
6th Prize Rs.50/-
0021 1055 3156 4503 5552 7371 8893
0074 1206 3172 4706 5653 7427 8912
0119 1495 3370 4820 5762 7479 9195
0145 1529 3375 4835 5863 7604 9601
0236 1536 3469 4887 5881 7726 9630
0270 1807 3480 4915 5949 7784 9792
0297 2116 3557 4952 6117 7821 9832
0353 2164 3671 4975 6233 7872 9906
0372 2390 3848 5092 6495 7913 9907
0540 2489 4114 5332 6517 8039 9956
0566 2581 4157 5341 6548 8057
0627 2823 4189 5425 6653 8250
0856 3018 4338 5506 6853 8398
0964 3033 4452 5530 6964 8493
0972 3078 4453 5534 7290 8648

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:17/04/23

DAY - ROSA SERIES Dr No:183
1st Prize Rs.100000/- 589952
2nd Prize Rs.7000/- 64777
3rd Prize Rs.3500/-
03913 05669 22710 47331 69767
79080 84887 87308 89921 92307
4th Prize Rs.200/-
3866 4074 4724 5111 5422 5841 6927
7546 8644 8795
5th Prize Rs.100/-
0233 1053 1180 3347 3721 4305 4510
6960 8264 8524
6th Prize Rs.50/-
0018 1390 3452 4257 5529 7138 8377
0059 2068 3471 4313 5648 7166 8421
0083 2109 3571 4532 5719 7279 8711
0208 2122 3623 4538 5867 7317 9050
0332 2131 3630 4766 5869 7326 9163
0342 2137 3800 4773 5966 7376 9428
0344 2224 3821 4901 6457 7419 9457
0366 2228 3845 5038 6466 7445 9593
0375 2570 3900 5072 6554 7620 9597
0467 2844 3998 5102 6619 7722 9815
0489 2952 4031 5125 6726 7860
0556 3187 4039 5273 6846 8029
0732 3205 4123 5277 6894 8196
1181 3260 4181 5364 6943 8204
1364 3300 4184 5487 7100 8359

DAY - DEAR SERIES Dr No:183
1st Prize Rs.100000/- 675287
2nd Prize Rs.7000/- 79537
3rd Prize Rs.3500/-
16512 27776 33554 41457 43819
46702 47496 55308 66438 70454
4th Prize Rs.200/-
1149 1481 1820 3461 4098 5015 5774
9437 9691 9872
5th Prize Rs.100/-
0318 0374 0499 0925 3281 4004 5553
6761 7378 8245
6th Prize Rs.50/-
0068 1163 2209 3075 5033 7107 9119
0152 1295 2245 3131 5292 7322 9182
0180 1341 2249 3468 5746 7529 9261
0233 1370 2356 3540 5787 7578 9306
0278 1394 2413 3689 5802 7598 9419
0416 1486 2440 3745 6048 7632 9454
0502 1571 2446 3813 6290 7682 9666
0508 1643 2468 3908 6595 7954 9686
0594 1660 2501 4153 6655 8000 9767
0629 1856 2544 4158 6658 8017 9917
0753 1862 2581 4427 6713 8361
0954 1899 2687 4438 6715 8495
1036 1918 2747 4624 6776 8938
1063 2018 2920 4971 6938 8952
1105 2148 3065 5005 7027 9080

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:17/04/23

DAY - THANGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 476421
2nd Prize Rs.7000/- 91374
3rd Prize Rs.3500/-
00893 20213 54633 68028 71912
80549 87917 95735 98462 99469
4th Prize Rs.200/-
1731 4325 4768 6405 7319 7567 7781
8559 8686 9216
5th Prize Rs.100/-
0115 0697 0711 2184 2204 2624 3588
4029 5445 7454
6th Prize Rs.50/-
0065 1470 2928 4396 6236 7685 8608
0097 1479 2960 4447 6381 7753 8610
0216 1539 3107 4551 6383 7756 9006
0246 1596 3117 4585 6408 7910 9610
0282 1774 3241 4682 6475 7957 9632
0490 2210 3545 4694 6518 8030 9645
0646 2252 3594 4729 6649 8115 9702
0847 2416 3686 4837 6680 8203 9772
0853 2448 3694 4930 6767 8257 9869
0920 2488 4169 5139 6919 8417 9994
0976 2564 4224 5185 7055 8497
1048 2614 4233 5199 7296 8505
1145 2732 4278 5217 7344 8523
1206 2734 4319 5587 7433 8550
1243 2765 4321 6097 7671 8572

DAY - VAIRAM SERIES Dr No:42
1st Prize Rs.50000/- 328264
2nd Prize Rs.7000/- 66369
3rd Prize Rs.3500/-
01936 35231 40760 55614 59795
61062 62405 66018 74341 87603
4th Prize Rs.200/-
0427 0516 1696 4480 5968 6139 6540
8603 9689 9706
5th Prize Rs.100/-
1011 2668 2691 3560 4831 4997 8026
8702 9390 9969
6th Prize Rs.50/-
0019 1805 3382 4660 6311 7662 8621
0087 1840 3421 4716 6391 7756 8926
0120 1869 3549 4776 6473 7769 8946
0268 2013 3595 4905 6569 7816 9063
0349 2030 3604 4923 6576 7934 9202
0354 2577 3895 4942 6715 7953 9353
0572 2659 3905 5008 6790 7984 9362
0631 2725 4011 5294 6837 8248 9363
0685 2777 4159 5331 6843 8258 9393
0814 2788 4272 5354 6957 8328 9803
1003 2968 4298 5678 7172 8346
1101 3006 4400 6008 7285 8466
1312 3107 4403 6010 7384 8476
1439 3139 4571 6115 7415 8568
1454 3252 4647 6305 7429 8610

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:17/04/23

DAY - NALLANERAM SERIES Dr No:183
1st Prize Rs.50000/- 117860
2nd Prize Rs.7000/- 95707
3rd Prize Rs.3500/-
15613 33065 46243 56949 69426
70729 79931 88449 92712 98174
4th Prize Rs.200/-
0884 1290 2344 2735 3629 3641 4939
7131 7232 8948
5th Prize Rs.100/-
1723 2212 2316 3714 3887 4406 5497
6110 6198 9108
6th Prize Rs.50/-
0002 1259 2670 4025 5434 6937 8516
0068 1295 2804 4194 5529 6953 8640
0089 1395 2927 4225 5607 7046 8708
0099 1633 2986 4227 5798 7353 9188
0248 1636 3134 4342 5810 7428 9309
0320 1701 3162 4373 5928 7759 9314
0341 1844 3362 4411 5964 7813 9656
0343 2006 3368 4544 6181 7829 9801
0402 2103 3559 4555 6255 7850 9849
0454 2232 3570 4835 6282 7924 9876
0479 2249 3572 5175 6296 7943
0555 2357 3680 5207 6314 7945
0709 2526 3849 5266 6377 8001
0770 2557 3893 5305 6655 8314
1054 2620 3954 5328 6813 8482

DAY - MANI SERIES Dr No:42
1st Prize Rs.50000/- 435767
2nd Prize Rs.7000/- 42073
3rd Prize Rs.3500/-
04730 05118 10302 17537 21024
46144 48654 52056 65745 95186
4th Prize Rs.200/-
0490 1132 2647 2698 3523 4116 4601
7267 8606 9024
5th Prize Rs.100/-
0054 0823 1640 3388 4194 5719 6009
8093 8284 8574
6th Prize Rs.50/-
0019 1290 2677 4325 5402 7379 9040
0061 1638 2804 4549 5423 7386 9146
0150 1728 3049 4565 5479 7583 9373
0381 1843 3070 4646 5490 7684 9478
0502 1927 3114 4722 5794 7844 9610
0503 1977 3146 4837 5858 7919 9629
0581 2036 3193 4857 6062 7959 9646
0630 2124 3210 4895 6350 8127 9695
0637 2143 3281 4907 6585 8184 9710
0935 2234 3644 4945 6591 8331 9987
0946 2388 3736 5123 6954 8333
0980 2416 3835 5129 7002 8412
1082 2442 3950 5153 7033 8677
1099 2446 4261 5161 7122 8769
1199 2660 4320 5294 7202 8779

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:17/04/23

DAY - KUMARAN SERIES Dr No:183
1st Prize Rs.50000/- 538124
2nd Prize Rs.7000/- 26655
3rd Prize Rs.3500/-
40749 53080 54186 56502 80759
81239 88016 88242 97492 99279
4th Prize Rs.200/-
1179 2114 2186 3120 6374 6900 7323
7422 9755 9758
5th Prize Rs.100/-
0887 1495 2497 4026 4089 4219 4754
4979 6985 8320
6th Prize Rs.50/-
0160 1557 2491 4117 5358 6701 8639
0212 1652 2515 4184 5449 6975 8938
0362 1700 2549 4437 5479 7102 9164
0414 1841 2651 4463 5555 7111 9176
0473 1842 2751 4484 5767 7298 9341
0490 1938 2916 4502 5772 7493 9509
0585 1977 3091 4508 5997 7519 9592
0663 2004 3106 4604 6101 7526 9609
0693 2039 3264 4861 6116 7644 9644
0770 2072 3275 4921 6143 7740 9802
0861 2188 3280 4926 6162 7824
1025 2235 3342 4974 6409 7931
1269 2277 3370 5225 6431 8120
1464 2315 3967 5249 6472 8481
1478 2330 4061 5348 6626 8532

DAY - VISHNU SERIES Dr No:183
1st Prize Rs.50000/- 647720
2nd Prize Rs.7000/- 37305
3rd Prize Rs.3500/-
02013 05627 15515 16602 29853
32974 32994 51086 81091 91313
4th Prize Rs.200/-
0082 0145 0646 3458 4238 4622 5068
7191 8615 9464
5th Prize Rs.100/-
0603 1537 2473 4605 4671 7587 8029
8430 8627 9319
6th Prize Rs.50/-
0006 1534 2996 4613 5874 7410 8944
0069 1717 3062 4625 5887 7555 9059
0085 1773 3230 4759 6258 7591 9100
0216 1784 3329 4805 6395 7637 9230
0238 1788 3363 4835 6544 7862 9394
0251 1805 3364 4939 6591 8055 9402
0453 1883 3377 5039 6617 8114 9811
0458 1927 3564 5041 6728 8132 9942
0486 1981 3579 5059 6738 8154 9946
0494 2103 4139 5102 6941 8225 9950
0620 2166 4143 5148 7101 8236
0948 2171 4274 5163 7190 8333
1069 2185 4360 5189 7289 8352
1197 2262 4466 5534 7313 8752
1322 2381 4577 5870 7372 8917

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:17/04/23

DAY - SWARNALAXMI SERIES Dr No:183
1st Prize Rs.50000/- 139811
2nd Prize Rs.7000/- 63343
3rd Prize Rs.3500/-
17715 28346 39588 41413 52234
52619 63821 74722 85139 96207
4th Prize Rs.200/-
1214 2026 2061 2556 4840 7716 8525
8925 9515 9903
5th Prize Rs.100/-
0855 1297 2121 3130 4053 5294 5338
6413 7591 7703
6th Prize Rs.50/-
0259 1404 3342 4762 6533 7739 9239
0294 1448 3344 4799 6549 7990 9377
0311 1583 3430 4895 6555 8065 9384
0442 1734 3668 5143 6572 8194 9397
0546 1825 3750 5210 6610 8205 9463
0642 1929 3761 5263 6753 8467 9507
0646 1998 3789 5539 6801 8485 9741
0673 2089 4110 5724 7070 8610 9932
0746 2137 4125 5979 7073 8722 9956
0756 2207 4203 6164 7191 8758 9964
0764 2535 4312 6352 7219 8802
0903 2848 4377 6488 7371 8911
0951 3022 4389 6502 7425 8945
0982 3194 4429 6516 7495 9085
1388 3318 4692 6529 7731 9166

DAY - LION SERIES Dr No:42
1st Prize Rs.50000/- 638788
2nd Prize Rs.7000/- 73942
3rd Prize Rs.3500/-
16166 16993 27942 38225 49307
51223 51907 62945 84411 95201
4th Prize Rs.200/-
0551 1581 3994 4371 4925 6340 6420
6895 8635 9441
5th Prize Rs.100/-
0469 0751 2482 3181 3305 3702 7361
7519 8351 9628
6th Prize Rs.50/-
0075 1407 2782 3757 5278 6971 8867
0172 1411 2858 3921 5533 7011 8903
0215 1442 2920 4053 5658 7190 8943
0439 1471 2922 4195 5708 7406 9347
0520 1563 3033 4269 5771 7442 9677
0656 1644 3050 4277 5858 7474 9702
0724 2071 3135 4312 5873 7475 9784
0746 2182 3167 4350 5916 7481 9785
0958 2262 3363 4402 5938 7817 9890
0965 2351 3508 4412 5968 7826 9936
1016 2365 3537 4506 5973 8019
1042 2427 3557 4780 6142 8423
1126 2436 3654 4862 6674 8815
1227 2508 3707 4864 6772 8817
1382 2708 3738 5043 6898 8855

# దాతల సహకారంతో తిరుమలలో మరిన్ని అతిధిగృహాలు!

## వేగవంతంగా జరుగుతున్న పునర్నిర్మాణం పనులు



**తిరుమల,ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం ఏడుకొండలకు ప్రతిరోజూ దేశవిదేశాల నుండి వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా రెట్టింపవుతుండటంతో వసతి కల్పన మరింత మెరుగుపరిచే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు కూడా అందుకు తగ్గట్లు సిద్దమవుతున్నారు. ఇప్పటికే తిరుమలలో ఉన్న దాదాపు 7,400 గదులు,నాలుగు యాత్రికుల వసతి సముదాయాలతో కలిపి 40వేలమందికి వసతి కల్పించే వీలుంది. 85శాతం గదులు సామాన్యభక్తులకే కేటాయిస్తున్నారు. ఇంకా 2వేల గదులు ఆన్‌లైన్‌లో టిక్కెట్లు బుక్‌చేసుకున్న యా త్రికులకు రోజువారీగా కేటాయిస్తున్నారు. ఈ వసతి కల్పన మరో 20వేలమందికి అదనంగా కల్పించాలనే యోచనతో పలు అతిధిగృహాలను పునర్నించేందుకు దాతల సహకారం తీసుకున్నారు. ఇప్పటికే తిరుమలలో మైహోమ్, ఆప్కాన్స్, కెవిఆర్ వంటి పారిశ్రామికవేత్తలూ పునర్నించిన అతిధిగృహాలు ప్రారంభమయ్యాయి. తిరుమలలో నిర్మాణంలో ఉన్న ప్రతి అతిధిగృహం, విశ్రాంతి భవనంలో 12గదులకు తక్కువ లేకుండా నిర్మిస్తున్నారు. ఒక్కో అతిధిగృహంలో 50నుండి 60మంది వరకు యాత్రికులు బసచేసే దిశగా నిర్మాణాలు జరుగుతున్నాయి. పద్మావతి అతిథిగృహం విచారణ కార్యాలయం ప్రాంతంలో పునర్నిర్మాణ అతిధిగృహాలు పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ఈ పనులన్నీ నెలాఖరుకుగానీ, మేనెల 15లోపు పూర్తిచేసి తాత్కాలికంగా భక్తులకు అందు బాటులోకి తీసుకువచ్చే దిశగా అడుగులేస్తున్నారు. సామాన్యభక్తులకు గదులు అందుబాటులో ఉండే విధంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కార్యా చరణ చక్కగా ఉపయోగపడుతోంది.ఆ దిశగా టిటిడి కూడా కాటేజీ డొనేషన్ పథకంక్రింద దాతల నుంచి విరాళాలను, సహకారాన్ని కోరుతోంది. ఇటీవల తమిళనాడు చెన్నైకి చెందిన రియల్ ఎస్టేట్ సంస్థ జీస్క్వేర్ యాజమాన్యం భారీ మొత్తంలో 25.77కోట్ల రూపాయలతో హెచ్‌విడిసి కాటేజీల నిర్మాణం చేపట్టి, ఆ కాటేజీలను టిటిడికి అప్పగించనున్నారు. ఇక సామాన్యభక్తులకు నూతనంగా యాత్రికుల వసతి సముదాయం(పిఎసి)-5నిర్మాణం పనులు కూడా మొదలై 15వేలమంది వరకు భక్తులకు వసతిని అందుబాటులోకి తీసుకురానున్నారు.

లక్షమందివరకు భక్తులు వెంకన్న దర్శనానికి రోజూ తిరుమలకు వస్తున్నారు. కొండపైకి వచ్చిన భక్తులందరికీ వసతికల్పించడం గతంలోనూ,ఇప్పుడు, రానున్న రోజుల్లో కష్టమే.ఉన్నంతలో భక్తు లకు కటాయించిన గదులను మరింత నిర్ణీత సమ యంలోపే ఖాళీచేస్తే వెనుకవచ్చిన భక్తులకు కేటాయించే వీలుం టుంది. వసతి కల్పన విభాగంకు సంబంధించి ఆదాయపరంగా మార్చి 2022లో 19,79లక్షలు రూపాయలు అద్దె గదుల ద్వారా ఆదాయం రాగా, 2023 మార్చినెలలో 22,55,750 రూపాయలు ఆదాయం చేకూరింది.

# వివేకా హత్యలో దోషులెవరున్నా శిక్షించాల్సిందే!

## మాచర్ల ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

**తిరుమల,ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ఎంపి,మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యను రాజకీయం చేయడం బాధాకరమని, ఆయన హత్యలో దోషులు ఎవరున్నా శిక్షించాల్సిందేనని మాచర్ల వైసిపి ఎమ్మెల్యే పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఈ కేసుపై సిబిఐ దర్యాప్తు జరుగుతుండగానే డైవ ర్షన్ పాలిటిక్స్‌చేస్తున్నారని విమర్శించారు. 2024 ఎన్నికల తరువాత చంద్ర బాబు, ఆయన కుమారుడు లోకేష్ తోకలు కట్‌చేస్తామని పిన్నెల్లి హెచ్చరిం చారు. వార్డుకౌన్సిలర్‌గా గెలిచి ఆ తరువాత 151 సీట్లు గెలిచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై లోకేష్ విమర్శలు చేయాలని ఆయన విరుచు కుపడ్డారు. చంద్రబాబుకు వయసైపోయిందని ఎద్దేవా చేశారు. ఆయన కారణం గానే రాష్ట్రానికి రాజధాని సమస్య వచ్చిందని విమర్శించారు. పల్నాడులో రాజకీయాలు ఎప్పుడూ వేడిగానే ఉంటాయని, వచ్చే ఎన్నికల్లో పల్నాడులోని 7స్థానాలను వైసిపి కైవశం చేసుకుంటుందని పిన్నెల్లి ధీమా వ్యక్తం చేశారు. 2024లో తిరిగి వైసిపిదే అధికారమన్నారు. టిటిడిఇఒగా ధర్మారెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత దళారీవ్యవస్థకు చెక్‌పడిందన్నారు. పైరవీలు చేసేవారే లేర న్నారు. సామాన్యభక్తులకు ప్రాధాన్యతనిచ్చేలా టిటిడి నిర్ణయాలు తీసుకుం టోందన్నారు. అటు సామాన్యులకు ఇటు విఐపిలకు ఇబ్బంది లేకుండా ధర్మా రెడ్డి నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. సోమవారంఉదయం అనుచరులతో కలసి మాచర్లఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి శ్రీవారి ఆలయంలోనికి చేరుకుని వేంక టేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# 500 సంవత్సరాలైనా భావితరాలకు తాళపత్ర గ్రంధాలు భద్రపరచాలి

**తిరుమల,ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో భద్ర పరచిన ఎంతో విలువైన,విశిష్టత ఉన్న తాళపత్ర గ్రం ధాలను భావితరాలకుఅందించే దిశగా 500 ఏళ్ళ వరకు సురక్షితంగా ఉం డేలా భద్రపరచాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆదేశించారు. టిటిడి ఆధ్వ ర్యం లోని శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయంలో ఇందుకు ప్రత్యేకంగా ఒక గదిని నిర్మించాలని సూచించారు. తాళపత్ర గ్రంధాలను భద్రపరచడానికి జీవన్ ట్రస్ట్ ఆర్థిక సహకారంతో దీన్ని ఏర్పాటు చేయాలన్నారు. సోమవారం తిరు పతిలోని శ్రీవేంకటేశ్వర వేదవిశ్వ విద్యాలయంలో మ్యాన్‌స్క్రిప్ట్‌ప్రాజెక్టు ప్రగతిపై ఇఒ ధర్మారెడ్డి సమీక్షించారు. టిటిడి జెఇఒ సదాభార్గవి, వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిస దాశివమూర్తి,సనాతన జీవనట్రస్ట్‌అధ్యక్షుడు శశిధర్, మ్యాన్‌స్క్రిప్ట్‌ప్రాజెక్టు డిప్యూటీ ఇఒ విజయలక్ష్మి, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రాధేశ్యామ్ సమీక్షలో పాల్గొన్నారు. టిటిడిఆధ్వర్యంలో నడుస్తున్న మ్యాన్‌స్క్రిప్ట్ ప్రాజెక్టులో స్కాన్‌చేసిన తాళపత్ర గ్రంధాలు 500 ఏళ్ళు గడిచినా చెక్కుచెదరని విధంగా భద్రపరచాలని,అందుకు అవసరమైన అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉప యోగించాలని అధికారులకు ఇఒ సూచించారు. తాళపత్ర గ్రంధాలను భద్రపరచడం, గ్రంధీకరణచేయడం లాంటి పనుల్లో వారి సహకారం తీసుకోవాల న్నారు. పురావస్తుశాఖ, ఎస్వీయూనివర్సిటీ, జాతీయ సంస్కృత యూనివర్సి టీల నుంచి తెచ్చిన వేలాది తాళపత్ర గ్రంధాల ను స్కాన్‌చేసి వాటిని స్కా లర్స్‌ద్వారా గ్రంధీకరణ చేయాలన్నారు. ఇందులో సమాజానికి బాగా ఉపయో గపడే వాటిని ఎంపికచేసి పుస్తకరూపంలో అందు బాటులోకి తేవాలని ధర్మా రెడ్డి సూచించారు. తాళపత్ర గ్రంధాలలకు సంబం ధించిన వివరణాత్మక క్యాట లాగ్స్ తయారుచేయాలన్నారు. స్కాన్‌చేసిన తాళపత్ర గ్రంధాలను మరింత సురక్షితం చేయాలన్నారు. వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి ఇకపై ఈ ప్రాజెక్టుకు డైరెక్టర్‌గా వ్యవహరిస్తారని తెలిపారు.

# ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకే శిక్షణలు

## ఎపిఎస్ఐ ఆర్‌డి డైరెక్టర్ జె.మురళి

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** ప్రకృతి వైఫరీత్యాలను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకే రాష్ట్రంలో ఉన్న ఆపదమిత్రలకు శిక్షణ కార్యక్రమాలు ఇస్తున్నామని విశ్రాంత ఐఎఎస్ అధికారి, రాష్ట్ర ఇన్సిట్యూట్ ఆఫ్ రూరల్ డైరెక్టర్ జె.మురళీ అన్నారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని కాసాగార్డెన్ సమీపంలో ఉన్న విస్తరణ శిక్షణ కేంద్రం(ఇటిసి)లో అనంతపురం, సత్యసాయిజిల్లా, నంద్యాల, కడప, అన్న మయ్య, ప్రకాశం జిల్లాలకు చెందిన 98మంది ఆపదమిత్రలకు శిక్షణా కార్యక్ర మాన్ని ఇస్తున్నారు.




ఆపదమిత్ర వాలంటీర్లకు అవగాహన కల్పిస్తున్న రాష్ట్ర డైరెక్టర్ మురళీ

చివరిరోజు శిక్షణ కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు ఇటిసి ప్రిన్సిపల్ ఎం.నాగపద్మజ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. చివరిరోజు శిక్షణ కార్యక్రమంలో ఆపదమిత్ర వాలంటీర్లకు శిక్షణ కార్యక్ర మంలో పలుసూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రకృతి వైపరీత్యాలు, అగ్ని ప్రమాదాలు వచ్చినపుడు వాటిని సమర్ధవంతంగా ఎలా ఎదుర్కొవాలో సమగ్రంగా వివరించారు. ప్రకృతి విఫత్తులైన భూకంపాలు నుంచి భద్రత, కొండచరియలు విరిగిపడడం, వరదలు, సునామీలు, తుఫాన్లు, భారీ వర్షాలు పిడుగులు, వడగాడ్పులు, వడగాలులు, చలిగాలలు, రక్తస్రావనియంత్రణ, పాముకాటు మరియు జంతువుల నుంచి రక్షించడం, రోప్ రెస్క్యూ, అడవులలో మంటలను ఆర్పడం అణుధార్మిక ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో ఎలా ప్రజల ప్రాణాలు కాపాడాలో తెలుసుకునేందుకు ప్రత్యేక పుస్తకాలైన 'ఆపదమిత్ర కరదీపిక'లను ఆవిష్కరించి పంపిణీచేశారు. విఫత్తు అనేది ఒక్క కమ్యూనిటీ లేదా సమాజం యొక్క పనితీరుకు తీవ్రమైన అంతరాయం కలిగించడంతో పాటు పర్యావరణం, సమాజం, సామాన్య ప్రజలకు భౌతికంగా, ఆర్ధికంగా నష్టం కలిగించడాన్ని విఫత్తు అంటారని తెలిపారు. అంతర్జాతీయ ఫెడరేషన్ ఆఫ్ రెడ్ క్రాస్ మరియు రెడ్ క్రెసెంట్ సొసైటీస్ ప్రకారం హానికి ఎక్కువగురయ్యే వ్యక్తులపై ప్రమాదం తీవ్ర ప్రభావం చూపినపుడు విఫత్తు అనేది సంభవిస్తుందన్నారు. రాష్ట్రంలో 5400మంది ఆపదమిత్రలకు శిక్షణ కార్యక్రమాన్ని ఇస్తున్నామని ప్రతి బ్యాచ్‌కు 50మంది చొప్పున ఇప్పటికి 108 బ్యాచ్‌లకు శిక్షణ ఇచ్చామన్నారు. శిక్షణ కార్యక్రమాల్లో ప్రతిరోజు ఉదయం 'హార్ట్‌ఫుల్‌నెస్ మెడిటేషన్' కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నామని అప్పుడే మనసు ప్రశాంతంగా ఉండి శిక్షణా కార్యక్రమాలు అర్థమవుతాయన్నారు. 12రోజుల శిక్షణలో రెండు రోజుల పాటు క్షేత్రస్థాయి ప్రదర్శనలు ఉంటాయన్నారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాలను ఆపదమిత్రలు వారివారి పరిధిలో ఏదైనా ప్రమాదాలు సంభవించినపుడు ఎన్‌డిఆర్‌ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోపు చేయాల్సిన పనులను వివరించారు. ఈటిసి ప్రిన్సిపల్ ఎం.నాగపద్మజ మాట్లాడుతూ 12రోజుల శిక్షణ కార్యక్రమంలో ఆపదమిత్రలకు పలు అంశాలపై శిక్షణ కార్యక్రమాలను ఇచ్చామన్నారు. తిరుపతి జిల్లా పరిధిలో ఉన్న ఎస్‌డిఆర్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఉంటారన్నారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి ర క్తదాతలకు ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. నేడు ప్రమాదాల సమయంలో సకాలంలో రక్తం దొరక్క ఎంతో మంది మృతిచెందుతున్నారని ఇలా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలను ఏర్పాటుచేసిన ఆపదమిత్రల ను అభినందించారు. అనంతరం డైరెక్టర్ మురళీని దుశ్శాలువతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ఈటిసి సిబ్బంది ఎం.విద్యారామ, వై.సమత మరియు రెడ్ క్రాస్ టెక్నిషియన్లు, ఇటిసి సిబ్బంది పాల్గొన్నారు.

# మృత్యుంజయునికి షోడశాభిషేకాలు

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిటకిట లాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్ర



మైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం,మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.కాగా సోమవారం స్వామి వారికి ప్రతిపాత్రమైనరోజు కాబట్టి ఉదయంనుంచి ఆలయంలో భక్తుల తాకిడి పెరిగింది. హరనామస్మరణతో పునీతమైంది. రాహుకాల సమయంలో భక్తులు అభిషేకాలకు నిరీక్షించారు.

**నిత్యకళ్యాణంకు విశేష స్పందన:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారం ప్రత్యేకా భిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతిరోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.

# వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీదే విజయం

## రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సురేష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న గొప్ప మనసున్న నేత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. సోమవారం పెద్దారవీడు మండలం చట్లమీట్ట గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వేజగనన్న కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సచివాలయ కన్వీనర్లు గృహసారధులతో కలిసి ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.గృహ యజమానుల అనుమతితో తలుపులకు మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ వచ్చే నెల 7నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. రానున్న కాలంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తమ పూర్తి మద్దతు తెలుపుతామంటూ ప్రజలు చెబుతున్నారని మంత్రి సురేష్ అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కుల,మత, ప్రాంతీయ విభేధాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఆయనకు మనమంతా అండగా నిలవాలని అన్నారు. ప్రజల కోసం కష్టపడే వారిని ముఖ్యమంత్రిని చేసుకుంటే మేలు జరుగుతుందన్నారు. చంద్రబాబు ఒం టరిగా పోరాడలేక జగనన్నను ఎదుర్కొనే దమ్ము లేక ఇతర పార్టీలతో పొత్తుకు టిడిపి ప్రయత్నిస్తుందని అన్నారు. చంద్రబాబు తన జీవితంలో పొత్తులేకుండా ఎప్పుడైనా ఎన్నికలకు వెళ్లాడా అంటూ ప్రశ్నించారు గ్రామంలోని లబ్దిదారులతో మాట్లాడడానికి వెళ్ళగా వారు ఆత్మీయంగా స్వాగతం పలుకుతూ తమ కష్టాలను తీర్చిన జగనన్నకు ఓటు వేస్తామని తెలిపారు. అనంతరం వారి ఫోన్ నుంచి నెంబరుకు మిస్డ్ కాల్ ఇచ్చి ఇం టికి స్టిక్కరును అంటించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణంరెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రచగొర్ల వెంకట సుశీల, పిచ్చయ్య యాదవ్, సర్పంచ్ ఏరువ అల్లూరమ్మ, మండల సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వరంరెడ్డి, ఎంపిటిసి గొదాపు సుబ్బమ్మ, సర్పంచ్‌లు వెంకటరెడ్డి, నాగరాజు, మూల రమణారెడ్డి, ఎంపీటీసీ గొదాపు సుబ్బమ్మ సర్పంచ్‌లు వెంకటరెడ్డి, నాగరాజు, మూల రమణారెడ్డి, ఎంపీటీసీలు, కార్యకర్తలు, సచివాలయకన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీ నాలుగేళ్ల పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం

## సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తి చేస్తాం

## గిట్టుబాటు ధరలను కల్పించి రైతులను ఆదుకుంటాం

### కర్నూలు జిల్లా పాదయాత్రలో లోకేష్

**దేవనకొండ,ఏప్రిల్ 17,ప్రభాతవార్త:** వైసిపి నాలుగేళ్ల పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. సోమవారం యువగళం పాదయాత్ర ఆలూరు టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో మండలంలోని ఎంకె కొట్టాల గ్రామం నుండి గుండ్ల కొండ, గుడిమిరాళ్ల,బుర్రకుంట,వెంకటాపురం గ్రామాల మీదుగా పల్లెదొడ్డి గ్రామ సమీపాన రాత్రి బసస్థావరం వరకు సాగింది. ఆయా గ్రామాల్లో నారా లోకేష్ యువగళం పాదయాత్రకు జననీరాజనం హోరెత్తింది. గుండ్లకొండ గ్రామంలో ఆ గ్రామ టిడిపి నాయకులు నీలకంఠం,రాందాస్‌గౌడ్‌ల ఆద్వర్యంలో క్రేన్ సాయంతో గజమాలను లోకేష్,కోట్ల సుజాతమ్మకు వేశారు. గుడిమిరాళ్ల గ్రామస్తులు హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా పి కోటకొండ వరకు పిల్ల కాలువల నిర్మాణాలను చేపట్టి సాగునీరు ఇవ్వాలని వినతిపత్రం ఆ గ్రామ నాయకుడు రమణారెడ్డి ఆద్వర్యంలో సమర్పించారు. సబ్సీడీ ద్వారా గొర్రెల పెంపకదారులకు గొర్రెల యూనిట్లు,మందులు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించిన నారా లోకేష్ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేస్తామన్నారు. బుర్రకుంట గ్రామ సమీపంలో ఆలూరు నియోజకవర్గ పరిధిలోని రైతులతో ముఖాముఖీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ మండలాల రైతులు రైతాంగ సమస్యలను విన్నవించారు. ఆస్పరి,దేవనకొండ ప్రాంతాల రైతులు అధిక విస్తీర్ణంలో టమోటా పంటను సాగు చేస్తారని జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని ఆయా మండలాల రైతులు విన్నవించారు. అందుకు స్పందించిన ఆయన జ్యూస్ ఫ్యాక్టరీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయడానికి తమవంతు కృషి చేస్తామన్నారు. తెర్నేకల్ గ్రామ రైతు ఆంజనేయులు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు చెల్లిస్తున్న వేతనాల్లో కోత విధించారని,హంద్రీనీవా పంట కాలువలు అసంపూర్తిగా ఉన్నాయని తక్షణమే వాటిని పూర్తి చేయించాలన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేయకపోవడంతో నిరుద్యోగులకు ఉపాధి లేక అవస్థలు పడుతున్నారన్నారు. పొట్లపాడు రైతు లక్ష్మన్న మాట్లాడుతూ ఉల్లి పంటకు గిట్టుబాటు ధర గత రెండేళ్లుగా లేకపోవడంతో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని దీంతో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు. అందుకు స్పందించిన నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్షణమే జిల్లాలో పశ్చిమ ప్రాంతంలో పెండింగ్‌లో ఉన్న వేదావతి,నగరడోన, హంద్రీనీవా,ఎల్‌ఎల్‌సి,ఆర్‌డిఎస్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులను ఆదుకుంటామన్నారు. గత నాలుగేళ్ల వైసిపి ప్రభుత్వంలో ఎలాంటి పరిశ్రమలు స్థాపించలేకపోయారని టిడిపి ప్రభుత్వం వస్తే కర్నూలు జిల్లాకు పరిశ్రమలు పెట్టడానికి పెద్దఎత్తున పెట్టుబడులు వ్యాపార వర్గాల నుండి తెప్పిస్తామన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ రంగాన్ని అనుసంధానం చేసి పండ్ల తోటల పెంపకాన్ని రైతులతో చేపట్టి వారి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. వైసిపి ప్రభుత్వం రైతాంగ అభివృద్ధికి ఎలాంటి చర్యలు గైకొనకపోవడంతో రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం మూడోస్థానంలో,కౌలురైతుల ఆత్మహత్యల్లో రెండోస్థానంలో ఉందన్నారు. మిగులు గోదావరి జలాలను రాయలసీమకు తరలిస్తామన్నారు. టిడిపి హయాంలో 72శాతం పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తయ్యాయని వైసిపి ప్రభుత్వంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉం దన్నారు. డ్రిప్ ఇరిగేషన్ సబ్సీడీని వైసిపి ప్రభుత్వం ఎత్తేసిందని,సబ్సీడీ రైతు రథాలు,వ్యక్తిగత వ్యవసాయ స్ప్రేయర్లు,పనిముట్లు ఇవ్వడం లేదన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులతో పాటు ప్రతి ఇంటికి మంచినీటిని అం దించే భాద్యత టిడిపి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అదనంగా వైసిపి ప్రభుత్వం అప్పులు తెచ్చుకునేందుకు వారు ఏ విధంగా చెబితే ఆ విధంగా పాలన చేస్తుందని మీటర్లు బిగించడానికి వస్తే తిరుగుబాటు చేయాలని సూచించారు. పాలన అనుభవం ఉన్న వ్యక్తి చంద్రబాబునాయుడు అని ఒక్కసారి అవకాశం ఇవ్వండని పదవిలోకి వచ్చిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అందుకే పాలన గాడి తప్పి పేద,మధ్య తరగతి ప్రజలపై ఆర్టీసి బస్సు చార్జీలు,కరెంటు చార్జీల రూపంలో పెనుభారం మోపడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, ఆలూరు,మంత్రాలయం, ఆత్మకూరు టిడిపి ఇంచార్జులు కోట్ల సుజాతమ్మ, తిక్కారెడ్డి,ఏరాసు ప్రతాప్ రెడ్డి,ఎమ్మెల్సీ బిటి నాయుడు,టిడిపి మండల కన్వినర్ విజయభాస్కర్‌గౌడ్, ఆలూరు టిడిపి మాజీ ఇంచార్జులు వీరభద్రగౌడ్, వైకుంఠం మల్లికార్జున చౌదరి, టిడిపి పారిశ్రామికవేత్త,మాజీ ఇంచార్జ్ వైకుంఠం శివప్రసాద్ ఆయన భార్య జ్యోతి,మసాల పద్మజ,ఆస్పరి మాజీ జడ్‌పిటిసి కప్పట్రాళ్ల బొజ్జమ్మ,మాజీ ఎంపిపి రామచంద్రనాయుడు,నాయకులు బడిగింజల రంగన్న, రామారావునాయుడు, మల్లికార్జునగౌడ్, వెంకటస్వామిగౌడ్, రాజశేఖ ర్‌గౌడ్, బండ్లయ్య,మాలిక్ భాషా, రాజాసాబ్, సర్పంచ్‌లు శేషిరెడ్డి,భాస్కర్, మహే శ్వర్‌రెడ్డి,ఎంపిటిసి తిమ్మప్ప, లక్ష్మన్న, రామాంజనేయులు, శివన్న,మద్దిలేటి పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

సుమారు రూ.17.60 లక్షల విలువ గల 2 (రెండు) పనులకు నిట్ నెం. EE/R&B/GNT/5 & 6/2023-24, తేది: 13.04.2023 ద్వారా టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. వివరములకు ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.inనందు చూడగలరు. టెండర్లు దాఖలు చేయుటకు చివరి తేది: 02.05.2023, సా.3.30గం.వరకు.

సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజను, గుంటూరు.

DIPR.No. 9167/CL/Advt/1/1/2022-23 తేది: 17.04.2023





వార్త

పొగడ్తలకు పొంగిపోయేవాడు అవమానాలకు సులభంగా కుంగిపోతాడు.

-బార్బడోస్ అడ్వకేట్

# ముప్పుతెస్తున్న కల్తీ మందులు!

జనారోగ్యమే జాతి మహాభాగ్యం. ఆ ఆశయం, లక్ష్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశ ప్రజలందరికి వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా, ఇప్పటివరకు ఎన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా ఆశించిన ఫలితాలు చేకూర లేదు. దేశానికి పట్టుగొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్యవ్యవస్థ పరిస్థితి ఆందోళనకరంగా ఉందనిచెప్పొచ్చు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా అందరికి వైద్యం అనేది కనుచూపు మేరలో కన్పించడం లేదు. ఈనాటికీ భారత్‌లో దాదాపు నలభైఏడు కోట్ల మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలే చెబుతున్నాయి. అన్నిటికంటే ముఖ్యంగా దేశంలో దిగువ మధ్యతరగతి ప్రజలు పెట్టేఖర్చులో దాదాపు డెబ్బైశాతం పైగా వైద్యం ఖర్చులకే వెచ్చిస్తున్నారు. మందుల్లో నాసిరకం, నకిలీ జనారోగ్యాన్ని పతనాంచుకు తీసుకోవడమే కాక ఆర్థికంగా కోలుకోలేకుండా చేస్తున్నాయి. నకిలీ, నాణ్యతలేని మందులు విచ్చలవిడిగా సరఫరా అవుతున్నాయి. భారత్‌లో ఈ నకిలీ మందుల వ్యాపారం విలువ దాదాపు ఇరవైవేల కోట్ల రూపాయలకుపైగా ఉండొచ్చని అంచనా. నకిలీ మందులు యేటా అమ్మకాల్లో ఇరవై శాతం ఉండవచ్చునని ఏనాడో 'అసోచామ్' వెల్లడించింది. ప్రజారోగ్యాన్ని గుల్లచేస్తున్న నకిలీ మందులు మార్కెట్లోకి ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడం వల్ల చోటుచేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. గతంలో ఒకసారి ముంబాయిలోని ఒక ఆస్పత్రిలో 'మానిటాల్' అనే మెదడువాపు వ్యాధికివాడే మందులో కల్తీ జరగడంతో ఏకంగా పద్నాలుగు మంది మరణించారు. అప్పుడు దేశంలో పెద్దఎత్తున నిరసనలు ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను విచారణకు నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలుకొని దిగువస్థాయి వరకు ఆరోగ్య ఔషధ విభాగాల్లోని లొసుగులను, వైఫల్యాలను అన్నింటిని ఎత్తిచూపుతూ లెంటిన్ తన నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. ఆ నివేదికలో చేసిన ప్రతిపాదనలను, సిఫార్సులను ప్రభుత్వం పట్టించుకోలేదనే చెప్పొచ్చు. వాస్తవంగా చూస్తే మందుల ఉత్పత్తుల్లో, చికిత్సలో భారతదేశం ప్రపంచంలోనే గుర్తింపు తెచ్చుకున్నదనే చెప్పొచ్చు. కానీ అదే సమయంలో ఈ నకిలీ, నాసిరకం మందుల ఉత్పత్తులు చేయడమేకాక విదేశాలకు ఎగుమతులు చేస్తుండడంతో దేశప్రతిష్టకు కూడా దెబ్బతగులుతున్నది. ఇటీవల తమిళనాడుకు చెందిన ఫార్మసీకంపెనీ ఒకటి ఎగుమతి చేసిన కంటిచుక్కల మందు కల్తీయో, లేక నాసిరకమో కావడంతో ఆ మందును కళ్లల్లో వేసుకున్నవారిలో ఒకరు మరణించగా, మరో యాభై నాలుగు మందికి కంటి సమస్యలు వచ్చి అందులో కొందరికి చూపుపోయింది. దీంతో అమెరికా ఆ మందును మార్కెట్ నుంచి ఉపసంహరించింది. గతయేడాది ఉజ్బికిస్థాన్, గాంబియా దేశాల్లో భారతీయ కంపెనీలు విక్రయించిన దగ్గుమందుల కారణంగా ఉజ్బికిస్థాన్‌లో పంతొమ్మిది మంది, గాంబియాలో అరవైతొమ్మిది మంది చిన్నారులు మరణించారు. మృతుల్లో గాంబియా ఆరోగ్య శాఖామంత్రి సమీప బంధువులు కూడా ఉండడంతో చర్చకు దారితీసి చర్యలకు శ్రీకారం చుట్టారు. హర్యానాకు చెందిన ఒక ఫార్మాసుటికల్‌సంస్థ గాంబియాకు దగ్గు మందు ఎగుమతి చేయగా ఢిల్లీ సమీపంలో ఉన్న మరొక బయోటెక్ కంపెనీ ఉజ్బికిస్థాన్‌లో అమ్ముకున్నది. ఈ రెండు మందుల్లో డైఇథలిన్ గ్లైకాల్, ఇథలిన్ గ్లైకాల్‌తో కలుషితమైనట్లు ఆ దేశాల పరిశోధనల్లో వెల్లడయింది. ఈకేసుకు సంబంధించి ఆ కంపెనీలకు చెందిన ముగ్గురు అధికారులను పోలీసులు అరెస్టు కూడాచేశారు. గాంబియాకు దగ్గుమందు సరఫరాచేసిన ఫార్మసీకంపెనీ ఉత్పత్తులను నిలిపివేయాలని ఆదేశించారు. ఆఫ్రికా దేశాలకు ఎగుమతి అవుతున్న జనరిక్ మందుల్లో సగానికిపైగా భారత్ నుంచే ఎగుమతి అవుతున్నాయి. ఆఫ్రికా మార్కెట్లో భారతీయ ఔషధాల నాణ్యత రానురాను ప్రశ్నార్థకం కావడంతో పరిశ్రమకు రాబోయేరోజుల్లో దెబ్బతగిలే అవకాశం ఉన్నట్లు ఆరోగ్యరంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆఫ్రికాలోనే కాదు అమెరికాలోనూ భారతీయ మందులను పదేపదే మార్కెట్ నుంచి ఉపసంహరిస్తున్నారు. పలు చర్మవ్యాధుల నియంత్రణకు వాడే ఆయింట్‌మెంట్‌ను అమెరికా ఇటీవల ఉపసంహరించింది. మధ్యప్రదేశ్‌లో తయారవుతున్న ఈ మందులు అంత ప్రభావవంతమైనవి కావని, అమెరికా ఆహార ఔషధ నియంత్రణ సంస్థ నిర్ధారించింది. క్షయ చికిత్సకు వాడే రిఫాంపిన్ మందులో మలినాలున్నాయంటూ మొన్న జనవరిలో పదహారువేలకు పైగా సీసాలను వెనక్కి తీసుకోవాల్సినపరిస్థితి ఏర్పడింది. చివరకు మధుమేహం నియంత్రణకు వినియోగించే మందుల్లో నకిలీవి ఉన్నాయని బయటపడడంతో ఆ కంపెనీ అంగీకరించి యాభైకోట్లడాలర్లు నష్టపరిహారం చెల్లించేందుకు అమెరికా న్యాయశాఖతో ఒప్పందం కుదుర్చుకున్నది. ఇటీవల కాలంలో దేశంలో అనేక ప్రాంతాల్లో నకిలీ, నాసిరకం మందులు భారీఎత్తున పట్టుబడుతున్నాయి. కేసులు పెడుతున్నారు. అయినా ఈ వ్యాపారం ఆగడం లేదు. నకిలీ మందులవల్ల కలిగే దుష్ప్రభావాల గురించి జబ్బు తగ్గకపోగా వైద్యుల వైఫల్యమా? ఉపయోగించిన మందులు కారణమా? అర్థంకాక రోగులు మళ్లీ పరీక్షల మీదపరీక్షలు చేయించుకుంటూ ఇతర మందులతో ప్రయోగాలు చేస్తున్నారు. దానివల్ల ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కుప్పకూలిపోతున్నారు. అసలు వైద్యఆరోగ్య విషయంలో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ముందుచూపు లేకపోవడంతో ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ప్రజలఆరోగ్యం, ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ నకిలీ, నాసిరకం మందుల వ్యాపారంపై ఉక్కుపాదం మోపాల్సిన సమయమిది.

పుస్తక పఠనానికి మించిన చౌకైన వినోదం, కలకాలం నిలిచే ఆనందం మరొకటి లేదు.



రవీంద్రనాథ్ ఠాగూర్

ఒకరిని పొగడటానికి ముందు ఆ పొగడ్తకు అతను అర్హుడో కాదో తెలుసుకోవాలి.



శామ్యూల్ జాన్సన్

## ప్రజావాక్కు

### కట్టిన పన్నులు తిరిగిస్తారా?

పథకాల డబ్బులు తిరిగిస్తే రోడ్లు బాగు చేస్తామని చింతలపూడి శాసనసభ్యులు ఎలీజా గారు తేల్చి చెప్పారు. మరి రాష్ట్ర ప్రజలందరూ కడుతున్న పన్నులుమాటేమిటి? పథకాలు ఇస్తున్నది కొంత మందికే కదా? గత ప్రభుత్వంలో కూడా సంక్షేమ పథకాలు అమలు జరిగాయి. అప్పుడు రోడ్ల పరిస్థితి ఇంత దయనీయంగా లేదు. అధికార పార్టీ నేతలు దురహంకారంతో తమ చేతకాని తనాన్ని బయట పెట్టుకుంటున్నారు. ప్రజలు ఓట్లు వేస్తే అధికారంలోకి వచ్చారు. ప్రజలు పన్నులు కడుతుంటే పథకాలు అమలు చేయగలుగుతున్నారు. వారి భాషలో చెప్పాలంటే ఎవడబ్బ సొమ్ము ఇస్తున్నారు అని ప్రజలు ప్రశ్నిస్తే మొహం ఎక్కడ పెట్టుకుంటారు.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### మంత్రి తీరు బాధ్యతారాహిత్యం!

ఎండిపోతున్న పంటలకు నీరు అడిగితే రాష్ట్ర జలవనరుల శాఖమంత్రి అంబటి రాంబాబు రైతులను పంటలు వేసుకోమని చెప్పలేదని చెప్పడం పూర్తిగా బాధ్యతారాహిత్యం. రైతులు పంటలు వేసే తరుణంలో జలాశయాల్లో పూర్తిస్థాయిలో నీటి మట్టాలు ఉన్నాయి. నీరంతా విద్యుత్ ఉత్పత్తికి వినియోగించి రైతుల నోట్లో మట్టి కొట్టారు. పోనీ రైతులను పంటలు వేసుకోవద్దని చెప్పారా? గత ప్రభుత్వం ఇలాంటి సమస్య వచ్చిన సందర్భంలో పక్క రాష్ట్రం వారిని ఒప్పించి నీటిని అందించిన సందర్భాలు ఉన్నాయి. చేతగాని వారి మాటలతో రైతులను మరింత క్షోభకు గురి చేయడం ఈ పాలకులకే చెల్లింది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ఇతిహాసాలను పాఠ్యాంశాల్లో చేర్చాలి

ఇటీవల కాలంలో మనదేశంలో ప్రజల్లో పాపభీతి, దైవభక్తి లేకుండా తిరుగుతున్నారు. ప్రజల్లో నేరశాతం పెరగడానికి ఇదొక కారణం. మన ప్రాచీన భారతావని కర్మసిద్ధాంతముతో ముడి వేసుకున్నది. పురాణాలు, ఇతిహాసాలు మనదేశ ఔన్నత్యాన్ని పెంపొందింప చేస్తున్నాయి. మన పౌరులకు బాల్యం నుంచే ఉన్నత విలువలు నేర్పవలసిన అవసరం ప్రభుత్వాలకు ఉంది. మన తెలుగు పాఠ్యాంశాలలో మహాభారత, రామాయణ గాథలకు సంబంధించిన పాఠ్యాంశాలను చేర్చాలి. అలాగే యోగి వేమన నీతి పద్యాలను విధిగా బోధించాలి. యువతను సన్మార్గంలో ప్రయాణింపచేసిన్పుడే మనదేశం అభివృద్ధి చెందుతుంది. కావున పాలకులు వీలైనంత వరకు పాఠ్యాంశాల్లో మార్పులు తీసుకువచ్చేలా చర్యలు చేపట్టి అమలు చేయాలి.

-సరికొండ రవిప్రకాశ్ రాజు, సూర్యాపేట జిల్లా



### మొదటికే మోసం!

లోకేష్ వ్యాఖ్యలపై అధికార వైకాపాకుచెందిన సోషల్ మీడియా కార్యకర్తలు మార్ఫింగ్ చేసిన వీడియోలు ప్రచారం చేస్తున్నారు. దీంతో అప్రమత్తమైన తెలుగుదేశం పార్టీ వారు అసలు వీడియోని ప్రసార మాధ్యమాల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ వైకాపా దుష్ప్రచారాన్ని తిప్పి కొడుతున్నారు. లోకేష్, జగన్మోహన్‌రెడ్డి దళితులకు చేసింది ఏమీ లేదని అంటే వైకాపా వాళ్ళు లోకేష్ దళితులను కించపరిచినట్లు మార్ఫింగ్ చేసి ప్రచారం చేయడం దుర్మార్గం. గతంలో ఇలాంటి తప్పుడు ప్రచారాలతో లబ్ధిపొందారు. కానీ ఇప్పుడు బెడిసి కొడుతుంది. ఇప్పుడు వైకాపా వాళ్ల నిజం చెప్పినా జనం నమ్మే పరిస్థితి లేదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### దళితులు సమిధలు!

రాష్ట్రంలో గత ఎన్నికల్లో దళితులంతా ఏకపక్షంగా వైకాపాకి ఓట్లువేసి వైకాపా అధికారంలోకి రావడానికి ఎంతగానో తోడ్పడ్డారు. మరి వారికి ఒనగూరిన ప్రయోజనాలు ఏమీ లేకపోగా పలు విధాలవివక్షకు గురవుతున్నారు. మాస్క్ అడిగిన పాపానికి సుధాకరరావు ఉదంతం నుంచి కోడికత్తి శీను వరకు పాలకుల దుర్మార్గం బయటపడింది. అభిమానంతో కోడికత్తి డ్రామా ఆడితే బెయిల్ లభ్యంకాక నాలుగు సంవత్సరాలుగా జైల్లో మగ్గటం చూస్తున్నాం. ఇంకా ఆకేసును సాగదీయాలని కుయుక్తులు దేనికో సామాన్యులకు అర్థంకాదు. మరోవైపు ఓ దళిత డ్రైవరును హత్య చేసి డోర్ డెలివరీ చేసిన అధికార పార్టీ నాయకునికి బెయిల్ లభ్యమవటం, భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలకడం చూశాం. వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో కూడా నిందితులు చట్టానికి దొరక్కుండా ఆడిన విన్యాసాలు చివరకు న్యాయస్థానం ఒత్తిడితో సిబిఐ దర్యాప్తు వేగవంతం చేసి అరెస్ట్‌చేస్తే మరల అరెస్ట్‌కు వ్యతిరేకంగా ర్యాలీలు నిర్వహిస్తున్నారు. అసలు సిబిఐ దర్యాప్తుకుఅడుగడుగునా ఆటంకాలు కల్పించారు. ఏమి ఆశించి ఓట్లు వేశారు దళితులంతా ఓసారి సమీక్షించుకోవాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేయాలి

వేసవి రద్దీ దృష్ట్యా ప్రధాన నగరాల మధ్య ప్రత్యేక రైళ్లు తిరిగే విధంగా ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరం ఉంది. కానీ ఇవి కేవలం వారం రోజులముందు మాత్రమే రైల్వే అధికారులు ప్రకటిస్తున్న కారణంగా కొంత మందికి మాత్రమే తెలియడం వలన బెర్తులు పూర్తిగా నిండకుండానే ప్రయాణిస్తున్నాయి. కావున సంబంధిత అధికారులు నెల రోజుల ముందే ప్రత్యేక రైళ్ల వివరాలు ప్రకటించాలి.

-డి.జె.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉపాధ్యాయులు నూతన నైపుణ్యాలను ఒడిసిపట్టాలి!

**ఉపాధ్యాయులు తమ వృత్తి నిర్వహణలో వారికున్న జ్ఞానాన్ని, వారి బోధనా నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరచుకోవడం అనేది ప్రధానమైనది. ఉపాధ్యాయుల వృత్తినైపుణ్య ప్రతిభలు విద్యార్థులకు మెరుగైన బోధనను అందించడానికి, వారు లేవనెత్తు ప్రశ్నలకు, సబ్జెక్టుపరమైన సందేహాలను చాలా సులభంగా నివృత్తి చేయడానికి టీచర్ ప్రొఫెషనల్ డెవలప్మెంట్ అనే అంశం ఒక ప్రధాన భూమిక వహిస్తుంది. ఉపాధ్యాయుడు ఎల్లప్పుడూ నిరంతర విద్యార్థిగా కొంగ్రొత్త విషయాలను నేర్చుకోవడం, అధ్యయనం చేయడం, అవగాహన చేసుకోవడం, తద్వారా విద్యార్థి మేధో సంపత్తికి తోడ్పడు పదునైన విజ్ఞానాన్ని జోడించడం ఈ నూతన విద్యావిధాన ప్రధానాంశం.**

మల్లాడి శ్రీనగేష్

విద్యార్థులు 21వ శతాబ్దాన్ని అనుకరించేలా అవసరమైన సామర్థ్యాలను తదనుగుణమైన నైపుణ్యాలను పొందడానికి పాఠశాలలు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ శిక్షణ నిర్వహించే గురువుల నైపుణ్యాలు తప్పక పెరగాలని, మారుతున్న కాలం, విద్యార్థుల అవసరాలు, ప్రపంచీకరణతో ఎదురొడ్డి పోరాడాల్సిన విద్యానైపుణ్యాల అవశ్యకతను గుర్తెరిగి ఉపాధ్యాయులు తమ బోధనా పటిమను పెంచుకోవాలన్నదేనూతన విద్యావిధానం ప్రధాన భూమిక. నూతన విద్యావిధానం ఉపాధ్యాయులను విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాల సాధనలో ప్రధాన కర్తగా అభివర్ణించింది. వారి వృత్తి విద్యానైపుణ్యాలను మెరుగుపరచి నిరంతర వృత్తి విద్యానైపుణ్యాల మెరుగుదల కోసం ప్రత్యేక సిపిడి (కంటిన్యూస్ ప్రొఫెషనల్ డెవలప్మెంట్) అనగా నిరంతరం వృత్తి విద్యా శిక్షణల ద్వారా ఉపాధ్యాయులను ఒక పరిపూర్ణ నైపుణ్య వేత్తలుగా తయారుచేసి విద్యావ్యవస్థలో ఒక సమూలమైన సంస్కరణలు తీసుకురావడానికి 21వ శతాబ్దపు నైపుణ్యాలతో నాణ్యమైన విద్యా ఫలాలను అందరికీ అందించాలని నూతన విద్యావిధాన రూపకర్తలు, ప్రభుత్వం భావించి ఈ విధాన అమలుకు వడివడిగా అడుగులు వేస్తోంది. ఈ ప్రక్రియలో ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలను మెరుగుపరచడానికి ప్రతి సంవత్సరం 50 గంటల నిడివి గల నిరంతర వృత్తి విద్యా అభివృద్ధికి ఒక ప్రణాళిక ద్వారా ఎన్.సి.ఆర్.టి ద్వారా ప్రత్యేక శిక్షణలు అందించడానికి విద్యా విధానంలో వెలుసుబాటు కల్పించింది. ఈ విధానం ద్వారా ఉపాధ్యాయుల్లో ఒక నూతన ఉత్సాహాన్ని నింపడానికి, అభ్యసనఅనేది నిరంతర ప్రక్రిగా అందరిలోనూ చొచ్చుకునేలా చేయడం కూడా సిపిడి ప్రధాన ఉద్దేశ్యం. 21వ శతాబ్దపు నైపుణ్యాలలో ప్రధానంగా వినూత్న బోధనా పద్ధతులు, కృత్యాధార బోధన, కళల ద్వారా, ఆటలు పాటలు, కథలు వల్లించడం వంటి వివిధ ప్రక్రియలను బోధనలో జోడించి విద్యార్థుల అవసరాలను, ఆసక్తిని స్థానికతను, ప్రాంతీయంగా ఉన్న సాంఘిక విషయాలను జోడించి బోధనా ప్రక్రియలుండాలని నూతన విద్యావిధానం నొక్కి వక్కాణించింది. అంతేగాక ఈ రంగాల ద్వారా విద్యాబోధన జరగడానికి ఉపాధ్యాయులకు తగిన శిక్షణ, ఉపాధ్యాయులు అవసరాలను, ఆసక్తిని పరిశీలించి శిక్షణా కార్యక్రమాలు రూపొందించబడేలా విధాన కల్పన జరిగింది. ఈ దిశగా ఎన్.సి.ఆర్.టి ఒక ప్రత్యేక మార్గదర్శకాన్ని తయారు చేసి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాలు ఈ మార్గదర్శకాల ద్వారా ఉపాధ్యాయులందరికీ బ్లెండెడ్ పద్ధతిలో అనగా ప్రత్యక్ష, ఆన్‌లైన్ పద్ధతుల ద్వారా నిరంతర శిక్షణా తరగతులను నిర్వహించి విద్యావ్యవస్థకు ఆయువుపట్టు అయిన ఉపాధ్యాయులను అత్యంత శక్తివంతంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం తలపెట్టింది. ఈ ప్రక్రియలో ప్రధానోపాధ్యాయుల, సబ్జెక్టు సంబంధిత ఉపాధ్యాయులు అందరికీ ప్రత్యేక శిక్షణ తప్పనిసరి గనుక ప్రస్తుతం పిల్లలు ఎదుర్కొంటున్న అభ్యసనా సామర్థ్యలోపాలను సరిదిద్దడం రాబోవు విద్యాసంవత్సరానికి మరిన్ని వ్యూహాలతో ముందుకు సాగడానికి ఉపాధ్యాయులకు ఓ సువర్ణావకాశమని చెప్పొచ్చు. ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయుల ప్రొఫెషనల్ డెవలప్మెంట్ అనగా ఉపాధ్యాయులు తమ వృత్తి నిర్వహణలో వారికున్న జ్ఞానాన్ని, వారి బోధనా నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరచుకోవడం అనేది ప్రధానమైనది. ఉపాధ్యాయుల వృత్తినైపుణ్య ప్రతిభలు విద్యార్థులకు మెరుగైన బోధనను అందించడానికి, వారు లేవనెత్తు ప్రశ్నలకు, సబ్జెక్టుపరమైన సందేహాలను చాలా సులభంగా నివృత్తి చేయడానికి టీచర్ ప్రొఫెషనల్ డెవలప్మెంట్ అనే అంశంఒక ప్రధాన భూమిక వహిస్తుంది.



ఉపాధ్యాయుడు ఎల్లప్పుడూ నిరంతర విద్యార్థిగా కొంగ్రొత్త విషయాలను నేర్చుకోవడం, అధ్యయనం చేయడం, అవగాహన చేసుకోవడం, తద్వారా విద్యార్థి మేధో సంపత్తికి తోడ్పడు పదునైన విజ్ఞానాన్ని జోడించడం ఈ నూతన విద్యావిధాన ప్రధానాంశం. అందుకే ఒకఅంశం ఉపాధ్యాయుల గురించి ఎప్పుడూ చాలామంది ప్రస్తావిస్తారు. 'నేను బోధించను నా విద్యార్థులను ఆలోచింపచేస్తాను' అని ఉపాధ్యాయుల తమ బోధనాప్రక్రియలతో నిరూపించేలా ప్రయత్నించాలనేది ప్రధాన నినాదం. ఉపాధ్యాయ వృత్తి ఒక నోబెల్ వృత్తియని అందరికీ తెలుసు. ఎందుకనగా ఉపాధ్యాయులే సమాజ నిర్మాణానికి పునాదులు వేస్తారు. నవసమాజ నిర్మాణానికి కావలసిన ప్రతిభాపాటవాలు కలిగిన భావితరాలను నిర్మించే విద్యార్థులను ఒక ఉపాధ్యాయుడే తయారు చేయగలరు. అందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమకుతాము తమ వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఒక ప్రణాళిక ప్రకారం తమ బాధ్యతలను తాము నిర్వహిస్తూనే ప్రొఫెషనల్‌గా ఎదగడానికినిర్విరామకృషి చేయాలి. తద్వారా తాను ఎదుగుతూ తమ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి వారు సాధించే విజయాలతో పొంగిపోవడం ఉత్తమ ఉపాధ్యాయుని సహజతత్వమని అందరికీ విదితమే. ఉపాధ్యాయులు తమ వృత్తిలో పరిణతి సాధించాలంటే ప్రధానంగా విద్యార్థుల నేపథ్యాలను గ్రహించి ఆయా విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పెంపొందించడానికి సరిపడు బోధనా పద్ధతులను సమీకరించుకోవడం తప్పనిసరి. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తాను ఉద్యోగ బాధ్యతలను నిర్వహించే ప్రాంతంలో అందరితో మంచి సత్సంబంధాలను ఏర్పరచుకొని విద్యార్థుల కుటుంబ నేపథ్యాలను అవగాహన చేసుకోవాలి. తద్వారా తాను పనిచేయు ప్రాంత సాంఘిక పరిస్థితులను పూర్తిఅవగతం చేసుకో వడం, విద్యార్థుల నేపథ్యాలకనుగుణంగా తన బోధనా వ్యూహాలు రచించి అమలుచేయడానికి వెసులుబాటు కలుగుతుంది. ఎందుకనగా పాఠశాల యాజమాన్యం పాఠశాల నిర్వహణలో బహుళ పాత్రలను కనబరచి పనిచేయాల్సి ఉంటుంది. అనగా పాఠశాల నాణ్యమైన, సమ్మిళిత విద్యాలక్ష్యంతో ఉపాధ్యాయుడు తనబాధ్యతలను నిబద్ధతతో ఆయా పాత్రలను ఒకదానికొకటి పరస్పరం అనుసంధానం చేసుకుంటూ పనిచేయాల్సిన సందర్భాలెన్నో గోచరిస్తాయి. అంతేకాక పాఠశాల ప్రాంత ప్రజలతో, తల్లిదండ్రులతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి చేయాల్సిన అవశ్యకత చాలాఉన్నది. అనగా అక్కడఉన్న సంస్కృతి, అలవాట్లు, భాష, ఆచారాలు, వారి సాంఘిక, ఆర్థిక నేపథ్యాలను అవగాహనతో తన అనుభవాలను పోల్చుకుంటూ ఆ ప్రాంత ప్రజలతో, తల్లిదండ్రులతో మమేకమై వృత్తినిర్వహించాల్సి ఉంటుంది. పాఠశాల అనేది సామాజికతను నేర్పించే ఒకసంస్థగా విద్యార్థులకు పాఠ్యపుస్తక విషయాలే కాకుండా స్థానికతను నేర్పించే నేపథ్యంతో పాఠశాలఉపాధ్యాయుడు తోటివిద్యార్థులతో స్నేహపూర్వక వాతావరణంలో అభ్యసనను నిర్వహిస్తూ తమ పాఠశాలను ఓ స్థానిక సంస్కృతీ సారస్వత కేంద్రంగా రూపొందించడం ఓప్రధాన లక్ష్యమని చెప్పవచ్చు. ఈ దిశగా ఉపాధ్యాయులు తమవంతు కృషితో అనేక పాఠశాలలను మెరుగుపరచడమే కాదు కరోనా లాంటి కష్ట సమయాల్లో కూడా తమ విద్యార్థుల భవిష్యత్తు కోసం తమ ప్రాణాలు సైతం అడ్డుపెట్టి ఇంటింటికి తిరిగి విద్యార్థులకు చదువు ఆటంకం లేకుండా కృషిచేసిన గురువులెందరినో మనం ప్రత్యక్షంగా చూశాం, విన్నాం. ఈ దిశగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అనే వ్యత్యాసంలేకుండా విద్యార్థులపట్ల ఎటువంటి వివక్ష లేకుండా విద్యార్థుల నేపథ్యాలను బట్టికొత్త నైపుణ్యాలను అలవరుచుకుంటూ విద్యార్థుల ప్రతిభాపాటవాలను, అభ్యసనాల సామర్థ్యాలను పెంపొందించడమేకాకుండా ఒక ఉత్తమ పౌరుడిగా ప్రతి విద్యార్థిని చక్కదిద్దడం నూతన విద్యావిధాన లక్ష్యంగా మనం వింటూనే ఉన్నాం. దీనికి ఉపాధ్యాయుడు తనవంతు ప్రయత్నాన్ని నిరంతర ప్రక్రియగా గుర్తించి తగినకృషి చేపట్టడం వలన నూతన విద్యా లక్ష్యాలు ఉపాధ్యాయుల నిరంతర వృత్తి నైపుణ్యాల ప్రణాళికలకు ఒకకొత్త ఊపిరి పోసినట్టవుతుంది. బాలలకు 21వ శతాబ్దపు నైపుణ్యాలనుఅందించడంలో కృతకృత్యులు కావడానికిఈ ప్రక్రియలు ఓచక్కని తార్కాణమై ఎందరికో స్ఫూర్తిదాయకమవుతుంది.●

# జలవనరులే ఆహార ఉత్పత్తి కేంద్రాలు!

బి.మధుసూదన్‌రెడ్డి

ప్రకృతికి సవినయ ప్రణతులు. ప్రకృతి ప్రసాదించిన సహజ వనరులతోనే ప్రాణికోటి మనుగడ సుసాధ్యం అయింది. ఏమీ ఆడగకుండా అన్నీ అందుబాటులో ఉంచింది భూమాత. గాలి, నేల, నీరు అనే మూడు అత్యుత్తమ వనరులను దేవతలుగా పూజించే సంస్కృతి మనది. నేలతల్లి, వాయుదేవుడు, గంగామాతలను ఆరాధిస్తూ మానవ జీవితాలు సుసంపన్నం అవుతున్నాయి. నీరు ప్రాణాధారమయింది. నీటి నిల్వల్లో సాగరాలు, సరస్సులు, చెరువులు, ఆనకట్టలు, భూగర్భజలాలు, ఉపరితల జలాలు, మంచు కొండలు, గ్లేసియర్లు, లాంటివి ప్రముఖంగా వస్తాయి. ఉపరితల జలనిధులు, భూగర్భజల సంపదలతోనే సకల జీవరాశులు మనుగడను సాగిస్తున్నాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. భూ ఉపరితల జలాలతో పాటు భూగర్భజల వనరులను కాపాడుకోవడానికి వేర్వేరు మార్గాలను అనుసరించాల్సి ఉంటుంది. ఉపరితల జల నిధులు పెరిగితే భూగర్భజలాలు సమృద్ధిగా లభిస్తాయనే విషయం మనకు తెలుసు. ఊరి చెరువు మత్తడి దునికితే ఆ ఊరి వ్యవసాయ బావుల్లో భూగర్భజలవనరులు పొంగిపొర్లుతూ గ్రామదేవత సస్యశ్యామలంగా హరిత తివాచీలను పరిచినట్లు ఆనందాల విందును చేస్తుంది. కానీ నానాటికీ తరిగిపోతున్న ఉపరితల జలరాసులను కళ్లారా చూస్తున్న మానవ సమాజం తగుముందు జాగ్రత్తలను తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. పారిశుద్ధ్య వ్యవస్థలు, పరిశ్రమలు, వ్యవసాయం, పర్యావరణ వ్యవస్థలు, వాతావరణ మార్పులకు భూగర్భ ఉపరితల జలాలు ఆధారమని తెలుసుకోవాలి. భూగర్భజలనిధులు తరిగిన కొలదీ నీటి కొరత, నీటి నాణ్యతకు తూట్లుపడటం జరుగుతున్నది. మే 2022లో నిర్వహించిన 'గ్రౌండ్ వాటర్ కీ టు ది సస్టేనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్' అనబడే అంతర్జాతీయ సదస్సుతోపాటు 08 డిసెంబరు 2022న జరిగిన 'యూయన్-వాటర్ సమ్మిట్ ఆన్ గ్రౌండ్ వాటర్'తోపాటు మార్చి 23-24లో నిర్వహించిన యూయన్ వాటర్ కాన్ఫరెన్స్ 2023 నేపథ్యంలో భూగర్భజల అంశానికి మరోసారి ప్రాధాన్యం సంతరించుకున్నది. ప్రపంచ దేశాల్లో భూగర్భజలాల మీద ఇండియా అత్యధికంగా ఆధారపడి ఉన్నది. 2017లో 248.69 బిలియన్ క్యూబిక్ మీటర్ల నీరు అందుబాటులో ఉండగా, ఇండియాలో వాడబడే భూగర్భ నీటి



నిధుల్లో 89శాతం వ్యవసాయ రంగానికి, 9శాతం గృహ అవసరాలకు, రెండు శాతం పారిశ్రామిక అవసరాలకు వాడుతున్నాం. సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు అంచనాల ప్రకారం వార్షికంగా అందుబాటులోఉండే భూగర్భజలాల్లో 70శాతం వరకు మాత్రమే వాడుకోవచ్చని నిర్ణయించారు. భారతదేశం 2004లో 58శాతం, 2017లో 63 శాతం వరకు భూగర్భజలాలను వినియోగించడం గమనించారు. దేశంలోని పంజాబ్, రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ, చండీఘర్, హిమాచల్, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాలుదాదాపు 70శాతం వరకు వాడడం జరిగింది. భారతంలోని 22 రాష్ట్రాలు యూటీల్లోని 534 జిల్లాల్లోని 202 జిల్లాలు దాదాపు 71నుంచి 385 శాతం వరకు వినియోగించుకోవడం మరింత భయానికి కారణమవుతున్నది. 2030నాటికి దేశంలోని అన్ని జిల్లాలు 70 శాతంవరకు మాత్రమే వాడుకునేలా చర్యలు తీసుకోవడం ప్రారంభమైంది. భూగర్భజలాలను అధికంగా తోడినప్పుడు జలంలో ప్రమాదకర ఫ్లోరైడ్, ఐరన్, లవణ ధర్మం, నైట్రేట్స్, ఆర్సెనిక్ పరిమాణాలు పెరిగి ప్రజారోగ్యం సంక్షోభంలో పడవచ్చని హెచ్చరిస్తున్నారు. 2006లోనే 109 జిల్లాల్లో నైట్రేట్ సమస్యలను ఎదుర్కోగా నేడు 335 జిల్లాల నీటి నాణ్యతలు ప్రమాదపు అంచున నిలబడడం గమనించారు. ప్రస్తుత సెంట్రల్ వాటర్ కమిషన్‌తోపాటు సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డులను ఏకంచేస్తూ భూగర్భ, ఉపరితల జలాల నియంత్రణకు నడుం బిగించాలని 2016లోనే మిహిర్ షా కమిటీ సిఫార్సు చేయడం కూడా గుర్తు చేసుకోవాలి. స్థానిక వనరులను దృష్టిలో ఉంచుకొని వర్షం నీరు, ఉపరితల జలం, నేలలో నీరు (సాయిల్ వాటర్), భూగర్భజల లభ్యతలను పరిగణనలోకి తీసుకొని అవసరప్రణాళికలు రూపొందించాల్సి ఉంటుంది. భూగర్భజలాలతో ఉపరితల జలాలను అనుసంధానం చేయడానికి ప్రాంతాల వారీగా చొరవ తీసుకోవాలి. ఉపరితల, భూగర్భజలాల లభ్యతల ఆధారంగానే వ్యవసాయ పంటలను, పంటల సాంద్రతలను నిర్ణయించుకోవాలి. నేడు పలు రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత కరెంట్ అందుబాటులో ఉంచడంతో రైతులు విచక్షణారహితంగా వేయి మీటర్లలోతు వరకు బోర్లను వేసి భూగర్భజలాలను పాతాళంలోంచి పైకి లాగడంతో భవిష్యత్తుతరాలు ప్రమాదంలో పడనున్నాయని గమనించాలి. భూగర్భజలాలతో నీటిఎద్దడి, శుష్క భూములు, పాక్షిక శుష్క ప్రాంతాల అవసరాలు తీరడానికి ప్రభుత్వ చట్టాలకు మరింత పదును పెట్టాల్సిన అగత్యం ఏర్పడుతున్నది. భూగర్భ జలాల లభ్యతతో సామాజిక, పర్యావరణ సవాళ్లు ముడిపడి ఉన్నాయి. ప్రభుత్వాలు సాంకేతిక, ఆర్థిక, న్యాయపరమైన, పాలన పరమైన మధ్యవర్తిత్వాలు సకాలంలో జరిగితేరాబోయే తరాలకు నీటిలభ్యత సమస్యలు ఉండవని గమనించాలి. జలంతో జీవనం, జీవనంతోనేఆరోగ్యం సిద్ధిస్తాయని ఆశిద్దాం. భూగర్భ, ఉపరితల జల వనరులను అమూల్యజాతి సంపదగాగుర్తించి కాపాడుకోవాలి.●

# ప్రపంచ ఆరోగ్యసంస్థ ముందు ఎన్నో సవాళ్లు!

కనుమ ఎల్లారెడ్డి

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) 1948 ఏప్రిల్ ఏడున ప్రారంభమైనది. వివిధ దేశాలలో ప్రజలకు ఆరోగ్యమే లక్ష్యంగా, అంటువ్యాధుల నిరోధానికి, ప్రపంచ దేశాల మధ్య సమన్వయం, సహకారం పెంపొందించడం దాని లక్ష్యం, ఆశయంగా ఏర్పడింది. దీని ప్రధాన కార్యాలయం జెనీవాలో ఉంది. ప్రపంచ ఆరోగ్యసంస్థ ఏర్పడి దాదాపు 75 సంవత్సరాలు అవుతోంది. ఇటీవలే 75వ వార్షికోత్సవం కూడా జరుపుకుంది. కేవలం వార్షికోత్సవం జరుపుకోవడమే కాదు ఆ దిశలో ఎన్నో చర్యలుచేపట్టి ప్రజలకు ఆరోగ్యం అందించింది. ముఖ్యంగా అంతుపట్టని వ్యాధుల నుంచి ప్రజలను కాపాడటం, వాటి నుంచి ప్రజలను బయట పడవేయడం, వ్యాధుల నుంచి ప్రజలకు అవగాహన కల్పించడం ప్రపంచ ఆరోగ్య సంస్థ సాధించిన పురోగతి. ఇవే కాకుండా అనేక వ్యాధుల నిర్మూలనకు తీవ్రమైన కృషి సల్పింది. దానితో ముఖ్యంగా 99 శాతం పోలీయో నిర్మూలన, స్మాల్ ఫాక్స్ నిరోధం వీటి మహమ్మారి నుంచి బయట పడి సంపూర్ణ ఆరోగ్యం సాధించడం గొప్ప సంగతి. గర్భిణీస్త్రీలకు పౌష్టికాహారం అందించడం, ఇందులో భాగంగా ప్రసూతి మరణాలు తగ్గించడం ముఖ్య పరిణామం. ప్రతి గర్భిణీ స్త్రీకి బలవర్ధకమైన ఆహారం అందించడం ముఖ్య లక్ష్యంగా పెట్టుకుంది. గత మూడు సంవత్సరాల నుంచి ప్రపంచ ప్రజలను పీడించిన కొవిడ్, దానిని అంతం చేయడానికి ప్రపంచ ఆరోగ్యసంస్థ కొవిడ్ వ్యాక్సిన్ విశ్వంలోని అన్ని దేశాలకు వ్యాక్సిన్ అందించి సహకరించింది. ప్రజల ప్రాణాలు కాపాడింది. కొవిడ్‌తో ప్రజలు భయాందోళనలు పడుతున్న దృష్ట్యా అపోహలు, భయాలు తొలగించి ప్రపంచ ఆరోగ్యసంస్థ దాని విశ్వసనీయతను చాటుకుంది. ఏదో మొక్కుబడిగా కాకుండా ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం కోసం తీవ్రమైన కృషి చేస్తోంది. ఆరోగ్య సేవలో అసమానతలు ఉండకూడదు. అందరికీ ఆరోగ్యం ఇవ్వడమే దీని ప్రధాన లక్ష్యం. ఆరోగ్యంలో అసమానతలు పాటిస్తే దానికి విలువ ఉండదు. సంస్థ పేరు దెబ్బతింటుంది. దానికి మనుగడ కూడా ఉండదు. మానవ వికాసానికి హాని కలిగించే వాటిని నిర్మూలన చేయడం, వాటి ఉత్పత్తులను నిషేధించడం, వాతావరణాన్ని కాపాడటం దీని ప్రథమ కర్తవ్యం. వాతావరణంలో వస్తున్న మార్పులు కూడా హాని కలిగించేవే. అధిక ఎండ వేడిమి నుంచి




ప్రజలను కాపాడుకోవాలి. కొన్ని దేశాల్లో తీవ్రమైన ఎండవేడిమి వల్ల ప్రజలకు ముప్పు వాటిల్లుతోంది. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ జిల్లాలో ఓ పెద్ద కొండశిల తీవ్రమైన వేడిమికి పెద్ద శబ్దంతో పగుళ్లు వచ్చింది. ఆ కొండ శిలనుంచి పొగ రావడం రాళ్లు చిన్నచిన్న తునకలుగా ఉండటం అక్కడి ప్రజలకు ఆందోళన, ఒకింత భయం కలిగించింది. ఇటువంటివి ఎందుకు సంభవిస్తున్నాయో తెలుసుకొని వాటి నుంచి ప్రజలకు రక్షణ కల్పించడం కూడా ప్రపంచ ఆరోగ్య సంస్థ బాధ్యత. వర్షాలు సకాలంలో కురవక, పశువులకు గ్రాసం లభించక సంక్షోభం ఏర్పడినప్పుడు కూడా తగిన చర్యలు తీసుకోవాలి. ఈ విషయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ ట్రెడోస్ అధనోమ్ ఫెబ్రె మెసెన్ మాట్లాడుతూ నేడు విశ్వంలో ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడానికి మేము ఎప్పుడూ ముందు ఉంటాం. అయితే కొన్ని సవాళ్లు ముందున్నాయి. ఇంకా పరిష్కారం కాని సమస్యలున్నాయి. దానికి తగిన కార్యాచరణ రూపొందించుకోవాలి. ఒక విధానంతో పనిచేస్తే ఇవన్నీ సరిదిద్దుకోవచ్చు ముఖ్యంగా ప్రపంచ ఆరోగ్య సంస్థలో ఆరోగ్య కార్యకర్తల కొరత తీవ్రంగాఉంది. అందునిమిత్తం ఆరోగ్యసిబ్బందిని పెంచుకోవడం, వారికి ఉత్తమ శిక్షణ ఇవ్వడం చేయాలి. 2030 నాటికి అంతర్జాతీయపరంగా ఆరోగ్య కార్యకర్తల కొరత అధిగమించాలి. అందరికీ నాణ్యమైన ఆరోగ్యం అందించడమే ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆశయం కావాలి అని ట్రెడోస్ పేర్కొన్నారు. పేద, వర్తమాన దేశాలలో నర్సుల కొరత వేధిస్తోంది. 2025 నాటికి ఈ నర్సులకు ప్రాథమిక అత్యవసర సంరక్షణపై ఒక అవగాహన ఉండాలి. అందుకు ఒక కార్యక్రమం ఏర్పాటు చేయాలి. ఆ దిశలోనే గ్లోబల్ ఎడ్యుకేషనల్ ప్రోగ్రామ్‌కు ప్రపంచ ఆరోగ్య సంస్థ శ్రీకారం చుట్టింది. ఇది నెరవేరితే విశ్వంలోని అన్ని దేశాల ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అనే ఆశయం నెరవేరినట్లు అవుతుంది. ఒక సంస్థ ఏర్పడి 75 ఏళ్లు పూర్తి అయిన దరిమిలా ఎంతవరకు ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించాం అని మననం చేసుకుంటే చేయవలసినది ఇంకా చాలా ఉందనిపిస్తోంది. కేవలం ప్రపంచ ప్రజల ఆరోగ్యం కోసమే ఈసంస్థ పాటుపడుతుంది. ఎన్ని వైరస్‌లు వచ్చి ప్రజలను ఇబ్బంది పెట్టినా సంస్థ అందించిన సహకారంతో చాలావరకు ప్రాణాంతకమైన వ్యాధుల నుంచి బయటపడి తన ఉనికిని కాపాడుకుంది. 75 ఏళ్ల ఈ ప్రస్థానంలో ఎన్నో విజయాలు వచ్చాయి. దానికి వివిధ దేశాధినేతల ప్రోత్సహం ఉంది. అదే స్ఫూర్తితోనే ప్రపంచ దేశాల ప్రజలకు ఎప్పుడు ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆరోగ్య దర్శిగా ఉంటుంది. ●

# గుంటూరు వార్త



సోమవారం జిల్లా విద్యా, వైద్య ఆరోగ్యశాఖ, మహిళాభివృద్ధి , శిశు సంక్షేమ శాఖలు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

### హాస్పిటల్స్‌కు విధించిన జరిమానా సొమ్ము
## రోగులకు అందజేత

**గుంటూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** కోవిడ్ రెండవ దశ తరుణంలో వివిధ హాస్పిటల్స్ లో వైద్యం కోసం చేరిన రోగుల నుంచి నిబంధనలు ఉల్లంఘించి అధిక మొత్తంలో వసూలు చేసిన హాస్పిటల్ యాజమాన్యానికి జరిమానా విధించిన సంగతి తెలిసిందే.. కాగా ఈ జరిమానా



సొమ్ము నుంచి పది మంది రోగులకు వారి హాస్పిటల్స్ యాజమాన్యం వసూలు చేసిన అధిక మొత్తం నగదును రూ.7,44,447 చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అందజేశారు. హాస్పిటల్ యాజమాన్యం నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. ఈ మేరకు డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్టు జిల్లా కోఆర్డినేటర్ జయరామకృష్ణ ప్రకటన జారీచేశారు.

### గడువులోగా 'స్పందన' ఫిర్యాదులకు
## పరిష్కారం: జెసి రాజకుమారి

గుంటూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త ప్రతినిధి: 'స్పందన' ద్వారా అందిన ఫిర్యాదులను నిర్ణీత సమయం లోగా పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక స్పందనకార్యక్రమంలోజిల్లా జెసి రాజకుమారి, జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.వెంకటశివరామిరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లలితా జిల్లాలో వివిధ



ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 156 అర్జీలను స్వీకరించారు. ఈసందర్భంగా జెసి మాట్లాడుతూ,ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా నాణ్యతగా పరిష్కరించి రీఓపెన్ కాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ యుగంధర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మోవిడి వాణి, సాయిశ్రీ, డిపిఒ కేశవరెడ్డి, సాంఘిక సంక్షేమశాఖ డీడీ మధుసూదనరావు, డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రావణ్‌బాబు, ఆర్అండ్‌బి పర్యవేక్షణ ఇంజనీర్ నిర్మల, డిఎస్ఓ పద్మశ్రీ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తికే ఆదర్శం సర్వేపల్లి రాధాకృష్ణన్

గుంటూరు కలెక్టరేట్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : ఉపాధ్యాయ వృత్తికే ఆదర్శంగా నిలిచిన మహనీయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని గుంటూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ అన్నారు. సోమవారం జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యాలయంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విలేఖరులతో చైర్మన్ బత్తుల దేవానంద్ మాట్లాడుతూ భారతీయ తాత్వికచింతనలో పాశ్చాత్య తత్వాని ్న ప్రవేశపెట్టారని ప్రతీతి అన్నారు. రచయిత ఉప్పల గోపాలరావు పుస్తకాలు ఒక సామాజిక స్పృహ గత కార్యకర్త ఆలోచనలు, అభిప్రాయాల కార్యక్రమాలు, నా మాటల మూట అనే రెండు పుస్తకాలను ప్రభాకరరావు జిల్లా కేంద్ర గ్రంధాలయానికి బహుమతిగా ఇచ్చియున్నారు. సీనియర్ సహాయకులు ఎం.సీతారామయ్య, లైబ్రేరియన్లు కె.చిన్నపరెడ్డి, ఎన్.నాగిరెడ్డి, టైపిస్టు కె.శ్రీనివాస రావు, జి.రాజేష్, జూనియర్ అసిస్టెంట్ జి.శ్రీనివాసులు, ఎం.సంజయ్, కె.పూర్ణచంద్రరావు, సుబ్బారావు పాల్గొన్నారు.



## పోరాట యోధుడు శివసాగర్ సత్యమూర్తి

గుంటూరు విద్య, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : సామాజిక న్యాయ స్వయం గౌరవపోరాట యోధుడు కె.జి.సత్యమూర్తి శివసాగర్ అని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ తెలిపారు. సోమవారం స్థానిక అరండల్‌పేటలోని భీమ్ భారత్ కార్యా లయంలో కె.జి.సత్యమూర్తి 11వ వర్ధంతి కార్యక్రమం నేలతల్లి పురుడు పోసిన విధంగా ప్రజా ఉద్యమంలో ఉద్యమానికి నెల బాలుడు పాత్ర పోషించిన కే.జి.సత్యమూర్తి శివసాగర్ చిన్నతనం నుండే విద్యావంతుడిగా



స్కూలు మాస్టారుగా కవిగా ప్రజా పోరాటాలకు బడుగు బలహీన వర్గాల హక్కుల సాధనకై నిరంతరం శ్రమించిన గొప్ప మేధావి ఉద్యమ శిలి ్పకి నివాళులర్పించడం మన హక్కుల్ని మనం సాధించుకోవడమేనని పాగళ్ళ ప్రకాష్ తెలిపారు. భీమ్ భారత్ రాష్ట్ర నాయకులు జల్ది మోహన్, మహిళా నాయకురాలు రావినూతల కమలకుమారి, ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జూపూడి శ్రీనివాసరావు, దళిత పరివర్తన సంఘం నాయకులు జొన్నలగడ్డ శ్రీకాంత్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బత్తుల అనిల్, భీమ్ భారత్ జిల్లా నాయకులు ఎర్రగుంట్ల సుజాతరావు, పసుమర్తి రమేష్, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ముస్లీం సోదరులకు ఇఫ్తార్



గుంటూరు విద్య, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : కేర్‌వెల్ సూపర్ స్పెషాలిటి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి స్థానిక నల్లపాడురోడ్డులోని శ్రీరామ్‌నగర్‌లో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ షేక్ నాగూర్‌భాషా ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. విందులో గుంటూరు నగరంలోని పలు ఆస్పత్రులకు చెందిన వైద్యులు, వైద్య సిబ్బంది, ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లీం సోదరులు పాల్గొన్నారు. హాజీ షేక్ మస్తాన్‌వలీ, షేక్ హర్షిద్ పటేల్, షేక్ గౌస్ భాషా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగూర్ భాషా మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు, జకాత్ లాంటివి చేయడం పుణ్యకార్యమన్నారు. ముస్లీం సోదరులు 30రోజులపాటు ఉపవాస దీక్ష చేపడతారన్నారు. దీక్ష చేపట్టిన వారికి ఇఫా ్తర్ విందు ఏర్పాటుచేయడం పుణ్యకార్యమన్నారు.

### మెడికల్ హెల్త్ చెకప్ క్యాంపులో సేవలందించిన
## ఆసుపత్రుల యాజమాన్యంకు సత్కారం

**గుంటూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన మెడికల్ హెల్త్ చెకప్ క్యాంపులోవైద్యసేవలు అందించిన ఆసుపత్రుల యాజమాన్యంను సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారితో కలిసి అభినందించారు.. కాగా శని, ఆదివారాల్లో ఇక్కడ నిర్వహించిన శిబిరంలో ఉద్యోగులకు వైద్యసేవలతోపాటు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించిన గుంటూరు జిజిహెచ్, మణిపాల్ వైద్యశాల, లలిత సూపర్ స్పెషాలిటీ వైద్యశాల, కాటూరి మెడికల్ కళాశాల, ఆదిత్య వైద్యశాల, శ్రీ హాస్పిటల్, డాక్టర్ అగర్వాల్ కంటి వైద్యశాల, ప్రత్యూష డెంటల్, స్మైల్ డెంటల్, హాసినీ డెంటల్ వైద్యశాలల ప్రతినిధులను జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించి మెమోంటోలు







అందజేశారు. అనంతరం జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులకు మెడికల్ హెల్త్ చెకప్ క్యాంపు నిర్వహించినందుకు జిల్లా అధికారుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జెసి రాజకుమారి, డిఆర్వో కె.చంద్రశేఖరరావును ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందించారు.. ఎపి రెవెన్యూ అసోసియేషన్ జిల్లా శాఖ తరపున కార్యవర్గ సభ్యులు జిల్లాకలెక్టర్‌ను ఘనంగా సత్కరించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి, ఆర్డీఒ ప్రభాకర్‌రెడ్డి, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ మధుసూదనరావు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ జయరామకృష్ణ, డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రావణ్‌బాబు, డిసిహెచ్ఎస్ డాక్టర్ హనుమంతరావు, డిఇఒ శైలజ, సిపిఓ శేషశ్రీ, హౌసింగ్ పీడీ సాయినాధకుమార్, పంచాయతీరాజ్ ఎస్ఇ బ్రహ్మయ్య, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ సువార్త, హ్యాండ్‌లూమ్స్ ఏడీ వనజ, కలెక్టరేట్ ఏఓ పూర్ణచంద్రరావు, పశ్చిమ తహశీల్దార్ సాంబశివరావు, ఎపి రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కిరణ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వర్సిటీ డిగ్రీ 3వ సెమిస్టర్ ఫలితాలు విడుదల



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాల యం, ఏప్రిల్17, ప్రభాతవార్త: వర్సిటీ పరిధిలోని డిగ్రీ 3వ సెమిస్టర్‌కు ఫిబ్రవరిలో జరిగిన పరీక్షల ఫలితాలను సోమవారం వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ విడుదల చేశారు. డిగ్రీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య సంధ్యాకోలే మాట్లాడుతూ పరీక్షలకు మొత్తం 25387 మంది హాజరుకాగా వారిలో 13794 మంది ఉత్తీర్ణులైనట్లు పేర్కొన్నారు. ఫలితాలను వర్సిటీ వెబ్‌సైట్ నుంచి తెలుసుకోవచ్చునని తెలిపారు. ఏసిఇ రెడ్డి ప్రకాశరావు మాట్లాడుతూ ఫలితాలకు సంబందించి ఏదైనా సందేహాలు ఉంటే వచ్చేనెల 2వ తేదీవరకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. రీవాల్యూయేషన్‌కు రూ.1130, పర్సనల్ వెరిఫికేషన్‌కు, జవాబుపత్రాల జిరాక్స్ కాపీలకు రూ.1540 చెల్లించాలని సూచించారు. ఈ సందర్భంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, ఓఎస్‌డి ఆచార్య సునీత, సిటిపి సత్యన్నారాయణ, సిఇ నరసారెడ్డి పాల్గొన్నారు.

## ఏఎన్‌యు ప్రొఫెసర్‌కు ప్రధాని కార్యాలయం నుంచి ఆహ్వానం



ఆచార్య నాగార్జున విశ్వవిద్యా లయం, ఏప్రిల్17, ప్రభాతవార్త: వర్సిటీలోని ఆర్కిటెక్చర్ కళాశాలలోని ఫైన్‌ఆర్ట్స్ విభాగంలో అధ్యాపకునిగా పనిచేస్తున్న పడకండ్ల శ్రీనివాసరావుకు ప్రధానమంత్రి నుంచి ఆహ్వానం అందింది. ప్రధానమంత్రి నిర్వహిస్తున్న మన్‌కీబాత్ 100 ఎపి సోడ్‌లు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనేందుకు శ్రీనివాసరావుకు ఆహ్వానం వచ్చింది. శ్రీనివాసరావు ఇనుప వ్యర్థాలతో చేసిన కళాకృతులను 75వ మన్‌కీ బాత్ ఎపిసోడ్ మెచ్చుకున్న ప్రధాని 100వ ఎపిసోడ్‌కు ఆయన్ను ఢిల్లీకి ఆహ్వానించారు. ప్రతీ నెల నిర్వహించే మన్‌కీ బాత్‌లో వివిధ రంగాలలో నిపుణులను, ప్రతిభావంతులను, ఆయా రంగాలలో నిష్ణాతులను ప్రధానమంత్రి కలిసి ముచ్చటిస్తారు. ఈనెల 25వ తేదీన ప్రసారభారతీ కార్యాలయంలో ప్రధానితో కలిసి ముచ్చటించడానికి శ్రీనివాసరావుకు ఆహ్వానం అందింది. వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ శ్రీనివాసరావును అభినందించారు. ఆయన సేవలను కొనియాడారు. రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, పీజీ అడ్మిషన్ల డైరెక్టర్ డాక్టర్ అనిత, ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




మెయిన్‌లో

### సిఐడి పోలీసుల తీరుపై గుంటూరులో
## న్యాయవాదుల నిరసన

## 'స్పందన'లో అర్జీలు స్వీకరించిన ఎస్పీ

గుంటూరు క్రైమ్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: స్పందన కార్యక్రమంలో భాగంగా సోమవారంజిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ స్వయంగా అర్జీలను స్వీకరించారు.. ప్రతి అర్జీదారునితో మాట్లాడి వారి సమస్యను పూర్తిగా తెలుసుకుని వెంటనే సదరు సమస్యను అర్బన్ జిల్లాలోని సంబంధిత పోలీసు స్టేషన్ల అధికారులతో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీచేశారు.. ఈసందర్భంగా ఫిర్యాదుదారులకు వేసవి దృష్ట్యా తగిన ఏర్పాట్లు చేశారు. అంతేకాకుండా సైబర్ నేరాలకు సంబంధించి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తమ సమస్యలను



పరిష్కరించాలని పోలీసుస్టేషన్లకు వచ్చే ఫిర్యాదిదారులతో సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలని ఆదేశించారు.. చట్టపరిధిలో అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలని ఈమేరకు తగిన సూచనలు, ఆదేశాలు జారీచేశారు..క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, సిసిఎస్ డిఎస్పీ ప్రకాష్‌బాబు, డిసిఆర్‌బి డిఎస్పీ శ్రీనివాసరావు, ట్రాఫిక్ డిఎస్పీ రమణకుమార్ పాల్గొన్నారు.. స్పెషల్ బ్రాంచి సిఐ నరసింహారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆలిండియా ఘంటసాల చైతన్యవేదిక జాతీయ మహాసభలు



గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : ఈనెల 23వ తేది గుంటూరులో "ఆలిండియా ఘంటసాల చైతన్య వేదిక 12వ జాతీయ మహాసభలు" నిర్వహిస్తున్నట్లు శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు, జాతీయ అధ్యక్షులు కోట వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం ఎమ్మెల్సీ లక్ష్మణరావు వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ నైతిక విలువలతో కూడిన మానవీయ సమాజం ఏర్పాడాలంటే విద్య, కళలు ద్వారా సాంస్కృతిక విప్లవం జరగాలనే నేపధ్యంలో జన విజ్ఞాన వేదిక, స్టెప్పు, ప్రగతి నారీశక్తి, అవగాహన సంస్థ సహాకారంతో "మానవుడే మహనీయుడు" అంశంతో ఒకరోజు వర్క్‌షాప్ స్థానిక రాజీవ్‌గాంధీ నగర్ కాలనీ శ్రీ వేంకటేశ్వర పబ్లిక్ స్కూల్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కళలు, సాంస్కృతిక రంగాలపై గ్లోబలైజేషన్ ప్రభావం, తెలుగు భాష సంస్కృతుల పరిరక్షణ ప్రజల ప్రభుత్వాల కర్తవ్యం తదితర అంశాలపై మేధావులతో చర్చతోపాటు 100సినీ, దేశభక్తి, అభ్యుదయ చైతన్య గీతాల సంగీత విభావరి రోజంతా జరుగుతుందని తెలిపారు. నగరంలోని విద్యావంతులు, కళాకారులు, సంగీతాభిమానులు, కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. కరపత్రాల అవిష్కరణ కార్యక్రమంలో నర్రా రాజశేఖర్, ఆలా అనంతరామయ్య, షేక్ సుభాని, కె.ప్రణయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను గడువులోగా పరిష్కరించాలి

గుంటూరు నగరపాలక సంస్థ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : ప్రజల నుండి సమస్యలపై అందే ఫిర్యాదులను నిర్ధేశిత గడువులోగా పరిష్కరించాలని, పరిష్కారంలో నిర ్లక్ష్యంగా ఉండే అధికారులు, సచివాలయ కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తప్పవని నగర కమీషనర్ కీర్తి చేకూరి స్పష్టంచేశారు. కమీషనర్ ఆదేశాల మేర అదనపు కమీషనర్ పెద్ది రోజా సోమవారం నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో స్పందన నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమీషనర్ మాట్లాడుతూ ప్రజల నుండి అందే ఫిర్యాదుల పరిష్కారం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని, ఫిర్యాదులను నిర్ధేశిత గడువులోనే పరిష్కరించాలన్నారు. సమస్య పరిష్కారానికి ముందు, తర్వాత ఫోటోలు జత చేయాలన్నారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 3నుంచి 5గంటల వరకు జరిగే స్పందనలో కార్యదర్శులు అందరూ వార్డు సచివాలయాల్లో అందుబాటులో ఉండాలన్నారు. సోమవారం నిర్వహించిన స్పందనలో 52ఫిర్యాదులు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగానికి 19, ఇంజనీరింగ్-20, ప్రజారోగ్యం 4, రెవెన్యూ 8, ఉపాసెల్ విభాగానికి 1 చొప్పున ఫిర్యాదులు వచ్చాయని వాటిని నిర్ధేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను



ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్ శ్రీనివాస్, ఎస్ఈ భాస్కర్, సిటి ప్లానర్ ప్రదీప్‌కుమార్, సిఎంహెచ్ డాక్టర్ విజయలక్ష్మీ, ఎంహెచ్ఓ డాక్టర్ భానుప్రకాష్, వేంనేజర్ శివన్నారాయణ, ఉపాసెల్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ సిటి ప్లానర్లు, ఏసిపిలు, ఈఈలు, ఎస్ఎస్‌లు సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

# పార్టీ కోసం పనిచేసేవారికి అధిష్ఠానం గుర్తింపు

**-తాడికొండ వైకాపా సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్**

**తెనాలి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** పార్టీ కోసం కష్టపడి పని చేసే వారిని అధిష్టానం వారి సేవలను గుర్తించి సరైన సమయంలో సముచిత రీతిన అవకాశం కల్పిస్తుందని తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్ పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రధాన కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిఎం రిలీఫ్ ఫండ్ క్రింద చెక్కులు పంపిణీ గురించి చర్చించారు. పార్టీ నిర్ణయాలు, ఆదేశాలను శిరసా వహించి పని చేసిన వారికి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిని ప్రోత్సాహం లభిస్తుందని, పార్టీ కోసం శ్రమించే



కార్యకర్తలను, నాయకులను పార్టీ అధిష్టానం ఎన్నటికి వదులుకోదన్నారు. నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాలు విజయ వంతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు అందిస్తున్న సహకారం ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. మున్ముందు జరగనున్న కార్యక్రమాల విషయంలో ఇదే విధంగా సహకరించాలన్నారు. చిన్న చిన్న లోపాలుంటే వాటిని సరిదిద్దుకుని ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 12మందికి సిఎం రిలీఫ్ క్రింద రూ.12లక్షల30వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మన్నవ స్వప్న, జడ్‌పిటిసిలు కందుల సిద్దయ్య, గుడిమెట్ల జ్యోతి, పలువురు సర్పంచ్‌లు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# 'స్పందన'లో డిఇఓపై ఫిర్యాదు

**తెనాలి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :**

విద్యాశాఖలో కీలకమైన బాధ్యతలు నిర్వహించే అధికారి బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించడం హేయమైన చర్య అని ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఐతానగర్ ఎన్‌ఎస్‌ఎస్ హైస్కూల్ అభివృద్ధి కమిటీ ఫిర్యాదు చేసింది. 10వ తరగతి పరీక్షలు సందర్భంగా మృతి చెందిన ఉపాధ్యాయుడికి పబ్లిక్ ఎగ్జామినేషన్ స్పాట్ వ్యాల్యూయేషన్ డ్యూటీని వేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విద్యాశాఖ డిఇఓ తీరుపై స్పందనలో ఫిర్యాదు చేశారు. గుద్దంటి నాగయ్య అనే ఉపాధ్యాయుడు మృతి చెందగా అతని పేరు మీద టెన్త్ మ్యాక్స్ పబ్లిక్ పరీక్షకు స్పాట్ వ్యాలువేషన్ డ్యూటీకి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేయడం తగదన్నారు. ఈ విషయంపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని పాఠశాల అభివృద్ధి కమిటీ ముఖ్యులు ఎం.రాజు ఫిర్యాదు చేశారు.

# కేంద్ర పాలకుల దుర్నీతిని ప్రతి ఒక్కరూ ఎండగట్టాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్**

**తెనాలి, ఏఫ్రియల్ 17, ప్రభాత వార్త :** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరశిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రారంభమైన ప్రచార యాత్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం స్ధానిక సిపిఐ కార్యాలయం నుండి శివాజీచౌక్, రైతు మార్కెట్ మీదుగా గాంధీచౌక్ వరకు ప్రచార పాదయాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి పాలన అంతం కోసం కలసికట్టుగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపిని సాగనంపుదామని నినాదాలు చేశారు. బిజెపి ప్రభుత్వ అసమర్ధ




విధానాల వల్ల పేదలు మరింత నిరుపేదలైపోతున్నారని, విద్యా, వైద్యం సరిగా అందడం లేదని ఆరోపించారు. ఈ క్రమంలో శివాజీచౌక్ సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.భావన్నారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో నాడు అనేక మంది త్యాగధనులు, బ్రిటీష్ పాలనను ఎదురించి స్వాతంత్ర్యం తెచ్చేందుకు శ్రమించారని, నేడు అదే స్పూర్తితో మళ్ళీ ఉద్యమించాల్సిన సమయం వచ్చిందన్నారు. సామాన్య ప్రజలకు అండగా ఉండాల్సిన పాలకులు వారిపై మోయలేని బారాలను మోపుతున్నారని, గ్యాస్, పెట్రోల్ వంటి ధరలు ఆకాశాన్ని అంటున్నారని ఆరోపించారు. ప్రశ్నించే ప్రతి ఒక్కరిని నిరంకుశంగా అణచి వేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు, పట్టణ కార్యదర్శి మద్దినేని కిరణ్‌బాబు, సిపిఎం నాయకులు ములకా సాంబిరెడ్డి, షేక్ హుస్సేన్‌వలి, రాజ్యలక్ష్మి, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు పాశం వెంకటేష్, నియోజకవర్గ పట్టణ కార్యదర్శులు పల్నాటి నాగరాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్దంగా ఉంటుంది

**కత్తెర సురేష్‌కుమార్**

**తెనాలి, ఏఫ్రియల్ 17, ప్రభాత వార్త :** ప్రజా సమస్యల పరిష్కారంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి బాధ్యతాయుతమైన విధానంతో ముందంజలో ఉంటారని తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్ వెల్లడించారు. నియోజకవర్గ మోటడక గ్రామంలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్ళి జగనన్న అందిస్తున్న సంక్షేమ, అందుతున్న లబ్ధిదారుల వివరాలను తెలుసుకున్నారు. ప్రతి



కుటుంబానికి డ్వాక్రా, రుణమాఫీ, జగనన్న తోడు, వసతి దీవెన నివేశన స్థలాలు ఏవి లబ్దిదారులకు అందాయో తెలుసుకున్నారు. తాజాగా వచ్చిన సమస్యలను నమోదు చేసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జగన్మోహనరెడ్డి నిజాయితీ పాలన మరో 50ఏళ్ళు ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని నాయకులు ఈ సందర్భంగా తెలిపారు. రానున్న ఎన్నికల్లో 175కు 175స్థానాలు సాధిస్తామని ఆత్మవిశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు ఉద్యమ స్పూర్తితో పని చేయాలి

**నియోజకవర్గ పరిశీలకులు కరిముల్లా**

**తెనాలి, ఏఫ్రియల్ 17, ప్రభాత వార్త :** తెలుగుదేశం పార్టీ విధి విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళడగంతో పాటు అధికార పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అసమర్ధ పాలనను ప్రజలకు చేరువ చేయడం ద్వారా రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయానికి కార్యకర్తలు సంఘటితంగా ముందుకు సాగాలని తెనాలి నియోజకవర్గ పరిశీలకులు కరిముల్లా పిలుపునిచ్చారు. సోమవారం స్ధానిక టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ క్లస్టర్ యూనియన్ ఇన్‌చార్జుల ముఖ్య నాయకుల



సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కరిముల్లా హరిబాబు, పార్టీ శ్రేణులకు, నాయకులకు భవిష్యత్ కార్యచరణపై పలు సూచనలు చేశారు. రానున్న రోజుల్లో తెనాలి నియోజకర్గంలో తెలుగుదేశం జెండా విజయగర్వంతో రెపరెపలాడ్సిన ఆవశ్యకతకు చేపట్టాల్సిన కార్యచరణను వివరించారు. ముఖ్యంగా బూత్ కన్వీనర్లు క్లస్టర్ ఇన్‌చార్జులు, యూనియన్ ఇన్‌చార్జులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ సంబంధిత నేతలను కలుపుకుంటూ ముందుకు వెళ్ళాలని అన్నారు. దొంగ ఓట్లను, డబుల్ ఎంట్రీ ఓట్లను పరిశీలించి పార్టీ కార్యాలయానికి అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యలను ప్రజల దృష్టికి తీసుకువెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, తెనాలి, కొల్లిపర మండల పార్టీ అధ్యక్షులు కేసన కోటేశ్వరరావు, చినకోటిరెడ్డి, క్లస్టర్స్ కో ఆర్డినేటర్స్ రావితేజ, శాఖమూరి చిన్నా, కంచర్ల అమృతరాజు, కౌన్సిలర్లు బోయపాటి అరుణ, అనిత, గిరి గణేష్, మొహిద్దీన్, మల్లవరపు విజయ్, అన్నం పిన్నారావు, అడుసుమల్లి వెంకటేశ్వరరావు, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, గుమ్మడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# 'హిందూ ధర్మ పరిరక్షణకే దేవాలయాల నిర్మాణం'

**తెనాలి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** రాష్ట్రంలో హరిజన గిరిజన మత్స్యకార ప్రాంతాల్లో హిందూ ధర్మాన్ని పరిరక్షించడం కోసం దేవాలయాల నిర్మాణం చేపట్టడం జరిగిందని ఎస్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర మహిళా కన్వీనర్ ప్రత్తిపాటి ఇందిరాదేవి అన్నారు. సోమవారం స్థానిక ముత్తెంశెట్టిపాలెం హరిజన వాడలో నిర్మాణంలో ఉన్న కోదండ రామాలయ పనులను ఆమె పరిశీలించారు.



టిడిపి రూ.10లక్షల ఆర్ధిక నిధులతో కోదండ రామాలయం నిర్మాణం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో 320దేవాలయాలకు అనుమతి లభించిందని, త్వరితగతిన పూర్తి చేసి రాబోయే రెండు నెలల్లో ప్రతిష్టా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కోదండ రామాలయ కమిటీ సమావేశపరచి త్వరితగతిన పనులు పూర్తి అవ్వడానికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మప్రచారక్ జంజనం హేమశంకరరావు, జిల్లా పరియోజన ప్రముఖ్ పడమట వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు దారా చిన ఆంజనేయులు, బుస్సా సుబ్బారావు, చిన ఏసు, తదితరులు పాల్గొన్నారు.

# 'అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి'

**తెనాలి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా 4వ రోజైన సోమవారం పట్టణంలోని వివేకా సెంట్రల్ స్కూల్ నందు ఎమర్జెన్సీ టైమ్‌లో ఉపయోగించే రెస్క్యూ విధానాలు హార్ట్ అఫీషియల్ రెస్క్యూరేషన్ విధానాలు, సిపిఆర్ వంటివి డెమో ద్వారా విద్యార్థులకు వివరించారు. ఎలక్ట్రికల్ అగ్ని ప్రమాదాలు,



వంటగదిలో ఎల్‌పిజి గ్యాస్ లీక్ వల్ల అయ్యే ప్రమాదాలు ఆ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, అగ్నిమాపక సిబ్బంది ఉన్నారు.

# ప్రముఖ కళాకారుడు శాంసన్‌కు ఎన్టీఆర్ పురస్కారం

**తెనాలి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** శకపురుషుడు శత జయంతి మహోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక పెమ్మసాని ధియేటర్‌లో ఎన్టీఆర్ నటించిన సరదా రాముడు చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. చిత్రవిరామ సమయంలో శత జయంతి సత్కారాల పండుగలో



భాగంగా ప్రముఖ కళాకారుడు, గాయకుడు తురిమెళ్ళ శాంసన్‌కు ఎన్టీఆర్ పురస్కారాన్ని అందజేశారు. టిడిపి నాయకులు పెమ్మసాని పోతురాజు, మాదల కోటేశ్వరరావు, పినపాటి రవీంద్ర, సోమరవపు సాంబశివరావు, గుమ్మడి ప్రసాద్, శ్రీనివాసరావులు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించగా డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, దేవరపల్లి భవాని, ఈదర శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, దేవిశెట్టి భాస్కర్, నల్లూరి శ్రీనివాస్, సుబ్బారావు, ముళ్ళపూడి వెంకట్ పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ సేవలకు తోడ్పాటు అభినందనీయం

**-తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు**

**తెనాలి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** ఆకలివేళ ఆపన్నులకు అన్నదాన సేవ ద్వారా ఆకలి తీర్చడం అనే అంశాన్ని అన్ని మత గ్రంధాలు ఆహ్వానించే విధానామేనని అన్నా క్యాంటిన్ ద్వారా తెనాలిలో రెండు ప్రాంతాల్లో నిత్యము అన్నదాన సేవలను కొనసాగే విధంగా సహకరిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు అభినందనీయులని పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. సోమవారం పార్టీ సాంస్కృతిక విభాగం నాయకులు కుదరవల్లి శ్రీనివాసరావు



జన్మదినోత్సవాన్ని అన్నా క్యాంటిన్ వద్ద అన్నదాన సేవలతో ఏర్పాటు చేయగా పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు ఆత్మీయ అతిధిగా పాల్గొని అన్నదాన సేవలను ప్రారంభించారు. నాటి తెలుగుదేశ ప్రభుత్వంలో ఏర్పాటైన అన్నా క్యాంటిన్‌ల కొనసాగించేందుకు నేటి ప్రభుత్వం సహకరించకపోయినా అన్నా క్యాంటిన్ సేవలను తెనాలిలో కొనసాగించేందుకు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పూనుకోవడం దానికి వధాన్యులు, పార్టీ శ్రేణులు తోడ్పాటునందించడం ఆహ్వానించ దగ్గ అంశం అన్నారు. ఆకలివేళ అన్నపెట్టే సంస్కృతికి మరింత తోడ్పాటు లభించాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా కుదరవల్లి శ్రీనివాస్‌కు ఆనందబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాఖమూరి నారాయణప్రసాద్, సోమవరపు నాగేశ్వరరావు, సుంకర హరికృష్ణ, పెదబాబు, తాడిబోయిన హరిప్రసాద్, ఈదర వెంకట పూర్ణచంద్, పావులూరి రాంబాబు, నిమ్మకాయల రమ్య, సుధామాధవి, జొన్నాదుల మహేష్, ముళ్ళపూడి వెంకట్, ఖాజావలి, సీతారత్నమ్మ, అనురాధ, అత్తోట శరత్ తదితరులు పాల్గొన్నారు. కాగా మార్కెట్ సెంటర్‌లోను, శివాజీచౌక్ సెంటర్‌లోను కుదరవల్లి శ్రీనివాస్ సౌజన్యంతో అన్నదాన సేవలను ప్రారంభించారు.

# విద్యా,వికాసం,ఉద్యోగావకాశం లక్ష్యంగా చదువు: ఎమ్మెల్యే 'అన్నాబత్తుని'

**తెనాలి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** ఉన్నత విద్యతో పాటు ఉత్తమ ఉద్యోగ అవకాశాన్ని కూడా కల్పించే కమ్యూనికేషన్ స్కిల్స్ శిక్షణతో చేపడుతున్న కార్యక్రమాల ద్వారా ఎఎస్ఎన్ విద్యా సంస్థలు మెరుగైన ఫలితాలను సాధిస్తున్నాయని ప్రతి విద్యార్థి ఇష్టంగా చదవాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే శివకుమార్ వివరించారు. ఎఎస్ఎన్



డిగ్రీ కాలేజ్ ప్రాంగణంలో 2022-23డిగ్రీ విద్యార్థుల సక్సెస్‌మీట్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా ఎఎస్ఎన్ విద్యా సంస్థల ఛైర్మన్, నియోజకవర్గ శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ విద్యార్థులను ద్దేశించి సుదీర్ఘ ఉపన్యాసం చేశారు. కార్యక్రమంలో డిగ్రీ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు ప్రత్యేక ప్రార్ధనల్లో ఎమ్మెల్యే శివకుమార్

**తెనాలి, ఏఫ్రియల్ 17, ప్రభాత వార్త :** స్థానిక నందులపేటలోని ఆయేషా మసీదు వద్ద సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే శివకుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మసీదులో ఏర్పాటు చేసిన ప్రత్యేక



ప్రార్ధనలో ఎమ్మెల్యే శివకుమార్ పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం, మైనార్టీ నాయకులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

# మంగళగిరి మస్జీద్ ఏ నూర్‌కి పవన్ కల్యాణ్ ఆర్థికసాయం

**--నిర్మాణ ఖర్చుల నిమిత్తం రూ.5లక్షల విరాళం**

**మంగళగిరి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** రంజాన్ అంటే కేవలం ఇఫ్తార్ విందులు ఏర్పాటుచేసి ఫోటోలు దిగడం కాదని,సాటి వారికి సేవ చేయాలన్న ఖురాన్ సారాన్ని పదిమందికి చాటాలని జనసేన పార్టీ నాయకులు గోవిందు అంజిబాబు స్పష్టంచేశారు.రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న పవన్ కల్యాణ్ సర్వమత సారాన్ని ఒంటబట్టించుకున్న నాయకుడన్నారు.అన్ని మతాలను సమదృష్టితో చూసే పవన్ కల్యాణ్ వర్ధమాన రాజకీయ నాయకులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని తెలిపారు.



సోమవారం గొల్లపూడిలోని ఓ హోటల్లో పార్టీ తరుపున పలువురు ముస్లీం మతపెద్దలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మంగళగిరి పార్టీ కార్యాలయానికి సమీపంలో నిర్మిస్తున్న మస్జీద్ ఏ నూర్ కు పవన్ కల్యాణ్ పంపిన రూ.5లక్షల విరాళాన్ని ఆయన చెక్కు రూపంలో అందజేశారు.ఆదివారం ముస్లీం మత పెద్దలను కలసిన సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఇస్లాం విద్య,ధార్మిక సంస్థలకు రూ.25లక్షల విరాళం ప్రకటించారు.అందులో తొలుత మంగళగిరిలో నిర్మిస్తున్న మస్జీద్‌కు గోవిందు అంజిబాబు ద్వారా విరాళం అందజేశారు.ఈ సందర్భంగా అంజిబాబు ముస్లీం సోదరులకు పవన్ కల్యాణ్ తరపున రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.పవన్ కల్యాణ్ ఉన్నతిని,విజయాన్ని కాంక్షిస్తూ ముస్లీం మతపెద్దలు ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు.కార్యక్రమంలో ముస్లీం మతపెద్దలు షేక్ మహ్మద్ అలియాస్ అలీ,నాగుల్‌మీరా షేక్,పఠాన్ రషీద్ ఖాన్,షేక్ ఆయూబ్,షేక్ జహంగీర్,షేక్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# సీతానగరం బోటుయార్డు స్థలాన్ని పేదలకు ఉపయోగించాలి

**-జనసేన నేత చిల్లపల్లి శ్రీనివాసరావు**

**తాడేపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** సీతానగరం బోటుయార్డు స్థలాన్ని పేదల కోసం ఉపయోగించాలని సొంత నిధులతో పార్టీ కార్యాలయాన్ని నిర్మించుకోవాలని జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు.ఆదివారం రాత్రి చిర్రావూర్లో జరిగిన గ్రామ కమిటీ ఏర్పాటు కార్యక్రమంలో చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ బోటుయార్డు స్థలం వైసీపీ కార్యాలయానికి కేటాయించడంపై మండిపడ్డారు.దేశంలోనే ధనిక సీఎంగా చరిత్రకెక్కిన జగన్మోహనరెడ్డి సొంత డబ్బులతో కాకుండా ఇలా ప్రభుత్వ భూములను పార్టీ కార్యాలయానికి వినియోగించడంపై అసహనం వ్యక్తంచేశారు.అవసరాన్ని బట్టి ఆ స్థలాన్ని పేదవారికి వినియోగించాలని డిమాండ్ చేశారు.గతంలో బ్రిటీష్ ప్రభుత్వం జలరవాణా కు ఉపయోగించిన బోటుయార్డు మద్రాస్ కెనాల్‌ను మళ్ళీ తిరిగి జలరవాణ కొనసాగే విధంగా కేంద్రం గతంలో తీసుకున్న నిర్ణయాన్ని కొనసాగించాలని కోరారు.బోటుయార్డు స్థలంపై ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి స్పందించి పార్టీ కార్యాలయ నిర్మాణాన్ని ఆపాలన్నారు.బోటుయార్డు స్థలంలో పార్టీ కార్యాలయంలో నిర్మాణం చేపడితే జనసేన పార్టీ అడ్డుకొని తీరుతుందన్నారు.

# నారా లోకేష్ సహకారంతో నులకపేటలో చలివేంద్రం ప్రారంభం

**తాడేపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** వేసవిలో ప్రజల దాహార్తిన తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు మంగళగిరి నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త నందం అబద్దయ్య తెలిపారు.తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని తాడేపల్లి పట్టణంలోని



నులకపేటలో సోమవారం నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య స్థానిక నాయకులతోకలసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.ఈ సందర్భంగా అబద్దయ్య మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీరేందుకు చలివేంద్రాన్ని నారా లోకేష్ సహకారంతో ఏర్పాటు చేశామన్నారు.ఇప్పటివరకు నియోజకవర్గంలో నాలుగు ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటుచేసినట్లు చెప్పారు.కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య,తమ్మిశెట్టి జానకీదేవి,మాజీ అధ్యక్షులు జంగాల సాంబశివరావు,సీనియర్ నాయకులు ఇట్టా పెంచలయ్య,బెజ్జం రామకృష్ణ,కృష్ణవేణి,విజయ్ ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

# 24,25వార్డుల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

**మంగళగిరి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** మంగళగిరి నియోజకవర్గం 24,25వార్డుల్లో 14వ సచివాలయం పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఆప్కోచైర్మన్,వైసీపీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు గంజి చిరంజీవి ప్రారంభించారు.ఈ సందర్భంగా జగనన్న అందిస్తున్న సంక్షేమ పధకాలను ఇంటింటికి



తిరుగుతూ వివరిస్తూ జగనన్నకు మద్దతు తెలియజేస్తూ స్టిక్కర్లు అంటిస్తున్నారు.కార్యక్రమంలో అంజి,మునగాల చంద్రశేఖర్ రాజ్యలక్ష్మి,గృహసారధులు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూసార పరీక్షల వల్ల ఎంతో ప్రయోజనం

**అమృతలూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** భూసార పరీక్షలు నిర్వహించి తద్వారా పంటకు కావాల్సిన ఎరువులు వాడితే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి వి లోకేశ్వరి అన్నారు. సోమవారం మండలంలోని కూచిపూడి రైతు భరోసా కేంద్రంలో మండలంలోని గ్రామ వ్యవసాయ సహాయకులకు భూసార పరీక్షల ఆవశ్యకత, నమూనాల సేకరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ భూసార పరీక్షల వల్ల భూమిలో ఏ పోషకం తక్కువగా ఉందో ఆ పోషక పదార్థం ఉన్న ఎరువులు వాడవచ్చన్నారు. అధిక ఎరువుల వాడకం నియంత్రించవచ్చన్నారు. సమస్యాత్మక భూములను గుర్తించి ఆ భూముల్లో యాజమాన్య పద్దతులను పాటించటం, సూక్ష్మ పోషకాల ఆవశ్యకత, లోపాలను గుర్తించటం , యాజమాన్య పద్ధతులద్వారా పోషకాల లోపాలను సవరించుకోవటం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఆర్‌బికె పరిధిలో 50 మట్టి నమూనాలు సేకరించి జిల్లా కేంద్రంలోని భూసార పరీక్ష కేంద్రానికి పంపాలన్నారు. ఈ సందర్భంగా యలవర్తి జగదీష్ ప్రసాద్ పొలంలో మట్టి నమూనా సేకరణ విధానాన్ని చూపించారు. ఈ కార్యక్రమంలో ఎఇఓలు ఐ శ్రీకాంత్, కె లక్ష్మీప్రసన్న, విఎఎలు పాల్గొన్నారు.

# 'సాధుప్రతాప్ సేవలు సంఘ అభివృద్ధికి తోడ్పాటు'

**తెనాలి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :**

ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాదుపత్రాప్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో పట్టణ ఆర్యవైశ్య సంఘ నాయకులు సాధుప్రతాప్‌కు అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన అభిమానులు పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం సాధుప్రతాప్‌ను ఘనంగా సత్కరించారు.



మద్ది మల్లిఖార్జునరావు, తాతా ఆంజనేయులు, కొణిజేటి గోపి, ఎన్.వి.బ్రహ్మాం, పొట్టి శంకర నారాయణ, ఆలపాటి శివనరసింహారావు, పొట్టి శ్రీధర్, ధర్మేంద్ర, పద్మనాభుని నరసింగరావు, వాసు, కె.ఎల్.సత్యనారాయణ, తూనుగుంట్ల విజయ్‌కుమార్, సాయిహరేరామ్, నాగరాజు, తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం, త్రాగునీటి సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

**నరసరావుపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** పారిశుద్ధ్యం, త్రాగునీటి సమస్యలపై స్పందించి పరిష్కరించాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎల్. శివశంకర్‌కు సమస్యలను పరిష్కరించాలని ఆయన వినతిపత్రం అందజేశారు.



అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ అధికారపార్టీ నాయకులకు మీడియాలో ఫోటోలు రావాలనే ధ్యాస తప్పితే ప్రజా సమస్యలు పరిష్కారం కావాలనే శ్రద్ధ లేదన్నారు. నియోజకవర్గంలో పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా పారిశుద్ధ్యం పూర్తిగా లోపించిందన్నారు. కమీషన్లు, భూ కబ్జాలు పెరిగాయన్నారు. పురపాలక సంఘంలో అధికారులు పదేపదే మారుతున్నారని, దీని వలన సమస్యలను పట్టించుకునేవారు లేరన్నారు. రోడ్లపై చెత్తా, మురుగు పేరుకుపోయి దుర్వాసన వస్తుందన్నారు. ప్రజలు అంటువ్యాధుల భారిన పడుతున్నారన్నారు. ఎస్ఆర్‌కెటి కాలనీలో ప్రజలు త్రాగునీటితో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ అరవింద్‌బాబుతో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పంచభూతాలను దోచుకుంటున్న వైకాపా నేతలు : 'ప్రత్తిపాటి' ధ్వజం

**నాదెండ్ల, ఏప్రిల్17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైకాపా నాయకులు, మంత్రులు, శాసనసభ్యులు పంచభూతాలను దోచుకుంటున్నారని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఆదివారం రాత్రి మండలంలోని గణపవరం గ్రామంలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా రచ్చబండ నిర్వహించారు.




ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రత్తిపాటి మాట్లాడుతూ జగన్‌పాదయాత్రలో ఇచ్చిన హామీలలో అమలుచేసినవి కొన్నేనని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రత్తిపాటి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ గత నాలుగు సంవత్సరాల కాలంలో వైకాపా ప్రభుత్వం ఏ వర్గానికి సరైన న్యాయం చేయలేదన్నారు. సహజవనరులను దోచుకుంటున్న వారి గురించి తెలిసినా ఏమి పట్టనట్లు అధికారులు వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో అన్ని ధరలు పెరిగిపోయాయని, విద్యుత్‌చార్జీలు ఇప్పటికి 7సార్లు పెంచారని, చెత్తపన్నులతో జగన్ చెత్తపాలన చేస్తున్నాడని విమర్శించారు. యువతను జగన్‌దగా చేశారని, మైక్రో ఇరిగేషన్ పథకాన్ని నిర్వీర్యం చేశారని అన్నారు. నియోజకవర్గ పరిశీలకురాలు దాసరి ఉషారాణి, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, బండారుపల్లి సత్య నారాయణ, జవ్వాజి మదన్‌మోహన్, గంగా శ్రీనివాసరావు, గుర్రం నాగపూర్ణచంద్రరావు, నున్న మురళీ, షేక్ హుస్సేన్, రామిశెట్టి మధు, షేక్ యాసిన్, బి కోటేశ్వరరావు, ప్రభుదాసు, ఎస్ శ్రీనివాసరావు,టిడిపి కౌన్సిలర్లు, గ్రామపార్టీ నాయకులు, మహిళలు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మానవత్వానికి అద్దంపట్టే ధర్మసూత్రాలు ఇస్లాంలో ఉన్నాయి

**చిలకలూరిపేట, ఏప్రిల్17, ప్రభాతవార్త:** మానవత్వానికి అద్దంపట్టే ధర్మసూత్రాలు ఇస్లాంలో ఉన్నాయని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలో గోల్కొండ గార్డెన్స్‌లో ఆరా ఫౌండేషన్ అధినేత, ఎన్నికల విశ్లేషకులు ఆరా మస్తాన్ రంజాన్ పండుగ సందర్భంగా ఉపవాసం ఉంటున్న ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందును ఇచ్చారు.



అతిధులుగా మాజీమంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, కన్నా లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు. ప్రత్తిపాటి మాట్లాడుతూ పండుగలు మానవజీవన స్రవంతిలో ఓ భాగమని, జాతీయతా సంస్కృతికి అద్దం పడుతున్నాయన్నారు. పండుగ అనేది ఏ మతానికి సంబందించినది అయినా దాని వెనుక ఒక సందేశం దాగిఉంటుందని తెలిపారు. రంజాన్ సందర్భంగా నమాజ్ దగ్గరనుంచి రోజు అవలంబించే పద్దతుల వరకు ఎన్నో మంచివిషయాలు ఇస్లాం నుంచి అదర్శంగా తీసుకోవచ్చని ప్రత్తిపాటి వివరించారు. ప్రముఖ ప్రవక్త బ్రదర్ షఫీ, ఆరా ఫౌండేషన్ ఛైర్మన్ ఆరా మస్తాన్‌లను మాజీమంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, కన్నా లక్ష్మీనారాయణలు సత్కరించారు. వీరితోపాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పెద్దమసీదు బజారులో ఘనంగా ఇఫ్తార్

**చిలకలూరిపేట, ఏప్రిల్17, ప్రభాతవార్త:** పట్టణంలోని పెద్దమసీదు బజారులో రంజాన్ పండుగను పురస్కరించుకొని ఉపవాసం ఉంటున్న ముస్లిం సోదరులకు పెద్ద మసీదుబజారు నాయకులు షేక్ గోల్డ్ నాగూర్, సయ్యద్‌బాజీ భాషా, షేక్ గోల్డ్‌జానీ, 20వ వార్డు నాయకులు, వారి మిత్రమండలి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఆదివారం రాత్రి ఏర్పాటుచేశారు.



మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి అద్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, షేక్ జమాల్‌భాష, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మదన్‌మోహన్, సయ్యద్ వహబ్, షేక్ జానీభాష, షేక్ అజారుద్దీన్, ఎంఎస్ఎస్ గుప్తా, షేక్ షఫీ, షేక్ రఫీ, షేక్ సుభాని, 20వ వార్డు నాయకులు, కార్యకర్తలు, పార్టీ ప్రముఖులు పాల్గొన్నారు.

# అవినీతిలో పేట మునిసిపాలిటీ

## 'జనసేన' నేత బాలాజీ ఆరోపణ

**చిలకలూరిపేట, ఏప్రిల్17, ప్రభాతవార్త:** చిలకలూరిపేట మున్సిపాలిటి అవినీతిలో మునిగితేలుతుందని జనసేన నాయకుడు పెంటేల బాలాజీ ఆరోపించారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో చిలకలూరిపేట మున్సిపాలిటి ఆదాయంలో, అభివృద్ధిలో మొదటి 5స్ధానాల లో ఉండేదని, కానీ నేడు అవినీతిలో మొదటిస్ధానంలో ఉందని అన్నారు. ఉదాహరణ కు పట్టణంలో సిమెంటురోడ్లు వేయకుండా వేసినట్టు చూపించి బిల్లులు పెట్టుకున్నార న్నారు. ఈ అవినీతిని బయట పెట్టిన అధికారిని కర్నూల్‌కు ట్రాన్స్‌పర్ చేశారన్నారు.



జనన మరణ ధృవీకరణ విభాగంలోకూడా పెద్ద స్కాం జరిగిందని, లక్షల రూపాయిలు వసూలు చేశారని, దీనీలో భాగంగా సంబందిత అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి కమీషనర్ సంతకం ఫోర్జరీ చేసి డబ్బుదోచుకున్నాడని ఆరోపించారు. దానిలో కొంత మొత్తం మాత్రమే తిరిగి కట్టించి అతనిని వేరే విభాగానికి మార్చడం జరిగిందన్నారు. కమీషనర్ సంతకం ఫోర్జరీ చేసినా పట్టించుకోరా, అతనిపై చర్యలు తీసుకోరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారని ఆయన తెలిపారు. వీటన్నిటి మీదా బహిరంగంగా చర్చించటానికి జనసేన సిద్దంగా ఉందని తెలిపారు. ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం కమిటి కార్యదర్శి ఎల్‌బి నాయుడు, నాదెండ్ల మండల అధ్యక్షుడు కొసనా పిచ్చయ్య, పేటమండల నాయకులు తిమ్మిశెట్టి కోటేశ్వరరావు, పట్టణ నాయకులు ఎ అరుణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# చౌదరయ్య పాఠశాలలో అగ్నిమాపక వారోత్సవాలు

**చిలకలూరిపేటటౌన్, ఏప్రిల్17, ప్రభాతవార్త:** పట్టణంలోని సాదినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్‌నందు సోమవారం అగ్నిమాపక వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా స్థానిక ఫైర్ ఆఫీసర్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రమాదాలు జరిగినప్పుడు వాటినుంచి ఏ విధంగా త్వరితగతిన బయటపడాలో ఫైర్ సిబ్బంది విద్యార్థులకు డెమోచేసి చూపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్ డాక్టర్ సి ప్రభాకరరెడ్డి, ప్రిన్సిపల్ ఎస్‌కెఎం భాషా, పిఈటి సిహెచ్ రాజు, ఇన్‌చార్జి ఫైర్ ఆఫీసర్ ఎస్ భాస్కర్‌బాబు, ఫైర్‌మెన్‌లు ఆర్ మాణిక్యరావు, వి నాగేశ్వరరావు, కె శివనాగేశ్వరరావు, జి చిన్నబ్బాయి, కెఎల్‌ఎన్ రాజు, ఎస్‌డి కరిముల్లాలు పాల్గొన్నారు.




పల్నాడు జిల్లా వార్త

పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,


# ఇఫ్తార్ విందును జయప్రదం చేయండి

## : ఎమ్మెల్యే, ముస్లిం మత పెద్దలు

**నరసరావుపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** ఈ నెల 19వతేదీన ప్రకాష్‌నగర్‌లోని షాదీఖానాలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును విజయవంతం చేయాలని, వ్యక్తిగతంగా ఇదే తమ ఆహ్వానంగా భావించి మైనార్టీ సోదరులు విందుకు హాజరు కావాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం స్ధానిక పార్టీ కార్యాలయంలో ముస్లిం మత పెద్దలతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.




మైనార్టీ సోదరులు ఎంతో ఎక్కువగా ఉన్న ఎండలు, వడగాలులు లెక్క చేయకుండా ఉపవాసాలు ఉంటున్నారని తెలిపారు. ప్రతి ఏడాది వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో రంజాన్ మాసానికి సంబంధించి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం సాంప్రదాయంగా వస్తుందన్నారు. కరోనా కారణంగా రెండు సంవత్సరాలు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం నిలిపివేశామన్నారు. తిరిగి కోవిడ్ వెళ్లిపోవడంతో పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 19వతేదీ బుధవారం ఇఫ్తార్ విందును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా రూ.25 లక్షలతో షాదీఖానా పునర్‌నిర్మాణం చేయడం జరిగిందన్నారు. సీలింగ్, ఫ్లోరింగ్, త్రాగునీటికి సంబంధించిన మౌలిక వసతులు, ఏసిలు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. షాదీఖానా ప్రారంభోత్సవాన్ని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు నిర్వహిస్తారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. అదే విధంగా ఈ కార్యక్రమాలకు రాష్ట్ర చలనచిత్ర కమిటీ ఛైర్మన్, సినీనటులు ఆలీ హాజరౌతారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. సమావేశంలో షేక్.ఖాదర్‌బాషా, షేక్.ఖాజావలి, షేక్.సున్నీ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేలో కృష్ణవేణి డిగ్రీ విద్యార్థికి ఉద్యోగం

**నరసరావుపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**

కృష్ణవేణి డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి జి.వెంకటేశ్వరరెడ్డి దక్షిణ మధ్య రైల్వేలో ఉద్యోగం సాధించారు. ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు వివరాలు తెలిపారు. కళాశాలలో చదువుకుంటున్న వెంకటేశ్వరరెడ్డి దక్షిణ మధ్య రైల్వేలో గుంటూరు డివిజన్ సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం సాధించినట్లు తెలిపారు. డిగ్రీ చదువుతో పాటు పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణ అందించడంతో తమ కళాశాల విద్యార్ధులు సాఫ్ట్‌వేర్ రంగంలోనూ, ప్రభుత్వ రంగాలలోనూ ఉద్యోగాలు పొందుతున్నట్లు ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలియజేశారు.



# సమస్యలు స్వీకరించిన జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

**నరసరావుపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమాన్ని సోమవారం జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి ఫిర్యాదుపై శ్రద్ధ తీసుకొని నిర్ణీత సమయంలోపు వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు.



ఆర్థిక, కుటుంబ, ఆస్థి సమస్యలకు సంబంధించి అధిక ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డితో పాటు డిఎస్పీ సి.హెచ్.విజయభాస్కర్, జిల్లా అదనపు ఎస్పీ రామచంద్రరాజు, డిఎస్పీ చిన్నికృష్ణ, సి.ఐ.లు, ఎస్.ఐ.లు పాల్గొన్నారు.

# నేడు టిడిపి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**నరసరావుపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశామని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు. ముస్లిం సోదరులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్ధానిక జమిందార్ ఫంక్షన్‌హాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని, విజయవంతం చేయాలని డాక్టర్ అరవింద్‌బాబు కోరారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** మండలంలోని గురవాయపాలెం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త కె.సింగారావు అనారోగ్యంతో మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు గురవాయపాలెం గ్రామానికి వెళ్ళారు. ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. సింగారావు మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



అదే విధంగా సింగారావు మృతి బాధాకరమన్నారు. ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఎల్లప్పుడు వారికి అండగా నిలుస్తామని ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం

**నరసరావుపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**

పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్ధానిక శివునిబొమ్మ సెంటర్‌లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్‌లో పాల్గొన్నారు. చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. అదే విధంగా మంచి నీటి పంపిణీ, మజ్జిగ పంపిణీ, పులిహోర పంపిణీ నిర్వహించిన నిర్వాహకులను ఆయన అభినందించారు.



దీంతో పాటు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు నూతన వస్త్రాలను ఆర్యవైశ్య కమిటీ అందించారని తెలియజేశారు. కార్యక్రమంలో మురళి పెయింట్స్, రాము, లక్ష్మణ్ తదితరులతో పాటు పట్టణ ప్రముఖులు, ఆర్యవైశ్య ప్రముఖులు కోటేశ్వరరావు, రాంబాబు, రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేయాలనే తపన గల నాయకుడు మక్కెన

## ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

**వినుకొండ, ఏప్రిల్17, ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు ప్రజలకు పేదలకు సేవ చేయాలనే తపన దాతృ హృదయం గల మంచి నాయకుడు అని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అన్నారు. మదమంచిపాడు వీరాంజనేయస్వామి తిరునాళ్ల సందర్భంగా మక్కెన ఆధ్వర్యంలో

- ఎడ్ల పందేల కార్యక్రమంకు ముఖ్య అతిథిగా హాజరైన జంగా
- మక్కెనతో కలిసి అన్నదానం
- మక్కెన చిన్న రామయ్య ఆశయాలు కొనసాగిస్తాం



ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండ లాగుడు పోటీల కార్యక్రమంకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా మక్కెన ఆధ్వర్యంలో ఆయన్ను పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం పోటీలు తిలకించి అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ మక్కెన తండ్రి చిన్న రామయ్య జ్ఞాపకార్థం ప్రతి ఏడాది తిరునాళ్ళ సందర్భంగా ఎడ్ల పందేలు నిర్వహించడం, వచ్చిన ప్రజలకు ఏ లోటు లేకుండా కడుపునిండా భోజనం ఏర్పాటు చేయడం సౌకర్యాలు కల్పించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. వారం రోజుల పాటు సుమారు 25వేల మందికి అన్నదానం చేయడం అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్‌లో కూడా ఇటువంటి మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. మక్కెన మాట్లాడుతూ సేవ చేయడంలోనే నిజమైన తృప్తి ఉంటుందన్నారు. కార్యక్రమానికి సహాయ, సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. మక్కెన చిన్నరామయ్య ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగుతాయని అన్నారు. కార్యక్రమంలో జంగాలపల్లి సర్పంచ్ బుడ్డయ్య, కోటప్పనగర్ సర్పంచ్ ఎన్. శ్రీనివాసరెడ్డి, గుడివాడ గురునాధం, రెడ్డి వెంకటరత్నం, గండిగనుముల సర్పంచ్ శ్రీను నాయక్, ఒంటేరు ఆంజనేయులు, తన్నీరు ఆంజనేయులు, బత్తుల గోపి, పగడాల కోటిరెడ్డి, కొత్త కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సేద్యపు విభాగంలో ఇనిమెళ్ళ ఎడ్లకు మొదటి బహుమతి

**వినుకొండ, ఏప్రిల్17, ప్రభాతవార్త:**

మదమంచిపాడు గ్రామంలో జరుగుతున్న ఎడ్ల పందేల పోటీల్లో సేద్యపు సైజు విభాగంలో పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం ఇనిమెళ్ళ గ్రామానికి చెందిన కటకం వెంకటేశ్వర్లు ఎడ్లు మొదటి స్థానంలో నిలిచి బహుమతిగా 40 వేలు, షీల్డ్ అందుకున్నారు. ప్రకాశం జిల్లా కురిచేడు మండలం కాటంవారిపాలెం గ్రామానికి చెందిన కాటం పెద్దిరెడ్డి ఎడ్లు రెండవ స్థానంలో విజేతగా నిలిచాయి. 3వ స్థానంలో ప్రకాశం జిల్లా చీమకుర్తి ఎడ్లు, 4వ స్థానంలో గుంటూరు జిల్లా కానుమాను మండలం ఎడ్లు, 5వ స్థానంలో లింగాయపాలెం గ్రామానికి చెందిన ఎడ్లు విజేతలుగా నిలిచాయి. విజేతలకు కమిటీ సభ్యులు కుంటా కోటిరెడ్డి, కొత్త కృష్ణారెడ్డి, పోకా సుబ్బారావు, అనుమోలు సుబ్బారెడ్డి, నాగులపాటి గురునాధంలు నగదు, షీల్డ్‌లు అందజేశారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

**గుంటూరురూరల్, ఏప్రిల్17, ప్రభాతవార్త:** సెంచూరియన్ విశ్వవిద్యాలయం విద్యార్థుల ఆధ్వర్యంలో తాడేపల్లి మండలం ఇప్పడం గ్రామంలోని రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పంచగవ్య, ఘన జీవామృతం తయారు చేసి వాటి ఉపయోగాలు రైతులకు తెలియజేశారు. ఈ విధానం వల్ల వ్యయం తగ్గి భూసారం పెరుగుతుందని చెప్పారు.



కార్యక్రమంలో విద్యార్థులు పూజిత, షహనాజ్, కీర్తన తదితరులు పాల్గొన్నారు.


# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

**గుంటూరురూరల్, ఏప్రిల్17, ప్రభాతవార్త:** సెంచూరియన్ విశ్వవిద్యాలయం విద్యార్థుల ఆధ్వర్యంలో తాడేపల్లి మండలం ఇప్పడం గ్రామంలోని రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పంచగవ్య, ఘన జీవామృతం తయారు చేసి వాటి ఉపయోగాలు రైతులకు తెలియజేశారు. ఈ విధానం వల్ల వ్యయం తగ్గి భూసారం పెరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో విద్యార్థులు పూజిత, షహనాజ్, కీర్తన తదితరులు పాల్గొన్నారు.


# శివశక్తి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

## మాజీ తేదేపా మంత్రులు కితాబు

**వినుకొండ, ఏప్రిల్17, ప్రభాతవార్త:** ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ స్థాపించి 25 ఏళ్ళుగా సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని మాజీ మంత్రులు అయ్యన్నపాత్రుడు, పత్తిపాటి పుల్లారావు, మాచర్ల తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డిలు అన్నారు.



నూజెండ్ల మండలం కమ్మవారిపాలెం గ్రామంలో ఎన్టీఆర్, సర్పంచ్ మేదరమెట్ల సుబ్బయ్యల విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు వినుకొండకు విచ్చేయగా తెదేపా శ్రేణులు వారికి ఘన స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో ఏర్పాటు చేసిన చలివేంద్ర కేంద్రాలు వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా శివశక్తి ద్వారా జీ.వీ ఆంజనేయులు దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి, పట్టణ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

వినుకొండ, ఏప్రిల్17, ప్రభాతవార్త: రంజాన్ మాసం పురస్కరించుకొని తెదేపా జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆధ్వర్యంలో పట్టణంలోని పెద్ద మసీదు, రాణాహుస్సేన్ పంజా వద్ద ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఆదివారం నిర్వహించారు. జీ.వీ ఆయన సతీమణి లీలావతి, కుమారుడు హరీష్ హాజరై ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న ముస్లిం సోదరులకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమానికి హాజరవడం



తమకెంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఇఫ్తార్ విందులో సుమారు 20 వేల మంది ముస్లిం సోదరులు హాజరయ్యారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు షమీమ్, పి.వి సురేష్‌బాబు, సౌదాగర్‌జానీ, పి. వలి, యూత్ జానీ, ఆయూబ్‌ఖాన్, కరిముల్లా, లాయర్ సిద్దయ్య, పత్తి పూర్ణ, పి. నాగేశ్వరరావు, వెంకటనారాయణ, లగడపాటి శ్రీనివాసరావు, ముత్తినేని ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



నూజండ్ల మండలంలోని కమ్మవారిపాలెం గ్రామంలో సోమావరం ఎన్టీఆర్, గ్రామ మాజీ సర్పంచ్ మేదరమెట్ల సుబ్బయ్యల విగ్రహావిష్కరణ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నేతలు సిహెచ్ అయ్యన్న పాత్రుడు, ప్రత్తిపాటి, జీవి, జూలకంటి బ్రహ్మారెడ్డి తదితరులు (నూజెండ్ల–ప్రభాతవార్త)

## వల్లభాపురంలో కరోనాతో వ్యక్తి మృతి

**కొల్లిపర,ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా కొల్లిపర మండలం వల్లభాపురం గ్రామంలో కరోనాతో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది.మండల వైద్యాధికారి లక్ష్మీసుధ తెలిపిన వివరాల ప్రకారం వల్లభాపురం గ్రామానికి చెందిన పి.చిన్న సాంబశివరావు(73) అనారోగ్య కారణంగా ఒక ప్రవేటు హాస్పిటల్లో చేరగా అక్కడ కరోనా లక్షణాలతో మృతి చెందినట్లు తెలిపారు.ఇదేవిధంగా కొల్లిపర మండలం హనుమాన్‌పాలెం గ్రామానికి చెందిన జంగా వెంకటరెడ్డికి కరోనా రావటంతో ప్రవేటు హాస్పిటల్లో వైద్యం పొందుతున్నట్లు ఆమె తెలిపారు.మండల గ్రామాల్లో కరోనా కేసులు నమోదు అవుతున్నాయని కాబట్టి మండల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## చురుగ్గా సాగుతున్న మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం

**పొన్నూరు, ఏప్రిల్ 17,ప్రభాతవార్త:** పట్టణంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం చురుగ్గా సాగుతుందని వైకాపా నాయకుడు దేవరకొండ గోపి అన్నారు. పట్టణంలోని 16,17వార్డుల్లో జరుగుతున్న మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని సోమవారం పర్యవేక్షించారు. ఆయా వార్డుల్లో జరుగుతున్న కార్యక్రమంపై పలు సూచనలు చేశారు. గత ప్రభుత్వానికి, ప్రస్తుత మన ప్రభుత్వానికి వ్యత్యాసం చూడాలని వార్డు ప్రజలను కోరారు. జగన్మోహనరెడ్డి ప్రభుత్వంలో పథకాలన్నీ నేరుగా లబ్దిదారులకు చేరుతున్నాయన్నారు. పథకాల అమలులో ఎక్కడా అవినీతి లేదన్నారు. ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుందన్నారు. ప్రజలు కూడా గమనించి మళ్ళీ జగన్మోహనరెడ్డికి మద్దతు పలకాలని కోరారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు దేవరకొండ మరియమ్మ, దేవరకొండ చినగోపి, వాలంటీర్లు, గృహసారథలు పాల్గొన్నారు.



## ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్

**పొన్నూరు, ఏప్రిల్ 17,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని పాత పొన్నూరు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలు ఆదివారం రాత్రితో ముగిశాయి. ఈ నెల 14వ తేదీన ప్రారంభమైన పోటీలు ఎంతో రసవత్తరంగా సాగాయి. జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున టీములు వచ్చాయి. ప్రతి టీము కూడా చాలా పోటీతో ఆడారు. మొదటి రోజు 12మ్యాచులు జరిగాయి. వీటిలో ఆరు టీములు విజేతలుగా నిలిచారు. రెండవ రోజు పది టీములో పాల్గొనగా అందులో ఐదు టీములు విజేతలుగా నిలిచారు. ఫైనల్ మ్యాచ్‌ల్లో బావపురి టీము బాపట్ల ప్రథమస్థానం, పొన్నూరు అంబేద్కర్‌యూత్ టీము ద్వితీయస్థానం, పశ్చిమగోదావరి జిల్లా రవి టీము తృతీయస్థానాన్ని, చీరాల ఓడరేవు టీము నాల్గవ స్థానాన్ని కైవసం చేసుకొన్నాయి. వరుసగా రూ.20వేలు, రూ.15వేలు, రూ.10వేలు, రూ.7వేలు ఆయా టీములకు అందజేశారు. ఇవి కాకుండా బెస్ట్ ప్లేయర్, బెస్ట్ డిఫెండర్, బెస్ట్ సెట్టర్, బెస్ట్ సర్వీసర్‌లు కూడా బహుమతులు అందజేశారు. గోళ్ళమూడి సీతారామయ్య, వాసిమళ్ళ రవికిరణ్, పుట్ల రవికుమార్, మండే కిషోర్, గోవతోటి సతీష్ సభ్యుల ఆధ్వర్యంలో పీడి పాలపర్తి గోవింద్ సహకారం అందించారు.



## ప్రమాదాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

**- అగ్నిమాపక శాఖాధికారి కొండపల్లి ప్రసాదరావు**

**పొన్నూరు, ఏప్రిల్ 17,ప్రభాతవార్త:** వేసవిలో సంభవించే అగ్ని ప్రమాదాలపై విద్యార్థులు కూడా అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అగ్నిమాపకశాఖాధికారి కొండపల్లి ప్రసాదరావు అన్నారు. స్థానిక శ్రీ వేదా హైస్కూల్‌లో అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా సోమవారం విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ప్రయోగాత్మకంగా మంటలను ఏ విధంగా అదుపు చేయాలనే విధానంపై తర్ఫీదు ఇచ్చారు. ప్రమాదలు సంభవించినప్పుడు సంబంధిత అగ్నిమాపకశాఖాధికారులకు తెలియజేయాలన్నారు. వివరాలను ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని ఖచ్చితంగా తెలియజేస్తే సకాలంలో సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చి నష్ట నివారణ చేపట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వేదా హైస్కూల్ డైరెక్టర్ అంబటి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఏడుకొండలు తదితరులున్నారు.




## ప్రజా సంక్షేమం జగన్‌తోనే సాధ్యం

**- అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహ్మద్(మాము)**

**పొన్నూరు, ఏప్రిల్ 17,ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డితోనే సాధ్యమని ప్రజానీకం నమ్ముతున్నారని, మళ్ళీ 2024లో ఆయనకు పట్టం కట్టేందుకు అన్ని వర్గాలు సిద్ధంగా ఉన్నాయని అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము) అన్నారు. పట్టణంలోని 29వ వార్డులో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జరిగింది. ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజా పుస్తకంలోని ప్రశ్నలకు సమాధానాలను రాబట్టారు. ప్రతి ఒక్కరూ అవుననే సమాధానం చెప్తున్నారన్నారు. అంటే జగన్మోహనరెడ్డి సంక్షేమ పథకాలు అన్ని కుటుంబాలకు అందడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. ప్రజా సంకల్పయాత్రలో ప్రజల ఇబ్బందులను స్వయంగా చూసిన జగన్మోహనరెడ్డి నవరత్నాలను రూపొందించి ప్రతి కుటుంబం ఆర్థిక పరిపుష్టిని సాధించే విధంగా చేయడం జరిగిందన్నారు. మాట తప్పని, మడమ తిప్పని నాయకుడిగా జగన్మోహనరెడ్డి ప్రజల్లో మంచి స్థానాన్ని సాధించి తక్కువ కాలంలోనే మంచి ముఖ్యమంత్రిగా పేరొందారన్నారు. ప్రతి ఇంటికి వారి కోరిక మేరకు స్టిక్కర్‌ను అతికించడంతోపాటు ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ మిస్డ్‌కాల్ చేయించారు. ఈ కార్యక్రమంలో షేక్ ఫయాజ్, గృహసారథులు షేక్ బాబావలి, షేక్ రిజ్వానా, షేక్ గౌసియా, షేక్ ఆశిక్, నాయకులు షేక్ ఫజర్లా, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## వివేకా హత్యకేసులో నిందితులందరినీ సిబిఐ అరెస్టు చేయాలి

**- 'యరపతినేని' ఆధ్వర్యంలో నిరసన**

**దాచేపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో అధికారంలోకి రావడానికి వైయస్ జగన్మోహన్‌రెడ్డి తమ సొంత పత్రికలో చంద్రబాబు నాయుడు పై ఇష్టానుసారం"నారా సుర రక్త చరిత్ర" అనే పేరుతో తప్పుడు కథనాలను ప్రచురించి సొంత బాబాయి వైయస్ వివేకానంద రెడ్డిని చంపి గొడ్డలి పోటును గుండె పోటుగా చిత్రికరించి చంద్రబాబుపై తప్పుడు కథనాలను ప్రచురించిందని పేర్కొంటూ సోమవారం గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిరసన వ్యాక్తం చేశారు. సాయంత్రం దాచేపల్లి పట్టణంలోని ముత్యాలంపాడు రోడ్డులోని అమరావతి హోటల్ నుండి కారంపూడి రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా యరపతినేని మాట్లాడుతూ వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ప్రస్తుతం వైయస్ అవినాష్ రెడ్డి ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డే కాకుండా తాడేపల్లి ప్యాలెస్ లింకును కూడా సిబిఐ అధికారులు బహిర్గతం చెయ్యాలని,ఈ హత్య కేసులో ఇంకా ఎవరెవరు ఉన్నారు? అనే దానిపై అతి త్వరలో సిబిఐ అధికారులు స్పష్టత ఇచ్చి వారందరినీ కూడా అరెస్టు చెయ్యాలని సిబిఐ ని కోరుతున్నామన్నారు. మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మునిసిపాలిటీ వద్ద ఉద్రిక్తత

**-కుంటిసాకులతో పెన్షన్ల తొలగింపుపై నరేంద్ర ఆందోళన**

**-మునిసిపల్ సిబ్బందిపై నరేంద్ర ఆగ్రహం**

**-అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీసులు**

**-మీడియా, పలువురు కార్యకర్తలపై పోలీసుల దూకుడు**

**పొన్నూరు, ఏప్రిల్ 17,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అధికార వైకాపా ప్రభుత్వం కుంటి సాకులతో వివిధ రకాల సామాజిక పెన్షన్లను తొలగించి, నిబంధనల పేరుతో ఇబ్బందుల పాల్జేస్తుందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెన్షన్ల తొలగింపుకు నిరసనగా సోమవారం మునిసిపల్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. పట్టణంలో సుమారు 160మంది పెన్షన్లను వివిధ రకాల కుంటి సాకులతో అర్హులను కూడా తొలగించడంతో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు మునిసిపల్ కార్యాలయానికి అర్జీలు ఇచ్చేందుకు వచ్చారు. నరేంద్రకుమార్ తన అనుచరులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిరసన తెలిపేందుకు ర్యాలీగా మునిసిపల్ కార్యాలయం వద్దకు వచ్చారు. గేటు ముందు బైఠాయించి ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమానికి బందోబస్తు నిర్వహించేందుకు పోలీసులు కూడా మునిసిపల్ కార్యాలయానికి చేరుకొన్నారు. పెన్షన్లు తొలగించబడినవారు స్పందనలో అర్జీలు ఇచ్చేందుకు కార్యాలయంలోకి వెళ్ళారు. అధికారులు అర్జీలను స్వీకరిస్తున్నారే తప్ప వారికి ఎకనాలెడ్జ్‌మెంట్ ఇవ్వడం లేదు. ఈ విషయాన్ని బయట ధర్నా చేస్తున్న నరేంద్రకుమార్‌కు ఎవరో చెప్పారు. దీంతో అధికారుల నిర్లక్ష్యాన్ని, పేదల ఆవేదనను సహించలేని నరేంద్ర ఒక్కసారిగా కార్యాలయంలోకి వచ్చి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నరేంద్ర కార్యాలయంలోకి వచ్చే సందర్భంలో పోలీసులు, నరేంద్ర, కార్యకర్తల మధ్య తీవ్ర తోపులాట, పెనుగులాట జరిగింది. నరేంద్ర బాధితుల పక్షాన ఉండి అర్జీలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఎకనాలెడ్జ్‌మెంట్ ఇవ్వందే ఇక్కడి నుండి కదిలేది లేదని మునిసిపల్ కమీషనర్ కార్యాలయం ముందు బైఠాయించారు. నాయకులు, కార్యకర్తలు పారిపోయిన కమీషనర్ డౌన్ డౌన్...పారిపోయిన కమీషనర్ డౌన్ డౌన్...తొలగించిన పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలి.....ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం....దొంగల రాజ్యం...దోపిడి రాజ్యాం....అంటూ పెద్ద పెట్టున కార్యాలయం దద్దరిల్లే విధంగా నినాదాలు చేశారు. అక్కడ ఉన్నటువంటి వారికి కొద్ది సేపు ఏమవుతుందో కూడా అర్థం కాలేదు.

**పోలీసుల అత్యుత్సాహం:**

టిడిపి నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని కవర్ చేసేందుకే వెళ్ళిన మీడియా మిత్రులపై పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి మీడియా మిత్రులపై కోపోద్రిక్తులయ్యారు. చేబ్రోలు నుంచి వచ్చిన ఓ పోలీసు అధికారి మరీ అత్యుత్సాహం ప్రదర్శించి మీడియా మిత్రులను తోసివేయడం, ముష్టిఘాతాలతో వింతగా ప్రవర్తించారు.



మీడియా అని చెప్పినా ఎవరైతే నాకేంటి అంటూ ఊగిపోయి హైటెన్షన్‌కు కారకుడయ్యాడు. కొద్దిసేపు పోలీసు అధికారులు, మీడియా మిత్రుల మధ్య వాగ్వివాదం జరిగింది. ప్రశాంతంగా జరిగే ఆందోళన కార్యక్రమాన్ని పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి ఉద్రిక్తతలు తలెత్తే విధంగా చేశారంటూ అక్కడ నాయకులు పోలీసుల తీరును తప్పు పట్టారు. ప్రతిపక్షంలో ఉన్నటువంటి వారు నిరసనలు, ధర్నాలు, బంద్‌లు, తదితర కార్యక్రమాలు చేయడం సహజం, అలాంటి కార్యక్రమాలు నిర్వహించే సమయంలో పోలీసులు కూడా సంయమనం పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**మునిసిపల్ అధికారుల నిర్లక్ష్యం:**

ప్రభుత్వ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై అర్జీలను ఇచ్చేందుకు ప్రజలు వస్తుంటారు. ఆ విధంగా వచ్చిన వారి వద్ద నుంచి అర్జీలు స్వీకరించి వారికి ఎకనాలెడ్జ్‌మెంట్ ఇవ్వాల్సి ఉంది. అయితే ఇక్కడ మునిసిపల్ అధికారులు ఎకనాలెడ్జ్‌మెంట్ ఇవ్వకుండా, వారి బాధ్యతలను మరువడం కూడా ఉద్రిక్తతకు కారణంగా చెప్పవచ్చు. మునిసిపల్ కమిషనర్ సెలువుపై వెళితే ఎవరికో ఒకరికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించాలి. అయితే కమీషనర్ లేరు, సెలవు అని చెప్తున్నారే తప్పా ఇన్‌చార్జి ఎవరని అడిగితే వారి వద్ద నుంచి సమాధానం రావడంలేదు. కమిషనర్ లేని సమయంలో మునిసిపల్ మేనేజర్ కార్యాలయాన్ని చూడాల్సి ఉంటుంది. అలాంటి ఇక్కడ మేనేజర్ కూడా నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం కూడా ఉద్రిక్తతకు కారణంగా తెలుస్తుంది. శాంతిభద్రతలు, బందోబస్తు నిర్వహించాల్సిన పోలీసులే మునిసిపల్ అధికారులకు చెప్పి ఎనకాలెడ్జమెంట్ ఇప్పించాల్సి వచ్చిందంటే ఇక్కడ పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

**పేదల పట్ల వైకాపా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది: నరేంద్రకుమార్**

పేదల ఓట్లతో అధికారాన్ని చేజిక్కించుకొన్న వైకాపా ప్రభుత్వం పేదల పట్ల కఠినంగా వ్యవహరిస్తుందని మాజీ ఎమ్మెల్యే నరేంద్రకుమార్ అన్నారు. కనీస వసతులు కూడా లేకుండా బాధితులను తీవ్రమైన ఎండలో నిలబెట్టడం విస్తుగొలిపే సంఘటన అన్నారు. పోలీసుల చర్యలు అడ్డగోలుగా ఉన్నాయి. పోలీసులు మరీ స్వామి భక్తి ప్రదర్శిస్తూ మర్యాద లేకుండా వ్యవహరిస్తున్నారన్నారు. వయసు, తారతమ్యం లేకుండా కర్కశంగా వ్యవహరిస్తున్నారన్నారు. వైకాపా ప్రభుత్వంలో పోలీసుల చర్యలు ప్రజలకు ఇబ్బందిగా మారాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని లేదంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. సామరస్యంగా నిరసన తెలిపే తమపై పోలీసులు దౌర్జన్యంగా వ్యవహరించడం తన రాజకీయ జీవితంలో ఎన్నడూ చూడలేదన్నారు. కార్యక్రమంలో బండ్లమూడి బాబూరావు, పఠాన్ అహ్మద్‌ఖాన్, వడ్రాణం హరిబాబు, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, ఎద్దు సోంబాబు, మాదల వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణచౌదరి, బొర్రు రామారావు, మండవ గౌతమ్, ఆకుల సాంబశివరావు, యరసాని శ్రీరామమూర్తి, నన్నపనేని ప్రభాకరరావు, పాములపాటి సాయికృష్ణ, బండారు వంశీకృష్ణ, పిన్నమనేని కోటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## బ్యాంకుల్లో సైబర్ నేరాలు: లబోదిబోమంటున్న ఖాతాదారులు

**కారంపూడి, ఏప్రిల్ 17 ప్రభాతవార్తః** సైబర్ నేరాలు పట్టణం నుంచి పల్లెలకు పాకాయి. కారంపూడిలో సైబర్ నేరగాళ్లు నిఘా వేశారు. ఖాతాదారుల ఖాతాల నుంచి నగదును చాకచక్యంగా మాయం చేస్తున్నారు. గతంలో ఆంధ్రాబ్యాంకులో సైబర్ నేరగాళ్ల నగదును మాయం చేయగా, సోమవారం కారంపూడి ఎస్‌బీఐలో చింతపల్లి గ్రామానికి చెందిన ఎలక్ట్రికల్ ఉద్యోగి కామేశ్వరరావు ఖాతాలోని రూ. 48 వేలను మాయం చేశారు. సైబర్ నేరగాళ్ల ఏఈపీఎస్‌సీఎస్‌పీ ఔట్ లెట్ ద్వారా పలుసార్లు నగదును నేరగాళ్ల ఖాతాను బదిలీ చేసుకోవడం జరిగింది. నగదు మాయమైన విషయాన్ని కామేశ్వరరావు ఎస్‌బీఐ మేనేజర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక టీం ద్వారా విచారించి నగదు ఖాతాలో జమ అయ్యేలా చూస్తామని హామీనిచ్చారు. ఖాతాదారులు ఎంఆధార్ యాప్ ద్వారా ఆధార్ నంబరు, బయోమెట్రిక్ లాక్ చేసుకోవడం వలన సైబర్ నేరాలు తగ్గుతాయని చెప్పారు.

## ఆస్తి వివాదంలో మహిళ హత్య

**కారంపూడి, ఏప్రిల్ 17 ప్రభాతవార్తః** ఆస్థి వివాదంలో మహిళ దారుణహత్యకు గురైన సంఘటన మండలంలోని ఒప్పిచర్లలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చిరుమామిళ్ల రామకోటమ్మ (47) ఆమె భర్త రామయ్య, మరిది అనంతరామయ్యలు అన్నదమ్ములు. వారి తండ్రి గతేడాది మృతి చెందడంతో ఆస్థి విషయంలో అన్నదమ్ముళ్లకు వివాదం ఉన్న నేపథ్యంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో అనంతరామయ్య ఇంట్లోకి వెళ్లి రామకోటమ్మతో వివాదానికి దిగాడు. ఆమెను తీవ్రంగా గాయపరిచాడు. గాయపడిన ఆమెను గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్తుండగా మార్గ మధ్యంలో మృతిచెందింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## బ్రహ్మారెడ్డి జన్మదిన వేడుకలకు పార్టీశ్రేణుల సన్నాహాలు

**-వేడుకలను అడ్డుకునేందుకు పోలీసులు కుట్ర: తెదేపా నేతల ఆరోపణ**

**మాచర్ల, ఏప్రిల్ 17 ప్రభాతవార్తః** మాచర్ల నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం నిర్వహించేందుకు పార్టీశ్రేణులు సమాయత్తం అయ్యాయి. పట్టణ శివారులో పదెకరాల విస్తీర్ణంలో ఏర్పాట్లను సిద్ధం చేశారు. భారీ బహిరంగ సభకు ఏర్పాటు పూర్తిచేశారు. పది వేల మందికి పైగా భోజనాలు సిద్ధం చేయటం జరిగిందని నేతలు తెలిపారు. పార్టీ జిల్లా స్థాయి నేతలు హాజరవుతుండడంతో సంబరాలు అంబరాన్ని అంటేలా పార్టీశ్రేణులు సిద్ధమయ్యారు.



**దుర్గి నుంచి భారీ ర్యాలీగా..**

బ్రహ్మారెడ్డి మొదటగా మండల కేంద్రమైన వెల్దుర్తిలో తన తండ్రి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి నాగిరెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పించనున్నారు. అటు నుంచి మండల కేంద్రమైన దుర్గికి చేరుకుంటారు. అక్కడి నుంచి పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా సభా ప్రాంగణానికి చేరుకోనున్నారు.

**తెదేపా ముఖ్య నేతలపై బైండోవర్ కేసులు**

కాగా టీడీపీకి చెందిన పలువురు ముఖ్య నేతలపై పట్టణ పోలీసులు బైండోవర్ కేసులు నమోదు చేశారు. పోలీస్‌స్టేషన్‌కు పిలిచి వారిని బైండోవర్ చేశారు. గతేడాది డిసెంబర్‌లో జరిగిన వైసీపీ, టీడీపీ ఘర్షణను చూపుతూ 23 మంది ముఖ్య నేతలను బైండోవర్ చేశారు. మండలంలో 30 యాక్టు అమలులో ఉందని, ర్యాలీలు నిర్వహించడానికి వీల్లేదని పోలీసులు చెప్పారు. గత ఏడాది ఘర్షణ జరిగిన తరువాత తెదేపా ఆధ్వర్యంలో ర్యాలీకి పిలుపు ఇవ్వటం ఇదే తొలిసారి కాగా, దీన్ని అడ్డుకునేందుకు పోలీసులు యత్నిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. అధికార పార్టీ నేతలు రైతు సంబరాల పేరిట పట్టణంలో ర్యాలీలు జరిపినప్పుడు లేని 30 యాక్టు ఇప్పుడేందుకు వర్తిస్తుందని ప్రశ్నిస్తున్నారు. కాగా గ్రామాల్లోని పార్టీ నేతలకు సైతం పోలీసులు 149సి కింద నోటీసులు అందించారు. దీంతో ఒక్కసారిగా ఉత్కంఠ రేగింది. మంగళవారం బ్రహ్మారెడ్డి జన్మదిన వేడుకలను అడ్డుకునేందుకు పోలీసులు కుట్ర పన్నుతున్నారని పలువురు తెదేపా నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం మాచర్లలో హాట్‌టాపిక్‌గా మారింది

## చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్‌చే ఇఫ్తార్ విందు

**మాచవరం, ఏప్రిల్ 17 ప్రభాతవార్తః** పట్టంలతోని మదీనామసీదులో సోమవారం చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన రంజాన్ మాసం ఉపవాస దీక్షల సందర్భంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు. సాయంత్రం సమయాన ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఉపవాసం విరమించి మిఠాయిలు పంచారు. డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపవాస దీక్షలోని ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌ను ముస్లిం పెద్దలు దుశ్శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బండారు చిరంజీవి, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.



## దేవాదాయశాఖ కమీషనర్‌ను కలసిన ఈవోల సంఘం అధ్యక్షులు

**దుర్గి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** దేవాదాయశాఖ కమీషనర్ యస్.సత్య నారాయణను సోమవారం రాష్ట్ర దేవాదాయశాఖ కార్యనిర్వహణశాఖ అధికారుల సంఘం అధ్యక్షులు, శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి కార్యనిర్వహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబులు మర్యాదపూర్వకంగా కలిశారు. కమీషనర్‌గా నూతన బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణను సంఘ సభ్యులతో కలిసి శాలువాలు, పూలదండలతో సత్కరించి అమ్మవారి జ్ఞాపికను అందచేశారు. ఆలయాలకు సంబంధించిన అభివృద్ధి పనులపై ఆయనతో చర్చించారు. కమీషనర్‌ను కలిసినవారిలో సత్యప్రసాద్, కృష్ణారెడ్డి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధాశ్రమంలో అన్నదానం

**దుర్గి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** ఆత్మకూరు శ్రీకాశీనాయన వృద్ధాశ్రమంలోని వృద్దులకు సోమవారం అన్నదానం జరిగింది. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆ పార్టీనేతలు ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. బ్రహ్మారెడ్డి జన్మదినం మంగళవారం అయినప్పటికీ ముందస్తుగా ఆశ్రమంలోని వృద్దులకు అన్నదానం నిర్వహించి జన్మదిన కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సూరె వెంకటేశ్వర్లు, మాగులూరి నారయ్య, మేకల దాసు, ఆకుల చెన్నయ్య, ఓర్సు కోటేశ్వరరావు, మహిళా నాయకురాలు శాంతి తదితరులు పాల్గొన్నారు.



## మా నమ్మకం నువ్వే జగన్

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని దివ్యాంగుల పల్నాడు జిల్లా అధ్యక్షులు కర్నాటి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక 33వ వార్డు ఇన్‌చార్జి ఎం.రాం బాబు ఆధ్వర్యంలో జరుగుతున్న జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమం విజయవంతంగా జరుగుతుందని కర్నాటి కృష్ణమూర్తి ఈ సందర్భంగా తెలియజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు అన్ని వార్డులలో ఈ కార్యక్రమం ప్రతి ఇంటికి వెళ్తుందన్నారు. నూటికి నూరు శాతం జగనన్న పథకాలు అమలు చేస్తున్నట్లు తెలియజేశారు. అదే విధంగా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించే విధంగా వివరాలు తీసుకొని అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామన్నారు. టిడిపి హయాంలో వికలాంగులకు పించన్ పంపిణీ నాలుగైదు నెలలకు ఒకసారి జరిగేదని గుర్తు చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హ్యాట్రిక్ విజయాన్ని అందించేందుకు కృషి చేస్తున్నట్లు వైకాపా పల్నాడు జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షులు కర్నాటి కృష్ణమూర్తి తెలియజేశారు.



## ఎంపిఎం ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

**నరసరావుపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** ఎంపిఎం ఫార్మసీ కళాశాలలో జోడాస్ ఎక్స్‌పోయిమ్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాంగణ ఎంపికలను సోమవారం నిర్వహించింది. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు, ప్రిన్సిపాల్ ఎం.ప్రసాదరావు, డాక్టర్ వి.సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. చివరి సంవత్సరం బిఫార్మసీ, ఫార్మా-డి, సైన్స్ బ్యాక్‌గ్రౌండ్‌తో చదువుకుంటున్న విద్యార్థులకు ఇంటర్వ్యూ నిర్వహించారు. వంద మంది విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో పాల్గొన్నారని సంస్థ ప్రతినిధి గంగరాజు తెలిపారు. సుమారు 40 మంది విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరిగిందని ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు తెలియజేశారు.



# తైవాన్ జలసంధిలో అమెరికా యుద్ధనౌక

**తైపేయి, ఏప్రిల్ 17:** అమెరికా నావికాదళం యుద్ధనౌఐకలు యుఎస్ఎస్ మిలియస్ తైవాన్ జలసంధిగుండా ప్రయాణించింది. ఇప్పటికే తైవాన్‌పై యుద్ధానికి సన్నద్ధం అవుతున్న చైనా,



తైవాన్‌చుట్టూ విమానాల విన్యాసాలు, సైనిక చర్యలకు సిద్ధం అవుతున్నతరుణంలో అమెరికా యుద్ధనౌక తైవాన్‌జలసంధిగుండా ప్రయాణించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. తైవాన్ తమ ప్రాదేశిక ప్రాంతమని చైనా వాదనలు ఇప్పటికీ వినిపిస్తూనే ఉంది. తైవాన్‌లో మూడురోజులపాటు విన్యాసాలుకూడా జరిపి దేశప్రజల్లో ఆందోళనలను రేకెత్తించింది. ద్వీపకల్పదేశాన్ని స్తంభింపచేసే లక్ష్యంతోనే చైనా యుద్ధ విన్యాసాలుచేస్తుందని అమెరికా ఇప్పటికీ ఆరోపిస్తూనే ఉంది. తైవాన్ అధ్యక్షురాలు త్సాయ్ ఇన్‌వెన్ ఇటీవలే అమెరికాప్రతినిధులసభ స్పీకర్ కెవిన్ మెక్‌కార్తీని కలిసి చర్చలుజరపడం కూడా చైనాకు సుతరామూ ఇష్టంలేదు. అయితే అమెరికా యుద్ధనౌక నిత్యం నిర్వహించే కసరత్తులో భాగంగానే తైవాన్ జలసంధిలోప్రయాణించిందని, అక్కడ లోతైన సముద్రం కావడంతో ఆప్రాంతం గుండా వెళుతుందని అంతర్జాతీయ చట్టాలకు లోబడే తమనౌక ఆప్రాంతంలో సంచరించిందని అమెరికా నావికాదళం ప్రకటించింది.

ఇండోపసిఫిక్‌ప్రాంతంలో స్వేఛ్ఛా వాణిజ్య విస్తరణ, జలరవాణాకు ఆటంకాలు ఎదురుకాకుండాచూసేందుకు అమెరికా కట్టుబడి ఉందని ఇప్పటికేప్రకటించింది. అందులోభాగంగానే ఇపుడు తైవాన్ జలసంధిగుండా యుద్ధనౌక ప్రయాణించిందని తైవాన్ పాలకులు పేర్కొంటున్నారు.

# బాంబుల తయారీదిట్ట 'గుడ్డుముస్లిం' పై యుపి పోలీస్ ఫోకస్

**లక్నో,ఏప్రిల్ 17:** గ్యాంగ్‌స్టర్ రాజకీయ నేత ఆతిక్ అహ్మద్ సోదరుల హత్యతర్వాత ఆనాటి ఉమేష్‌పాల్ హత్యకేసుకు సంబంధించి గుడ్డుముస్లిం అనే వ్యక్తిపైనే ఇపుడు యుపి పోలీసులు ఫోకస్‌పెంచారు. గ్యాంగ్‌స్టర్ ఆతిక్ మహ్మద్‌కు కీలకంగా పనిచేసిన గుడ్డుముస్లిం ఉమేష్‌పాల్ ఎఫ్ఐఆర్‌లో ఉన్న నిందితులు పదిమందిపేర్లలో ఈతని పేరుకూడా ఉంది. వారిలో ఆరుగురు చనిపోగా గుడ్డుముస్లింతోపాటు నలుగురు నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. ఉమేష్‌పాల్‌ను ప్రయాగరాజ్‌లోనే కాల్చి చంపారు. సిసిటివి కేమేరాల్లో ఈ హత్య కూడా రికార్డు అయింది. రెండు రోజుల క్రితం ఆతిక్ సోదరులను హత్యచేసిన తర్వాత ఇపుడు గుడ్డుముస్లిం పేరు తెరపైకి వచ్చింది. ఆతిక్‌సోదరుడు అష్రాఫ్ అసలు బాంబుల తయారీ గుడ్డుముస్లిం అని చెపుతుండగానే ఆతనిపై బుల్లెట్ల వర్షం కురిసింది. ఇద్దరు చనిపోవడం ఆపై విచారణకమిటీ ఏర్పాటుచేయడం అంతా తెలిసిందే. అయితే వారినోట వినిపించిన గుడ్డుముస్లిం చిన్ననాటినుంచే నేరాల్లో ఆరితేరినట్లు తేలింది. 1977 బ్యాచ్ పోలీస్ అధికారి మాజీ డిజిపి బ్రిజ్‌లాల్ గుడ్డుముస్లిం చరిత్ర మొత్తం వెల్లడించారు. బాంబులు చేయడంలో సిద్ధహస్తుడు, బైక్‌పై వెళుతుండగానే అప్పటికప్పుడు బాంబులు తయారుచేసి గురిచూసి విసిరేయ గల సమర్థుడు. ఉత్తరప్రదేశ్‌లో ఉన్న అనేక క్రిమినల్ గ్యాంగులతో సంబంధాలున్నాయి. ఆతిక్‌సోదరుల హత్యలో గుడ్డుఇపుడు స్థావరాలు మారుస్తున్నాడు. తాజాగా ఆతడు కర్ణాటకలో ఉన్నట్లు తేలింది. అలహాబాద్‌లో పుట్టిన గుడ్డుముస్లిం లక్నోకు వెళ్లాడు. పిన్న వయసులోనే నేర గాళ్లతో సంబంధాలున్నాయి. 1997లో ఒక పిఇటిని హత్యచేసిన కేసులో అరెస్టు అయ్యాడు. అయితే సాక్ష్యాలు లేక విడుదలయ్యాడు. రకరకాల నేరాలతో సంబంధం ఉండటంతో గుడ్డూ బీహార్‌కు పరార్ అయ్యాడు. తర్వాత 2001లో పోలీసులు అరెస్టుచేసారు. జైలులో ఉన్న గుడ్డును ఆతిక్ అహ్మద్ విడిపించడంతో ఆతడికి విధేయుడిగా మారాడు. ఉమేష్‌పాల్ హత్యకేసులో కూడా గుడ్డుపాల్గొన్నాడు. గుడ్డు అనారోగ్యం పాలయిన కాలంలో ఆతిక్ ఆతడికి ఎనిమిది లక్షలుసాయంచేసాడు. ఆ సాయంతో మరువలేని కృతజ్ఞతను పెంచుకున్న గుడ్డుముస్లిం ఉమేష్‌పాల్ హత్యకు పేలుడు సామగ్రిని తయారుచేసి ఇచ్చాడు. గ్యాంగ్‌స్టర్ల వ్యూహాలు ఎలా ఉంటాయన్నది గుడ్డుకు మొత్తం తెలుసు. ఆతిక్‌కోసం మారణాయుధాలను పంజాబ్ మీదుగా రవాణాచేసి అందచేసే వాడని అంచనా. ఆతిక్ భార్య షైం ఝిష్టాప్రవీణ్‌ను కూడా అరెస్టుచేసేందుకు యోచిస్తున్నారు. గుడ్డుముస్లింను అరెస్టుచేస్తే ఆతిక్ భార్య ఆచూకీ తెలుసుకోవచ్చని అంచనా. బాంబుల తయారీలో దిట్ట అయిన గుడ్డుముస్లిం బుల్లెట్లతో కాకుండా బాంబులు గురిపెట్టి విసిరి హత్యలు చేయడంలో అందెవేసిన చేయిగా మారాడు. అనేక మాఫియాడాన్లకోసం పనిచేసాడు. వారిలో ధనంజయ్‌సింగ్, అభయ్‌సింగ్; ముఖ్తార్ అన్సారిలకు కూడ ఆపనిచేసాడు. గడచిన పదేళ్లుగా ఆతిక్ అహ్మద్‌కు పనిచేస్తున్నాడు. లక్నోలో సంచలనం కలిగించిన పీటర్‌గోమ్స్ హత్యకేసులో కూడా గుడ్డుముస్లిం పేరు ఉంది. గత ఫిబ్రవరిలో జరిగిన ఉమేష్‌పాల్, ఆయన గన్‌మెన్ల హత్యకేసు తర్వాత రెండు నెలల్లోపే కేసులో నిందితులుగా ఉన్న ఆతిక్ గ్యాంగ్ మెజార్టీ సభ్యులు హతమయ్యారు. ఆతిక్ అహ్మద్, సోదరుడు అష్రాఫ్, కుమారుడు అసద్, సహచరులు అర్బాజ్, విజయ్‌చౌదరి అలియాస్ ఉస్మాన్, గులామ్ హసన్‌లు ఎన్‌కౌంటర్లలో హతులయిన సంగతి తెలిసిందే.



# జనాభా సర్వేతో పాటు కులగణన కూడా తక్షణమే చేపట్టాలి

## ప్రధాని మోడీకి ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే లేఖ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** దశాబ్దానికి ఒకపర్యాయంజరిగే జనాభా సర్వేతోపాటు కులగణనను కూడా తక్షణమే నిర్వహించాలని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ప్రధాని నరేంద్రమోడీకి లేఖరాసారు. ఇప్పటివరకూ కులగణన సర్వే జరక్కపోవడంతో క్షేత్రస్థాయికి ప్రభుత్వం అందించే వివిధ సామాజిక ఫలాలు చేరడంలేదని, అందువల్ల సామాజిక న్యాయం కూడా వారికి చేరువ కావడంలేదని ప్రత్యేకించి ఒబిసి కులాలకు తీరని అన్యాయం జరుగుతోందని ఖర్గే పేర్కొన్నారు. కులాల వారీగా జనాభా వివరాలను అప్‌డేట్‌చేయాలని, అంతకుముందు ఉభయసభల్లో కూడా ఈ డిమాండ్‌ను లేవనెత్తానని ఆయన తన లేఖలో గుర్తుచేసారు. ఇతర విపక్ష పార్టీల నాయకులుసైతం ఈ అంశాన్ని ప్రస్తావించారని, కాంగ్రెస్ అధ్యక్ష హోదాలో ఈ లేఖను రాస్తున్నట్లు ఖర్గే తెలిపారు. యుపి ప్రభుత్వం సామాజిక ఆర్థిక కుల గణను 2011: 12 సంవత్సరంలో నిర్వహించిందని,ఈ సర్వేలో 25 కోట్ల కుటుంబాలు లబ్దిపొందాయన్నారు. అనేక కారణాలకారణంగా ఈ కులాల జనాభా వివరాలను అధికారికంగా ప్రకటించలేక పోతున్నారని, కాంగ్రెస్, ఇతర ఎంపిలు కూడా ఈ జనాభా వివరాలను ప్రకటించాలని కోరుతున్నా ఇప్పటికీ వెలుగులోకి రాలేదన్నారు. 2014నుంచి కులగణన కులాల జనాభా వివరాలు వెలుగులోకి రావాలనిసూచించినట్లు తెలిపారు. సమగ్ర కుల జాబితాలవల్ల ప్రత్యేకించి ఒబిసిలకు ఎంతో మేలుజరుగుతుందని, ఈ సర్వే చేయాల్సిన బాధ్యత కేంద్రానిదేనని ఖర్గే గుర్తుచేసారు. అలాగే పదేళ్లకోసారి జరిగే జనాభాసర్వేను కూడా 2021లో నిర్వహించాల్సి ఉందని, అయినా ఇప్పటికీ నిర్వహించలేదన్నారు. వెంటనే సమగ్ర కుల సర్వేను నిర్వహించాలని, జనాభా సర్వేలో అంతర్భాగంగా ఈ సర్వేకూడా వెంటనే నిర్వహించాలనికోరారు.

అలాగే కోలార్‌లో రాహుల్‌గాంధీ తన ప్రసంగంలో 2011లో నిర్వహించిన కుల సర్వే వివరాలనుకూడా వెల్లడించాలని, అలాగే రిజర్వేషన్లపై ఉన్న 50శాతం పరిమితిని కూడా ఎత్తివేయాలని డిమాండ్‌చేసారు. 2011లో యుపి ప్రభుత్వం కులాల సర్వే నిర్వహించిందని అన్ని కులాలకు చెందిన వివరాలను సమీకరించిందని ఆయన చెపుతూ ఒబిసిలపై ప్రేమను ఒలకబోస్తున్న ప్రధాని మోడీ వెంటనే ఆ డేటాను బహిరంగపరచాలని డిమాండ్‌చేసారు. ఒబిసిలు ఎంతమంది ఉన్నారనేది దేశాలనికికూడా తెలియాని దళితులు, గిరిజనులు ఉన్నట్లే ఒబిసిలు ఎంతమంది ఉన్నారన్నది కూడా జాతిమొత్తానికి తెలియాల్సి ఉందన్నారు. కర్ణాటకకు సంబంధించిన ఎన్నికల ప్రచారాన్ని రాహుల్ కోలార్‌నుంచే ప్రారంభించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 9108, మృతులు 24

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,48,27,226

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్17: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 9,108కేసులు నమోదయ్యాయి. మృతి 24 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,48,27,226కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,35,772మంది కోలుకోగా 60,313మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,141కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.68 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,55,839కి చేరగా,80,01,444మంది వరకు కోలుకున్నారు.1,48,479మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,68,970కి చేరింది.అందులో 67,77,433మంది కోలుకున్నారు.71,689మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,82,067కి చేరింది.అందులో 40,39,656 మంది కోలుకున్నారు.40,335మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,02,215కి చేరింది.అందులో 35,60,964 మంది కోలుకున్నారు.

# దీదీకి మరోసారి షాకిచ్చిన సిబిఐ.. ఎమ్మెల్యే అరెస్ట్

**కోల్‌కతా, ఏప్రిల్ 17:** పశ్చిమ బెంగాల్‌లో మరోసారి రాజకీయం వేడెక్కింది. బెంగాల్‌లో టీచర్స్ రిక్రూట్‌మెంట్ కుంభకోణంలో సిబిఐ విచారణలో భాగంగా టిఎంసి ఎమ్మెల్యే జిబాన్ కృష్ణ సాహను అరెస్టు చేశారు. దీంతో ఈ కేసులో ఇప్పటి వరకు ముగ్గురు టిఎంసి నేతలు అరెస్ట్ అయ్యారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే అరెస్ట్ ఘటన రాష్ట్రంలో హాట్‌టాఫిక్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. బెంగాల్‌లో టీచర్ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి కోల్‌కతా హైకోర్టు ఆదేశాలతో సిబిఐ కేసు నమోదు చేసింది. ఈక్రమంలో బుర్ద్వాన్‌లోని టిఎంసి ఎమ్మెల్యే జిబాన్ కృష్ణ సాహా నివాసాలపై సిబిఐ ప్రత్యేక బృందం దాడులు చేసింది. అనంతరం జిబాన్‌ను సిబిఐ స్పెషల్ టీమ్ దాదాపు 65 గంటలు అంటే ఏప్రిల్ 14 నుంచి మూడు రోజుల పాటు విచారించింది. విచారణ తర్వాత జిబాన్ కృష్ణను అరెస్ట్ చేస్తున్నట్లు సిబిఐ స్పష్టం చేసింది. అయితే విచారణ సందర్భంగా జిబాన్ తమకు సహకరించలేదని అధికారులు తెలిపారు. అంతకుముందు కేంద్ర భద్రతా బలగాలతో పాటు సిబిఐ బృందం ముర్షిదాబాద్ జిల్లాలోని ఆయన నివాసానికి చేరుకుంది. అభ్యర్థుల రిక్రూట్‌మెంట్‌కు సంబంధించిన అనేక నేరారోపణ పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ దాడిలో ప్రభుత్వ పాఠశాలల్లో రెండు సెక్షన్ల రిక్రూట్‌మెంట్ కోసం రాత పరీక్షల అడ్మిట్ కార్డులతో సహా అనేక నేరారోపణ పత్రాలను సిబిఐ అధికారులు సీజ్ చేశారు. దీనికి సంబంధించిన రికార్డులను కలిగి ఉన్న డైరీని కూడా స్వాధీనం చేసుకున్నట్లు సిబిఐ వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా, సిబిఐ దాడుల సందర్భంగా ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. తన ఇంట్లో విచారణ సందర్భంగా జిబాన్ వాష్‌రూమ్‌కు వెళ్లడానికి అనుమతి తీసుకున్నాడు. తర్వాత అతను అకస్మాత్తుగా తన నివాసం పక్కనే ఉన్న చెరువు వైపునకు వెళ్లి తన ఫోన్లను అందులోకి విసిరేశాడు. దీంతో అధికారులు షాకయ్యారు. ఇక బెంగాల్‌లో టీచర్స్ రిక్రూట్‌మెంట్ స్కామ్‌లో ఇప్పటికే సిఎం మమతా బెనర్జీకి షాక్ తగిలింది. టిఎంసి నేతలు సాహా మాణిక్ భట్టాచార్య, పార్థా చటర్జీ అరెస్ట్ అయిన విషయం విదితమే. తాజాగా ఆ లిస్ట్‌లోకి మరో ఎమ్మెల్యే జిజాన్ కూడా చేరారు.





# ఆ నలుగురు జవాన్లను కాల్చింది సైనికుడే బఠిండా ఘటనలో నిందితుడి అరెస్టు

**ఛండీగఢ్, ఏప్రిల్ 17:** పంజాబ్‌లోని అత్యంత కీలకమైన బఠిండా సైనిక స్థావరంలో ఇటీవల చోటు చేసుకున్న కాల్పుల ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనలో దర్యాప్తు చేపట్టిన పంజాబ్ పోలీసులు, సోమవారం ఓ జవానును అరెస్టు చేశారు. ఈ మేరకు బఠిండా సీనియర్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ గుల్నీత్ సింగ్ ఖురానా వెల్లడించారు. ఈ కేసులో తొలుత తమను తప్పుదోవ పట్టించిన సైనికుడే అసలు నిందితుడని, అతడే కాల్పులకు పాల్పడినట్లు ఖురానా తెలిపారు. ఈ మేరకు సైనిక స్థావరంలో గన్నర్‌గా విధులు నిర్వహిస్తున్న మోహన్ దేశాయ్ అనే సైనికుడిని ఈ కేసులో అరెస్టు చేసినట్లు వెల్లడించారు. వ్యక్తిగత కారణాలతోనే నిందితుడు ఈ కాల్పులకు పాల్పడ్డారు. మృతి చెందిన జవాన్లతో ఇతడికి వ్యక్తిగత వైరం ఉంది అని ఎస్ఎస్పీ పేర్కొన్నారు. ఏప్రిల్ 12వ తేదీ తెల్లవారుజామున బఠిండా సైనిక స్థావరంలో చోటు చేసుకున్న కాల్పుల ఘటనలో నలుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఈ ఘటనపై పంజాబ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనలో సాక్షిగా ఉన్న మేజర్ అషతోశ్ శుక్లా వాంగ్మూలం ఆధారంగా పంజాబ్ పోలీసులు ఇద్దరు వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. నలుగురు అనుమానిత జవాన్లను అదుపులోకి తీసుకుని విచారించారు. ఈక్రమంలోనే మోహన్ దేశాయ్‌ను విచారించగా, అతడు నేరాన్ని అంగీకరించినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. వ్యక్తిగత తగాదాల కారణంగానే తన సహోద్యోగులను కాల్చినట్లు మోహన్ విచారణలో అంగీకరించినట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. మిలిటరీ స్టేషన్‌లోని శతఘ్ని విభాగానికి చెందిన బ్యారెక్స్‌లో నలుగురు జవాన్లు నిద్రిస్తుండగా, ఈ కాల్పు ఘటన చోటు చేసుకుంది. కాగా కాల్పుల తర్వాత బ్యారెక్స్ నుంచి కుర్తా-పైజామా ధరించి, ముఖానికి మాస్కులు పెట్టుకుని ఇద్దరు వ్యక్తులు బయటకు వచ్చినట్లు చెప్పింది మోహనే. నిందితుల్లో ఒకరి చేతిలో ఇన్సాస్ రైఫిల్, మరొకరి చేతిలో గొడ్డలి ఉండడం తాను చూశానని మోహన్ ఆర్మీ అధికారులకు చెప్పడం విశేషం. ఈ కాల్పుల ఘటనలో సాగర్ బన్నె (25), కమలేశ్ (24), యోగేశ్ కుమార్.జె(24), సంతోష్ ఎం.నగరాల్(25) ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఇద్దరిది కర్ణాటక కాగా, మరో ఇద్దరిది తమిళనాడు. బఠిండా స్థావరం దేశంలోనే అతిపెద్ద సైనిక స్థావరాల్లో ఒకటి. ఇక్కడ 10వ కోర్ కమాండ్‌కు చెందిన దళాలున్నాయి.

# ప్రపంచంలో అతి పొడవైన మహిళ ఐదు గిన్నిస్ రికార్డులు, వెబ్ డిజైనర్‌గా ఉద్యోగం

**అంకారా, ఏప్రిల్ 17:** టర్కీకి చెందిన రుమేసాగెల్గీ(26) ప్రపంచంలోనే అతి పొడవైన మహిళగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో చోటు దక్కించుకున్నారు. టర్కీలోని సఫ్రన్‌బోలు జిల్లాలో 1997, జనవరి 1న జన్మించిన ఆమె ఎత్తు 7 అడుగుల 7 అంగుళాలు. కేవలం ఎత్తయిన మహిళగానే కాకుండా పొడవైన చేతులు, పొడవైన వేళ్లు, పొడవైన వెన్నెముకలాంటి ఐదు ప్రపంచ రికార్డులు ఆమె పేరిట నమోదయ్యాయి. నాలుగు నెలల చిన్నారిగా ఉండగానే ఆమె వీవర్స్ సింద్రోమ్తో బారిన పడ్డారు. ఈ జన్యుపరమైన సమస్య వల్ల ఆమె ఎముకల్లో విపరీతమైన పెరుగుదల కనిపించింది. ఈ సింద్రోమ్ బారిన పడ్డవారిలో ముఖం, పాదాలు ఎక్కువగా సాగిపోతాయి. గొంతు బొంగురుగా వినిపిస్తుంది.



మెదడుపైనా ప్రభావం చూపుతుంది. కండరాలు వదులుగా ఉంటాయి. రుమేసాకు ఆరేళ్ల వచ్చేసరికి 5.8 అడుగుల ఎత్తు పెరిగింది. ప్రపంచంలో ఈ వ్యాధిన పడినవారు 50మంది మాత్రమే ఉన్నారు. అధిక ఎత్తు కారణంగా రుమేసా వెన్నెముక ఓవైపు వంగిపోయింది. దాంతో, ఆమె నడవడం కూడా కష్టంగా మారింది. వైద్యులు ఆమెకు కొన్నిచోట్ల రాడ్లు, స్క్రూలు అమర్చారు. ఆమె విద్యాభ్యాసమంతా ఇంటి వద్దే సాగింది. దాంతో, స్నేహితులతో ఆడుకోలేకపోయింది. అయితే, ఆమె తన మంచితనంతో ఎందరినో స్నేహితులుగా చేసుకున్నారు. ఆమె ఎక్కువసేపు కూర్చోవడమూ ఇబ్బందికరమే. దాంతో, ఆమె కోసం ప్రత్యేకంగా ఓ వ్యాన్‌ను ఆమె కుటుంబసభ్యులు తయారు చేయించారు. అందులోనే పడక ఏర్పాట్లు చేశారు. టర్కిష్ ఎయిర్‌లైన్స్ రుమేసా ప్రయాణం కోసం 6 సీట్లను ఓ స్ట్రెచర్‌లా తయారు చేసింది. ఆరోగ్య సమస్యలు ఎన్ని ఉన్నా రుమేసా తన చదువును నిర్లక్ష్యం చేయలేదు



# 130 మంది ఉక్రెయిన్ యుద్ధఖైదీల విడుదల

**కీవ్, ఏప్రిల్ 17:** సంప్రదాయిక ఈస్టర్ పండుగను పురస్కరించుకొని 130మంది ఉక్రెయిన్ యుద్ధ ఖైదీలను రష్యా విడుదల చేసింది. ఈ విషయాన్ని ఉక్రెయిన్ అధికారులు ధ్రువీకరించారు. వీరిలో చాలామంది బఖ్‌ముత్ ముట్టడి సందర్భంగా రష్యా సైన్యానికి చిక్కినవారే. ఇందుకు బదులుగా రష్యాకు చెందిన ఎంతమంది యుద్ధ ఖైదీలను ఉక్రెయిన్ విడుదల చేసిందన్నది వెల్లడించలేదు.

కాగా, ఇటీవల జరిగిన యుద్ధ ఖైదీల మార్పిడిలో ఇదే భారీ సంఖ్య అంటున్నారు. గత వారం 106మంది యుద్ధ ఖైదీలను ఉక్రెయిన్ విడుదల చేయగా, అందుకు బదులుగా 100మంది ఉక్రెయిన్ యుద్ధ ఖైదీలను రష్యా విడుదల చేసింది.

శుక్రవారం తమ సైన్యానికి చెందిన 82 మృతదేహాలను కూడా రష్యా అప్పగించిందని ఉక్రెయిన్ వెల్లడించింది.

# మెక్సికో రిసార్టులో కాల్పులు, ఏడుగురి మృతి

**మెక్సికో సిటీ, ఏప్రిల్ 17:** మెక్సికోలోని ఓ రిసార్టులో సాయుధ దుండగులు జరిపిన కాల్పుల్లో ఏడుగురు చనిపోయారు. మృతుల్లో ఓ ఏడేళ్ల చిన్నారి, ముగ్గురు మహిళలున్నారు. మృతులంతా సెలవు రోజుల్ని సంతోషంగా గడిపేందుకు రిసార్టుకు వచ్చినవారే. సెంట్రల్ మెక్సికోలోని హువానాజువాటో రాష్ట్రం కోర్టజార్‌లోని లాపాల్మా రిసార్టులో ఈ ఘటన జరిగింది. రిసార్టులోకి వచ్చినవారు సరదాగా గడుపుతుండగా.. తుపాకులతో ప్రవేశించిన దుండగులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఏడుగురు చనిపోగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. మిగతావారు భయంతో అక్కడి నుంచి పరుగుతీశారు. దుండగులు రిసార్డులోని ఓ స్పా దుకాణాన్ని ధ్వంసం చేశారు. మెక్సికోలో అప్పుడప్పుడూ డ్రగ్స్ ముఠాల మధ్య ఆధిపత్యం కోసం కాల్పుల ఘటనలు జరగడం తెలిసిందే. తాజా ఘటనలో దుండగులు ఎవరు..? ఎందుకు ఈ కాల్పులకు పాల్పడ్డారన్నదానిపై స్పష్టత లేదు.

# కాంగ్రెస్ గూటికి మాజీ సిఎం జగదీశ్ శెట్టర్

**బెంగళూరు, ఏప్రిల్ 17:** బిజెపి సీనియర్ నేత, కర్ణాటక మాజీ సిఎం జగదీశ్ శెట్టర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్ కేటాయించలేదని బిజెపికి ఆదివారం రాజీనామా చేశారు. ఆ మరునాడే కాంగ్రెస్ తీర్థం పుచుకున్నారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్షుడు డికె శివకుమార్, సిద్ధరామయ్య, రణ్‌దీప్ సుర్జేవాలా సమక్షంలో హస్తం కండువా కప్పుకున్నారు. బెంగళూరులో ఈ చేరిక కార్యక్రమం జరిగింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కర్ణాటకలో క్షేత్రస్థాయిలో బిజెపి బలోపేతం కోసం చాలా ఏళ్లపాటు కృషి చేసిన తనకు, ఈ సారి టిక్కెట్ ఇవ్వకుండా దారుణంగా అవమానించడం షాక్‌కు గురిచేసిందిన జగదీశ్ శెట్టర్ పేర్కొన్నారు. ప్రతిపక్ష నేత, మాజీ సిఎం, పార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన తాను కాంగ్రెస్‌లో చేరడం చూసి చాలా మంది ఆశ్చర్యపోతున్నారని తెలిపారు. అలాగే తనను రాజీనామ చేయకుండా బిజెపిలో ఎవరూ బుజ్జగించే ప్రయత్నం కూడా చేయలేదని జగదీశ్ తెలిపారు. ఎలాంటి పదవి ఇస్తామని గానీ, పార్టీలో ఉండాలని గానీ ఏ స్థాయి నేత కూడా తనను సంప్రదించలేదని చెప్పారు. కాగా కర్ణాటకలో బిజెపికి వరుస షాక్‌లు తగులుతున్నాయి. టిక్కెట్ ఆశించి భంగపడ్డ సీనియర్ నేతలు పార్టీకి రాజీనామా చేస్తున్నారు. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్, జేడిఎస్‌లో చేరారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ మే 10న ఒకే విడతలో జరగనుంది. 13న కౌంటింగ్, ఫలితాలు ప్రకటిస్తారు.



# ప్రపంచదేశాల్లో 68.57 కోట్లకు చేరిన వైరస్ కేసులు 68.42 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఏప్రిల్ 17:** ప్రపంచదేశాల్లో కరోనా కొత్తకేసులు ఇప్పటికీ నమోదవుతూనే ఉన్నాయి. ఓపక్క వ్యాక్సిన్‌కార్యాచరణ కొనసాగుతున్నా కొత్త కొత్తఉపవేరియంట్లుపుట్టుకువస్తున్నాయి. ప్రపంచ దేశాల్లో సోమవారం నాటికి 68.57 కోట్లమందికి వైరస్ సోకి వారిలో 68.42 లక్షలమంది చనిపోయారు. మరో 39,547 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 65.84 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.83 కోట్లమందికికరోనాసోకి 20.35 లక్షలమంది చనిపోయారు. మరో 6410 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 24.41 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.87 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.59 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.25 లక్షలమంది చనిపోయారు. మరో 6802 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.16 కోట్లకుపైగా నమోదుకాగామరో 26.93 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.60 కోట్ల మందికి కరోనాసోకి వారిలో 15.23 లక్షలమంది చనిపోయారు. మరో 15,550 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.01 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.42 కోట్లమందికిపైగా ఇప్పటికీ ఆందోళనకం పరిస్థితుల్లోనే కొట్టుమిట్టాడు తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్కోల మొత్తం 6.84 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,166 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# కరోనాతో చనిపోయాడనుకున్న వ్యక్తి రెండేళ్ల తర్వాత ఇంటికి!

**భోపాల్, ఏప్రిల్ 17:** మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాకు చెందిన కమలేశ్‌పాటిదార్(35) రెండేళ్ల క్రితం కరోనాతో చనిపోయినట్లు ఆస్పత్రిలోని వైద్యులు తెలిపారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. దాంతో, కుటుంబసభ్యులు ఆస్పత్రి నుంచి స్వీకరించిన మృత దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. చనిపోయాడనుకున్న కమలేశ్ రెండేళ్ల తర్వాత తిరిగి ఇంటికి చేరుకున్నాడు. దాంతో, కుటుంబ సభ్యులు ఆశ్చర్యపోయారు. 2021లో కరోనా రెండో ఉధృతి సమయంలో కమలేశ్ కరోనా బారిన పడటంతో ఆయన్ని కుటుంబ సభ్యులు గుజరాత్‌లోని వడోదర ఆస్పత్రిలో చేర్చారు. ఆ తర్వాత కొన్నిరోజులకు కమలేశ్ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. అప్పటి నిబంధనల ప్రకారం మృతదేహానికి అక్కడే అంత్యక్రియలు నిర్వహించిన కుటుంబసభ్యులు.. ఆ తర్వాత తమ స్వస్థలానికి తిరిగి వెళ్లారు. ఈ సంఘటన జరిగిన రెండేళ్లకు కమలేశ్ తన సొంత గ్రామమైన కరోడ్క ఇంటికి వచ్చాడు.



# కల్తీమద్యం మృతుల కుటుంబాలకు రూ.4 లక్షలచొప్పున పరిహారం

## ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ వెల్లడి



**పాట్నా,ఏప్రిల్ 17:** రాష్ట్రంలోని తూర్పు చంపారన్‌జిల్లా మోతిహారివద్ద జరిగిన కల్తీ మద్యం సేవించి చనిపోయిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ నాలుగు లక్షల రూపాయలు చొప్పున పరిహారం చెల్లిస్తున్నట్లు ప్రకటించారు. సోమవారానికి ఈప్రాంతంలో మృతుల సంఖ్య 26కి పెరిగింది. వీరంతా కూడా ప్రమాదకరమైన కల్తీమద్యం సేవించినట్లు పోలీసులు తెలిపారు. గడచిన పదిగంటల్లోనే మరో నలుగురు మృతిచెందడంతో మృతులసంఖ్య 26కి పెరిగింది. ఈ ప్రాంత పరిధిలోని స్టేషన్ హౌస్ అధికారులను సస్పెండ్‌చేసినట్లు కూడా ప్రభుత్వంప్రకటించింది. ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందినవారే ఇలాంటి మరణాలకు లోనవుతున్నట్లు గుర్తించామని, ఇలాంటి కల్తీమద్యం సేవించకుండా ఉండేందుకే తాము మద్యనిషేధంప్రకటించినట్లు కుమార్ తెలిపారు. కుటుంబసభ్యులు లిఃతపూర్వకంగా అక్రమ మద్యంసేవించడంవల్లనే చనిపోయాడని జిల్లా మేజిస్ట్రేట్‌కు లేఖలు ఇవ్వాలని ఆయన సూచించారు. అలాగే వారు ఈకల్తీమద్యం ఎక్కడినుంచి కొనుగోలుచేసారన్న సమాచారం కూడా అందచేయాల్సి ఉంటుందని నితీష్ వెల్లడించారు. అలాగే కుటుంబసభ్యులుకూడా తాము మద్యం సేవించకుండా చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడా మద్యానికి బానిసలు కాకుండా చైతన్యపరుస్తామని ప్రతిజ్ఞచేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో మద్యం తయారీ, వినియోగం రెండింటిపైనా 2016 ఏప్రిల్‌నుంచి నిషేధం అమలవుతోంది. ముఖ్యమంత్రి సహాయనిధినుంచి ఈ పరిహారాల మొత్తం చెల్లించడం జరుగుతుందని నితీష్‌కుమార్ తెలిపారు. అలాగే తూర్పుచంపారన్‌పోలీసులు కూడా ఇప్పటివరకూ అక్రమ మద్యం విక్రయాలకు సంబంధించి 80 మందిని అరెస్టుచేసినట్లుప్రకటించారు. అక్రమ మద్యం, సంబంధిత రసాయనాలను కూడా స్వాధీనంచేసుకుని ధ్వంసంచేసారు. మోతిహారి పరిసరాల్లోని 600 చోట్ల ఈ దాడులునిర్వహించారు. 370 లీటర్ల మద్యం, 50 లీటర్ల స్పిరిట్, 1150 లీటర్ల ఇతర రసాయనాలు స్వాధీనంచేసుకున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖప్రకటించింది.

# కారు బానెట్‌పై ఓ పోలీస్‌ను 20 కిలోమీటర్లు తీసుకెళ్లిన నిందితుడు, హత్యాయత్నం కింద అరెస్ట్

**ముంబయి, ఏప్రిల్ 17:** మాదకద్రవ్యాలు తీసుకున్నాడన్న అనుమానంతో పట్టుకునేందుకు యత్నించిన ఓ ట్రాఫిక్ పోలీస్‌ను ఓ డ్రైవర్ తన కారు బానెట్‌పై 20 కిలోమీటర్లు తీసుకెళ్లాడు. ఈ ఘటన మహారాష్ట్రలోని నవీ ముంబయిలో జరిగింది. శనివారం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పర్యటన సందర్భంగా పోలీసులు కోపర్‌ఖైరాణె..వాశీ మార్గంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఓ డ్రైవర్ డ్రగ్స్ తీసుకున్నట్లు అనుమానం రావడంతో సిద్ధేశ్వర్‌మాలి(37) అనే ట్రాఫిక్ పోలీస్ మరో పోలీస్‌తో కలిసి ఓ కారును అడ్డుకునేందుకు యత్నించారు. డ్రైవర్ ఆపకుండా ముందుకు పోనిచ్చాడు. దాంతో, సిద్ధేశ్వర్‌మాలి కారు బానెట్‌పై పడిపోయారు. ఆ సమయంలో డ్రైవర్ కారు వేగం పెంచాడు. ట్రాఫిక్ పోలీస్ కారును గట్టిగా పట్టుకున్నారు. 20 కిలోమీటర్ల తర్వాత గవ్హాన్‌ఫాటా ప్రాంతంలో కింద పడిపోయారు. మరోవైపున ఆ కారును వెంబడిస్తూ వచ్చిన పోలీసులు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని 22 యేళ్ల ఆదిత్య బెంబ్డేగా గుర్తించారు. అతడు మాదకద్రవ్యాలు సేవించినట్లు వైద్య పరీక్షల్లో తేలిందని పోలీసులు తెలిపారు. హత్యాయత్నం, నిర్లక్ష్య డ్రైవింగ్, మాదకద్రవ్యాల నియంత్రణ చట్టం కింద ఆదిత్యపై కేసు నమోదైంది.



# జన హితం కోరే ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

- సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పరిపాలన
- రావిగుంటపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బుర్రా మధుసూదన్‌యాదవ్

**పామూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త** రాష్ట్రాన్ని పరిపాలించిన అనేక మంది ముఖ్యమంత్రులు, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజలకు అందించిన అభివృద్ధి, సంక్షేమ పాలన, ఆయన ఆశయ సాధన కోసం జనహితమే అభిమతంగా పరిపాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని కనిగిరి ఎమ్మెల్యే, టీడీపీ పాలక మండలి సభ్యులు బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. మండలంలోని రావిగుంటపల్లి పరిధిలోని కొత్తపల్లి, ఎస్టీకాలనీల్లో సోమవారం నాడు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి, జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ గోవిందయ్య, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి గంగసాని హుస్సేన్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఒమేగా విద్యాసంస్థల అధినేత కల్లూరి రామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, సచివాలయాలు, గృహసారధుల మండల కన్వీనర్‌షేక్ ఖాదర్‌భాషా, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, సర్పంచ్ పైడాల వెంకటరెడ్డి, మండల బూత్ కమిటటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్‌రెడ్డి, యువనేత చప్పిడి అజయ్, తదితరులు ఆధ్వర్యంలో ప్రజల అపూర్వ స్వాగతం నడుమ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, అవి ఏ విధంగా లబ్ది దారులకు అందుతున్న విషయాలను గడపగడపకు తిరిగి ప్రజలకు వివరించారు. మహిళా సాధికారిత, ప్రతి పేద వారి వ్యక్తిగత అభివృద్ధి సాధించింది వైసీపీ అని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు జరుపుతున్న ఉపాధి హామీ పథకం కూలీలకు గిట్టు బాటు కూలీ కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు. 14 సంవత్సరాలు సీనియార్టీ కలిగిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన పబ్లిసిటి కోసం అమాయక ప్రజల ప్రాణాలను పనంగా పెట్టడం పరిపాటిగా జరుగుతుందన్నారు. డ్రోన్ కెమెరాల్లో విశేష జనవాహిని హాజరైనట్లు చిత్రీకరించేందుకు అనుమతులు లేని ప్రాంతాల్లో సభలు పెట్టి ప్రజల ప్రాణాలను నిలువునా బలి తీసుకుంటున్నారని దుయ్యబట్టారు. ప్రజా రంజక పాలన వైసీపీకే సాధ్యమన్నారు. పేదలు ఆర్థిక పరిస్థితుల కారణంగా విద్యకు దూరం కాకూడదన్న ఉద్దేశంతో అనేక పథకాలను రూపొందించి నాడు-నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు.

చేసిన మేలును, అందిన సహాయాన్ని రాష్ట్ర ప్రజలు మరువరని, వాటి గురించి తెలలియజేసేందుకే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ప్రజల స్వాగత సత్కారాల నడుమ జరుపుకోవడం ఆనందించదగ్గ విషయమన్నారు. ఏ ముఖం పెట్టుకుని టీడీపీ నాయకులు ప్రజల వద్దకు వెళ్ళగలరో తేల్చి చెప్పాలని అన్నారు. ఎస్సీలను, బీసీలను, అట్టడుగు వర్గాలను వారిని అణచివేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని అన్నారు.

రాష్ట్రంలోని వివిద కులాలు, వర్గాల వారికి వివిధకార్పొరేషన్లు ఏర్పాటు చేసి తద్వారా ఆయా వర్గాల అభ్యున్నతికి కృషిచేస్తుందన్నారు. ప్రతి పేదవాడికి సొంతింటి కల నిజం చేయడం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. టీడీపీ, వైఎస్సార్‌సీపీ, సీపీఐ, సీపీఎం బీజేపీ అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలు అందాయని గుర్తు చేశారు.

# వైఎస్సార్సీ మార్ఫింగ్ కంపెనీలా తయారైంది

## అంబాజీపేటలో టిడిపి నియోజకవర్గ స్థాయి సమావేశంలో నాయకులు


టీడీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న హరీష్ మాధూర్

**అంబాజీపేట,ఏప్రిల్ 17, ప్రభాతవార్త..** రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ మార్ఫింగ్ కంపెనీలా తయారయ్యిందని,టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ మాటలను వక్రీకరించి పేటీఎం బ్యాచ్‌తో సత్యాలను అసత్యాలుగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదారి పటింటస్తుందని అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ అద్యక్షురాలు రెడ్డి అనంతకుమారి, అమలాపురం పార్లమెంట్ ఇన్‌చార్జి,పిగన్నవరం నియోజకవర్గ కన్వీనర్ గంటి హరీష్‌మాధూర్,రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్‌లు ఆరోపించారు.అంబాజీపేటలో వెంకట్రాజు ఫ్లోర్ అండ్ ఆయిల్‌మిల్ ఆవరణలో పి.గన్నవరం నియోజకవర్గ కో-కన్వీనర్ నామన రాంబాబు అద్యక్షతన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం సోమవారం జరిగింది.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో చేపడుతున్న పాదయాత్రకు ప్రజల నుండి అపూర్వ స్పందన రావడంతో ఉలిక్కిపడుతున్న వైసీపీ తన సోషల్ మీడియా పేటీఎం బ్యాచ్‌తో లోకేష్ మాటలను మార్ఫింగ్ చేయించి ప్రజలను తప్పుదారి పట్టిస్తుందని ఆరోపించారు.నాలుగేళ్ళ వైసీపీ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని,పోలవరం ప్రాజెక్ట నిర్మాణాన్ని గాలికొదిలేసారని,ఏపీ రాజధాని అమరావతిని అభివృద్ధి చేయలేక మూడు రాజధానుల డ్రామాకు తెరలేపిందన్నారు. అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేస్తే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు పేరొస్తుందని, ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందని ఆరోపించినా నిజనిర్ధారణ చేయలేకపోయిందన్నారు. తెలుగుదేశం పార్టీ నిర్ధేశించిన ఇదేంఖర్మ,హౌస్ మ్యాపింగ్, బాదుడే-బాదుడు,ఓటర్ వెరిఫికేషన్, పార్టీసభ్యత్వ నమోదు వంటి కార్యక్రమాలను త్వరతిగతిన పూర్తి చేయాలన్నారు.పి.గన్నవరం నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో 12 క్లస్టర్‌ల ద్వారా క్లస్టర్ ఇన్‌చార్జిలు,బూత్‌ల కన్వీనర్‌లు బాధ్యతతో పార్టీ కార్యక్రమాలను పూర్తి చేయాలన్నారు.ఈనెల 25,26,27 తేదీలలో టీడీపీ జాతీయ అద్యక్షులు నారా చంద్రబాబునాయుడు నరసాపురం, పి.గన్నవరం, అమలాపురం నియోజకవర్గాలలో జరిగే ఇదేంఖర్మ-మన రాష్ట్రానికి కార్యక్రమాల్లో పాల్గొననున్నారని వారు తెలిపారు.పి.గన్నవరం నియోజకవర్గ కన్వీనర్‌గా గంటి హరీష్‌మాధూర్ బాద్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా నిర్వహించిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం విజయవంతం కావడంతో సమావేశం హర్షం వ్యక్తం చేసింది.నాలుగు మండలాల నుండి అధిక సంఖ్యలో పాల్గొన్న పార్టీ నాయకులు,కార్యకర్తలుకు నామన రాంబాబు, డొక్కా నాథ్‌బాబులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్డీ సభ్యులు నేదునూరి వీర్రాజు,క్లస్టర్ ఇన్‌చార్జి సుదా బాబ్జి, టీడీపీ మండలశాఖల అద్యక్షులు దంతులూరి శ్రీనురాజు,మొల్లేటి శ్రీనివాస్,తోలేటి సత్తిబాబు, చిట్టూరి శ్రీనివాస్,పి.గన్నవరం ఎంపీపీ అంబటి భూలక్ష్మి,నాయకులు ఉంగ్రు శేషారత్నం,గణపతి వీరరాఘవులు బొంతు పెదబాబు, డి.వి.వి.సత్య నారాయణ,అరిగెల బలరామమూర్తి, చిన్నం బాల విజయారావు,వ ందపాటి కిరణ్‌కుమార్, నాగాబత్తుల వెంకట సుబ్బారావు,రవణం రాము తదితరులు పాల్గొన్నారు.



# దైవ దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా అదుపుతప్పి కారుబోల్తా ఒకరు మృతి

**బుక్కరాయసముద్రం ఎప్రిల్ 17 ప్రబాతవార్త** బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో సోమవారం దేవరకొండ పై వెలసిన శ్రీ కొండమీదరాయుడుస్వామి దైవదర్శనానికి వెల్లి తిరిగి వస్తుండగా ప్రమాదశాత్తువగా కారు అదుపు తప్పి బోల్తా పడడంతో కారులో ఉన్న ఉమాపతి(56) అక్కడికి అక్కడే మృతిచెందారు. పోలీసులు లకు సమాచారం రావడంతో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు వారు అందించిన విరాలు ఇలా ఉన్నాయి.మృతుడు అనంతపురం నగరంలోని లక్ష్మన్న కుమారుడు ఉమాపతి వేణు గోపాల్‌నగర్‌లోని శ్రీ విద్యానికేతన్ సూల్క్ కరస్పాండెంట్ గా గుర్తించారు. మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్డర్ నిమిత్తం అనంతపురం జనరల్ ఆసుపత్రికి తరలించి ప్రమాదానికి గల కారణాలు ఆత్మహత్య లేక ప్రమాదశాత్తువగా జరిగిందా అనే కోణంలో పోలీసులు కేసునమోదుచేసుకొని దర్యాప్తుచేయుచున్నారు.


ఏఎన్‌యు పీజీ కోర్సుల బ్రోచర్‌ను వీసి ప్రొఫెసర్ రాజశేఖర్

# ఏఎన్‌యు పిజి కోర్సుల ప్రవేశాలపై ప్రత్యేక సమావేశాలు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్17, ప్రభాతవార్త: వర్సిటీ పరిధిలో పీజీ కోర్సులలో ప్రవేశాలకు సంబందించి ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు పీజీ అడ్మిషన్ల డైరెక్టర్ డాక్టర్ జి.అనిత తెలిపారు. ఇందులోభాగంగా సోమవారం పీజీ కోర్సులతో ముద్రించిన ప్రత్యేక పోస్టర్, గోడపత్రికలను వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ ఏడాది పీజీ అడ్మిషన్లకు సంబందించిన నోటిఫికేషన్‌ను ఉన్నతవిద్యామండలి విడుదల చేసిందన్నారు. ఇందులో ఏఎన్‌యుకు సంబందించిన కోర్సులను విద్యార్థులు ఎంచుకోవాలని సూచించారు. వర్సిటీలో 45కోర్సులను అందిస్తుందని ఈ ఏడాది నూతనంగా ఎంబిఏ మీడియా మేనేజ్‌మెంట్, టెక్నాలజీ మేనేజ్‌మెంట్, ఎంఎస్సీ ఫారెస్ట్రీ, ఎంఎస్సీ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ఎంఏ ఫెర్ఫార్మింగ్ ఆర్ట్స్, ఎంఏ డాన్స్, ఎంఏ మ్యూజిక్, లింగ్విస్టిక్స్, ఎంటెక్ ఇరిగేషన్ టెక్నాలజీ, బి.డిజైన్, బి.ప్లాన్ వంటి కోర్సులు వస్తున్నాయన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను మే నెల11వ తేదీలోగా ఆన్‌లైన్‌లో సమర్పించాలని సూచించారు. ఈ మేరకు డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అవగాహన కార్యక్రమాల్లో ఆచార్య త్రిమూర్తిరావు, డా॥బ్రహ్మాజీరావు, డా॥అనిత, డా॥పూర్ణచంద్రరరావులు పాల్గొన్న విద్యార్థుల సందేహాలను నివృత్తిచేశారు.

# విజయవాడలో పిచ్వాయి. తంజోర్, గోండు చిత్రలేఖనంపై శిక్షణా తరగతులు ప్రారంభం

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రాచీన చిత్రలేఖనం,రంగుల రద్దకం పనులపై విజయవాడ నగరంలో శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి,ఈ నెల23వ తేది వరకు ఈప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయి.మా లక్ష్మి గ్రూపు సీఈవో సందీప్ మండవ ఈ శిక్షణా కార్యక్రమాన్ని కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ,అమరావతిలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ ప్రజలు కళలకు ఎప్పుడు ప్రోత్సహంగా ఉంటారన్నారు. కళల పట్ల ఆసక్తి వున్న యువతకు క్రియేటివ్ సోల్ వ్యవస్థాపకులు సుమన్‌మీనా, నేహజైన్ సహకారంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసారన్నారు.యువతులు,ఇతర ఆసక్తి కలిగిన వారిలో ప్రాచీన చిత్రకళల్లో మంచి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ శిక్షణాలయంలో ఇప్పటికి ఆసక్తి వున్నవారు చేరవచ్చునన్నారు.తాము ముందుగా ప్రకటించినట్లు విజయవాడ రాజధాని ప్రాంతంలోని వారికి ఈ శిక్షణ ఏర్పాటు చేసామన్నారు.అయితే ఆసక్తి వున్న ఇతర ప్రాంతాలకు చెందిన వారైతే తమ వ్యక్తిగత శ్రద్ధను బట్టి శిక్షణ తీసుకొవచ్చని తెలిపారు.విజయవాడ మొగల్‌రాజ్‌పురంలోని కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ, అమరావతి ప్రాంగణంలో ఈ మడే రకాల పెయింటింగ్‌లపై వేర్వేరు సమయాల్లో కార్యశాల నిర్వహిస్తామని తెలిపారు.గోండు చిత్రలేఖనంపై ఉదయం 10గంటల నుంచి 12 గంటల వరకు, తంజోర్‌పై మధ్యాహ్నం మూడు నుండి ఐదు గంటల వరకు,పిచ్వాయి చిత్రలేఖనంపై సాయంత్రం ఆరు నుండి ఎనిమిది గంటల వరకు అభ్యాసం ఉంటుందన్నారు.శిక్షణకు అవసరం అయిన పూర్తి సామాగ్రిని క్రియేటివ్ సోల్ సమకూర్చుతుందని తెలిపారు.

# అనంతపురం రైల్వే స్టేషన్‌ని సందర్శించిన ఎంపి రంగయ్య

- సమస్యలపై అధికారులతో చర్చలు
- బోగీలు ఎక్కడ ఆగుతున్నది డిస్‌ప్లే బోర్డు పెట్టండి
- మూడు వారాల్లో పరిష్కరిస్తామని అధికారులు హామీ



**అనంతపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్‌ను అనంతపురం పార్లమెంట్ సభ్యులు డా.తలారిరంగయ్య సోమవారం సందర్శించారు. ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరాతీశారు. రైల్వే స్టేషన్ పరిసరాలు తిరిగి సమస్యలు పరిష్కరించాలని అధికారులని ఆదేశించారు. రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై అధికారులతో ప్రత్యేక సమావేశం అనంతపురం పార్లమెంట్ సభ్యులు డాక్టర్ తలారి రంగయ్య నిర్వహించి చర్చించారు. రైలు బోగీ ఎక్కడ ఆగుతుంది అనే సమాచారం ప్రయాణికులకు తెలిపే విధంగా డిస్‌ప్లే స్క్రీన్ ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులని ఆదేశించారు. అలాగే వయో వృద్ధులు, వికలాంగులకు వేరే ప్లాట్ ఫారంకి వెళ్లడానికి వీలుగా లిఫ్ట్ సౌకర్యం ఏర్పాటు చేయాలని సంబంధిత సెక్షన్ అధికారులను అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపి చెప్పిన సమసమస్యలని మూడు వారాల్లో పరిష్కరిస్తామని అధికారులు ఎంపి తలారి రంగయ్యకి విచారణ ఇచ్చారు. ఎంపి రంగయ్యతోపాటు రిటైర్డ్ రైల్వే స్టేషన్ మాస్టర్ అశ్వర్థనాయక్, మొదటి రోడ్ శివాలయం దేవాలయం, మాజీ చైర్మన్ జయ చంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలే కాంగ్రెస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకువస్తాయి

- పల్నాడు జిల్లా కాంగ్రెస్ సమావేశంలో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా కాంగ్రెస్ నాయకులు

**నరసరావుపేట టౌన్ (పల్నాడుజిల్లా), ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలి అన్నారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు అలెగ్జాండర్ సుధాకర్ అధ్యక్షతన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మస్తాన్‌వలి, అలెగ్జాండర్ సుధాకర్, రాధ, యల్లమందారెడ్డి, రామచంద్రారెడ్డి, చుక్కా చంద్రపాల్, నాగేశ్వరరావు, భాష, కృష్ణ పాల్గొని మాట్లాడారు. దేశానికి, ప్రజలకు మంచి జరగాలంటే తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. కాంగ్రెస్‌పార్టీ బలోపేతం కొరకు క్షేత్రస్థాయి నుండి కృషి జరుగుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా ఖూనీ చేస్తోందన్నారు. రాహుల్‌గాంధీపై అక్రమ కేసులు పెట్టడం దారుణమన్నారు. ఖచ్చితంగా ప్రజలు రాబోయే ఎన్నికల్లో బిజెపికి తగిన బుద్ధి చెప్తారని కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# బిసిలపై కపట ప్రేమ - లోకేష్‌పై ఎమ్మెల్సీ కుడుపూడి ఫైర్

**అమలాపురం, ఏప్రిల్ 17, (ప్రభాతవార్త):** ఎసీ ్స, ఎస్టీ ్ట అట్రాసిటీ చట్టం మాదిరిగా బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకొస్తా ్తమని తెలుగుదేశం పార్టీ ్ట ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రకటించడం బీసీలను మభ్య పెట్ట ్టడమేనని వైసిపి నేత, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు తీవ్రంగా ఖండించారు. 40 ఏళ్ళ రాజకీయ అనుభవం 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా చంద్రబాబు చేసినప్పుడు చేయని చట్టాలు ఈ రోజు గుర్తుకొస్తు ్తన్నాయని బీసీలపై ఇది కపట ప్రేమగా ఎలక్షన్ స్టంట్గా ్గ ఆయన అభివర్ణించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో సోమవారం జరిగిన విలేఖరుల సమావేశంలో సూర్యనారాయణ రావు మాటా ్లడుతూ ఎస్సీ, ఎస్టీ ్ట అట్రాసిటీ వలే బీసీలకూ చట్టం తెస్తామనడం కేవలం మోసగించడమేనని ఇది సత్య దూరమని ఆరోపించారు. రాజ్యాంగంలో ఇదెక్కడా పొందుపర్చలేదని, నీతండ్రి కనీసం ముఖ్యమంత్రి అవ్వడం కూడా జరిగే పనికాదని, నీ పార్టీ ఎంపి లెందరో కూడా మర్చిపోయి మాట్లాడుతున్నారంటూ నారా లోకేష్‌పై ఎమ్మెల్సీ కుడిపూడి తీవ్రంగా దుమ్మెత్తి పోశారు. బీసీలను మోసం చేయాలని చూస్తే బీసీ శక్తి అమలాపురం నుంచి కౌంటర్ ఎటాక్ చేస్తా ్తమని హెచ్చరించారు. జగన్మోహనరెడ్డి ్డ ముఖ్యమంత్రి అయిన తర్వాత మంత్రి మండలిలో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన విషయం ఈ సందర్భంగా వివరించారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో 11 మంది బీసీలను, ఎప్పుడు రాజ్యసభకి వెళ్ళని బీసీ కులస్తులతో నలుగురిని రాజ్యసభకు పంపిన ఘనత జగనకే దక్కుతుందన్నారు.



సిఐడి పోలీసుల తీరుపై సోమవారం నిరసన వ్యక్త పరుస్తున్న గుంటూరు న్యాయవాదులు

# సిఐడి పోలీసుల తీరుపై గుంటూరులో న్యాయవాదుల నిరసన

**గుంటూరు లీగల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** బెజవాడ బార్ అసోసియేషన్‌కు చెందిన పలువురు న్యాయవాదులకు విజయవాడ సిఐడి పోలీసులు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ గుంటూరు బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది.సోమవారం మధ్యాహ్నం జిల్లా కోర్టు ప్రధానద్వారం ఎదుట న్యాయవాదులు నిరసన కార్యక్రమం చేపట్టారు. నల్ల బ్యాడ్జీలు ధరించిన న్యాయవాదులు సిఐడి తీరు పై వ్యతిరేకంగా నినాదాలు చేశారు. న్యాయవ్యవస్థను కాపాడాలనుకునే న్యాయవాదుల ప్రాథమిక హక్కులు ప్రమాదంలో పడతాయని గుంటూరు బార్ అధ్యక్షుడు కె.వి.కె.సురేష్ ఆందోళన వ్యక్తంచేశారు. బార్ ఉపాధ్యక్షులు దాసరి ఉమామహేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, షేక్ సైనా,జి, విజయ రాజకుమార్, పర్చూరి నంద, జి. శ్రీలక్ష్మీ, టిడిపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ రమేష్, న్యాయవాదులు కట్టా కాళీదాసు, షేక్ సుభాని, అశ్విన్, గురజాల అనురాధ,పి.రాజేష్‌లింగం తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమమే వైఎస్సార్సీ ప్రభుత్వ ధ్యేయం

**.పీలేరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** పీలేరు పట్టణంలో సోమవారం ఎంపీ, ఎమ్మెల్యేలు పర్యటించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమం వైకాపాతోనే సాధ్యమని రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి , ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ముస్లీం మైనారిటీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్‌లు అన్నారు. సోమవారం పీలేరు పట్టణంలోని నూతన షాదీమహల్‌ను ఎంపీ, ఎమ్మెల్యే,మైనారిటీ కమిషన్‌ఛైర్మన్‌తో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లీం మైనారిటీల సంక్షేమం అభివద్ధి వైకాపా అధికారం చేపట్టినప్పుటి నుంచి శరవేగంగా జరుగుతుందన్నారు. దీనికి ఉదాహరణగా రాజంపేట పార్లమెంటు నియోకవర్గంలోని రాజంపేట, కలికిరి , ఎపుంగనూరు, పీలేరు తదితర ప్రాంతాలలో మసీదుల పునఃనిర్మాణం, షాదీమహల్ ఏర్పాటు అన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలతో పాటు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. 2024లో మళ్లీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగాలని రంజాన్ మాసం ముస్లీంమతపెద్దలు మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు చేయాలని కోరారు. స్థానిక ముతవల్లీల ఆధ్వర్యంలో వైకాపా అధికారంలోకి రావాలని, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ,ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, తదితరులు క్షేమంగా ఉండాలని కోరారు. పీలేరు పట్టణంలో సోమవారం రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి షాదీమహల్ శంఖుస్థాపన, తిరుపతి మార్గంలోని ఆర్ఓ ప్లాంటు , ఒంటిల్లు ఆర్ఓ ప్లాంటు, ముదుపులవేముల వాటర్‌ప్లాంటు , మేళ్లచెరువు ఆర్ ఓ ప్లాంట్లును గూడరేవుపల్లె ఆర్ఓ ప్లాంటులను ప్రారంభించారు. ప్రజలు ఆర్ఓ ప్లాంటులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పట్టణంలో తాగునీటి సమస్య రాకుండా ప్రజలందరికి మినరల్ వాటర్ అందించాలన్న ఉద్దేశ్యంతో వాటర్‌ప్లాంటులనుప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం గూడరేవుపల్లెలోని సచివాలయం ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహిస్తారు, ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాధరెడ్డి , ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ భాస్కర్‌నాయుడు, ఎంపీపీ కంభం సతీష్‌రెడ్డి , సర్పంచి హబీబ్‌బాషా,జడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ కార్పోరేషన్‌ల ఛైర్మన్లు, తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పల్గొన్నారు.

# కరోనా వారియర్స్‌కి పౌర సన్మానం



**అయినవిల్లి, ఏప్రిల్ 17, (ప్రభాతవార్త) :** ప్రజా సేవకు పదవితో పనిలేదని అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండల మాజీ జడ్పిటిసి గంగుమళ్ళ కాశీ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. సామాజిక సేవకురాలు మాజీ జడ్పిటీసీ కాశీ అన్నపూర్ణ శ్రీనివాస్ దంపతుల పుట్టి ్టనరోజు వేడుకలు సోమవారం కె.జగన్నాధపురం గ్రామంలో కోఆప్షన్ సభ్యులు షేక్ వల్లీ అధ్యక్షతన జరగగా జిఎంసి బాలయోగి చారిటబుల్ సొసైటీ మండల కన్వీనర్ అక్కిశెట్టి ్ట దుర్గారావు బర్త్ ్డే కేక్ కట్ చేసి గజమాలతో గంగుమళ్ళ దంపతులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. నేటి యువతరం గంగుమళ్ళ దంపతులను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. కరోనా ఉధృతంగా తాండవిస్తున్న సమయంలో పీడితులకు తమ ఇంటినే క్వారంటైన్‌గా తీర్చిదిద్ది తమ నాయకతా ్వన్ని నిరూపించుకున్నారని, కరోనా మృత కళేబరాలకు వారి కులమతాల సాంప్రదాయలాను పాటిస్తూ అంతిమ సంస్కారాలు నిర్వహించి ఆయా కుటుంబాలకు అండగా నిలవడం గొప్ప సాహసమే చేశారని కొనియాడారు. పరోక్షంగా ప్రభుత్వానికి సహకరించారని తెలిపారు. కోనసీమ ప్రాంతంలో ఆపద వచ్చిందంటే గంగుమళ్ళ దంపతులు గుర్తొ ్తస్తున్నారంటే అతిశయోక్తి కాదన్నారు. ఈ నేపథ్యంలో అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆపద సమయంలో ఒకరికొకరు సహాయ పడేలా ఉండాలని సూచించారు. ఇలాంటి సంక్షోభాలు సంభవించినప్పుడు ప్రభుత్వాలపై పూర్తిగా ఆధారపడకుండా సాటి వారికి సహాయపడే గుణం కలిగేలా ప్రతీ ఒక్కరూ ఉండాలన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తా ్తమన్నారు. ఎన్ని ఉన్నత పదవులు చేసినా సామాజిక సేవలే సంతృప్తిని ఇస్తాయని, ఆపద సమయంలో ఉన్న వారికి సమాజంలో ప్రతీ ఒక్కరి భాగస్వామ్యం అత్యవసరమన్నారు. ఈ పౌర సన్మాన సత్కారాలు కరోనాలో ప్రభుత్వ విభాగాలు వైద్యాధికారులు, పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎం, ఆశావర్కర్లు, మరీ ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికులు, వాలంటీర్లకు చెందాలని ఈ పురస్కారం వారికే అంకితమన్నారు.

# హీరో కృష్ణ ఆత్మీయ-రంగస్థల పురస్కారాల ప్రదానం

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** స్థానిక ఎల్‌విఆర్ అండ్ సన్స్‌క్లబ్,రీడింగ్‌రూమ్ కళావేదికగా కాట్రగడ్డ రామకృష్ణప్రసాద్,కళావిపంచి,అధ్యక్ష,గౌరవాధ్యక్షుడు బొప్పన నరసింహారావు,రామరాజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శతజయంతి చతుర్థ సంబరాల్లో భాగంగా సోమవారం హీరో కృష్ణ స్మారక సాంస్కృతిక కార్యక్రమంలో హీరో కృష్ణ ఆత్మీయ, రంగస్థల పురస్కారాలను ఘనంగా అందజేశారు. కార్యక్రమంలో ఇంద్రధనుస్సు సినిమా నిర్మాత నన్నపనేని సుధాకర్‌రావు,ఎల్‌విఆర్ అండ్ సన్స్ క్లబ్ అండ్ రీడింగ్‌రూమ్ గౌరవాధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్,తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి కార్యదర్శి తుమ్మల ప్రసన్నకుమార్,తారకరామా ఫిలిమ్స్ అనుమోలు జగన్మోహనరావు,లక్ష్మీఫిలిమ్స్ వివిఎస్‌వి బోస్,సినీ నిర్మాత వడ్లమూడి శివసుబ్బారావు లు పాల్గొని హీరో కృష్ణ ఆత్మీయ,రంగస్థల పురస్కారాలను రూపశిల్పి సి.మాధవరావు,హైదరాబాద్ రంగస్థల నటులు,దర్శకులు మరియు నంది అవార్డు గ్రహీత మొహమ్మద్ ఖాజావలీ లకు అందించి ఘనంగా సత్కరించారు.కార్యక్రమాల్లో అతిధులు పలువురు సినీ నిర్మాతలు,దర్శకులు,డిస్ట్రిబ్యూటర్స్ ఎన్టీఆర్ కళాపరిషత్ చేస్తున్న సేవలను,ప్రత్యేకంగా కాట్రగడ్డ రామకృష్ణ ప్రసాద్ కృషిని అభినందించారు.సభానంతరం ఆర్.ఎస్.ఈవెంట్స్ మునిపల్లె రమణి నిర్వహణలో హీరో కృష్ణ 'వస్తాడు నా రాజు ఈరోజు' మ్యూజికల్ నైట్ ప్రేక్షకులను అలరించింది.జి. మల్లికార్జునరావు,డి.తిరుమలేశ్వరరావు,జివిజి శంకర్‌ల నిర్వహణలో అతిథులను,కళాకారులను ఘనంగా సత్కరించారు.


పురస్కారాలను అందజేస్తున్న అతిథులు రాయపాటి శ్రీనివాస్, నన్నపనేని సుధాకర్, సినీప్రముఖులు తుమ్మలపల్లి ప్రసన్నకుమార్ తదితరులు

# ఇమామ్‌లు,మౌసంలకు షేక్ జాన్‌సైదా ఆర్థికసాయం

**చిలకలూరిపేట, ఏప్రిల్17, ప్రభాతవార్త:** జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని ఇమామ్‌లకు , మౌసంలకు రంజాన్ పండుగను పురస్కరించుకొనిరంజాన్ కానుకలు అందచేశారు. జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా ఆదివారం రాత్రి పట్టణంలోని షాలుబుడే షాదిఖానాలో జరిగిన కార్యక్రమంలో ఇమామ్‌కు ఒక్కొక్కరికి రూ5వేలు, మౌసంలకు ఒక్కొక్కరికి రూ3వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. మొత్తం 90 మందికి 3.60లక్షలు రూపాయిలు అందచేశారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, చల్లా యజ్ఞేశ్వరరెడ్డి, గొంటు శ్రీనివాసరెడ్డి, బివిరెడ్డి, షేక్ కరిముల్లా, ప్రభు, మానుకొండ శేషిరెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# 'కేంద్రప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయాలి'

**చిలకలూరిపేట, ఏప్రిల్17, ప్రభాతవార్త:**

బిజెపి పాలన అంతంకోసం కలసికట్టుగా అందరూ పోరాడాల్సిన సమయం ఆసన్నమైనదని, ప్రతివ్యక్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను గొంతెత్తి నిలదీయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, సిపిఎం పట్టణ కార్యదర్శి ఏ ంబ ాయన వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఉభయ కమ్యూనిష్ట పార్టీల ఆధ్వర్యం లో బిజెపికి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ప్రచారభేరీని అంబేద్కర్ విగ్రహం వద్దనుంచి ప్రారంభించారు. కరపత్రాలను పంచుతూ, ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రచార భేరిని పట్టణంలో కొనసాగించారు. 3రోజుల పాటు నియోజకవర్గ పరిధిలోని 3 మండలాలో కూడా ఈ ప్రచార భేరి నిర్వహిస్తామన్నారు. సిపిఐ నాయకులు నాయుడు శివకుమార్, భగత్‌సింగ్, సిపిఎం నాయకులు సాతులూరి బాబు, విల్సన్, తదితరులు పాల్గొన్నారు.




# రాష్టంలో అభివృద్ధి చూడాలంటే జగన్‌ను గద్దెదించాలి: అయ్యన్నపాత్రుడు

**నూజెండ్ల (పల్నాడుజిల్లా), ఏప్రిల్17,ప్రభాతవార్త:** రాష్ట్రంలో సిఎం జగన్ అరాచక పాలన కొనసాగుతోందని. జగన్‌ను గద్దెదించితేనే రాష్ట్రంలో అభివృద్ధి చూస్తాం...వైకాపా అరాచకాలకు ప్రజలు చరమగీతం పాడే సమయం




తెదేపా అధ్యక్షులు జి.వి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సభ వేదికపై అయ్యన్నపాత్రుడు, పుల్లారావు, బ్రహ్మారెడ్డి తదనంతరం జీ.వీ ఆంజనేయులు ప్రసంగించారు. జగన్ అధికారం కోసం ఎంతకైనా తెగిస్తారని ఇలాంటి విధ్వంసక వ్యక్తిని సీఎంగా కొనసాగించకూడదని అయ్యన్నపాత్రుడు అన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దోపిడి అధికమైందని విమర్శించారు. దళితులు, బీసీలపై దాడులు పెరిగాయని రాక్షస పాలనకు అంతం పలకాలన్నారు. నవరత్నాలు పేరుతో అనేక మోసాలు చేశారని ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. తెదేపా అధికారంలోకి

బాబు, బచ్చు అంజిరెడ్డి, సోమేపల్లి బ్రహ్మయ్య, కె. వీరాంజనేయులు, లగడపాటి శ్రీనివాసరావు, కుంటా కోటిరెడ్డి, నక్కా బుల్లేశ్వరరెడ్డి, మేదరమెట్ల శ్రీనివాసరావు, మద్దుల సత్యం, రావుల మల్లేశ్వరరావు, మాదినేని ఆంజనేయులు, ముత్తినేని ఏడుకొండలు, కర్నాటి వెంకటరెడ్డి, రాంబ్రహ్మం, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీ పనైపోయింది: పల్నాడు టిడిపి సీనియర్ నేత 'యరపతినేని'

**దాచేపల్లి (పల్నాడుజిల్లా), ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** రాష్టంలో వైయస్సార్ పార్టీ పనైపోయిందని రానుంది తెలుగుదేశం ప్రభుత్వమని తెదేపా సీనియర్ నేత, గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. 'ఇదేం ఖర్మ-మన రాష్టానికి ఇదేం ఖర్మ మన-గురజాలకు' కార్యక్రమంలో భాగంగా



మండలంలోని గామాలపాడు గ్రామంలో ఇంటింటికి తిరిగి వైసిపి ప్రభుత్వం వచ్చిన మూడున్నర సంవత్సవర కాలంలో ప్రజా వ్యతిరేక విధానాల అవలంభిస్తోందని మండిపడ్డారు. ప్రజలకు వైసిపి చేస్తున్న అక్రమాలను, అన్యాయాలను తెలియజెప్పి ప్రజల సమస్యలను తెలుసుకొని వారికి అండగా నిలిచి వెన్ను తట్టి మేమున్నాం అంటూ గట్టిగా భరోసా ఇచ్చేరు.ప్రజల వద్ద నుండి అభిప్రాయ సేకరణ చేపట్టటం జరిగిందన్నారు. గామాలపాడులోని మసీదులో ముస్లీం సోవరులతో నమాజులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామాలపాడు గ్రామంలోని మరియు దాచేపల్లి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు,వివిధ హోదాల్లోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నానో యూరియాకు మరిన్ని పరీక్షలు అవసరం

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :**
నానో యూరియాపై క్షేత్ర స్థాయిలో మరిన్ని పరీక్షలు అవసరమని ఎరువులు, రసాయనాలపై నియమించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ స్పష్టం చేసింది. నానో ఫెర్టిలైజర్స్ ఫర్ సస్టైనబుల్ క్రాప్ ప్రొడక్షన్ అండ్ మెయింటైనింగ్ సాయిల్ హెల్త్ పేరుతో తన నివేదికలో ఈ విషయాన్ని తెలిపింది. నానో ఎరువులను వర్తింప చేయడంలో క్షేత్ర పరీక్షలను క్షుణంగా తనిఖీ చేయాలని వెల్లడించింది. వైవిధ్యం,

ప్రభావాలకు గల కారణాలను శాస్త్రీయంగా విశ్లేషించాలని, వ్యత్యాస పరిధిని తగ్గించడానికి లేదా తీసివేయడానికి నానో యూరియాను సముచితంగా ఎలా వర్తింప చేయాలనేదానిపై పంట నిర్దిష్ట విధానాలు రూపొందించబడాలని కమిటీ సూచించింది. దేశంలోని అన్ని వ్యవసాయ వాతావరణ ప్రాంతాలు, నేల రకాల్లోని అన్ని ప్రధాన పంటలను కవర్ చేయడం ద్వారా సమగ్ర దీర్ఘకాలిక అంకితభావంతో కూడిన పరిశోధనను కూడా కమిటీ సిఫార్సు చేసింది.

# వైభవోపేతంగా మట్టి శివలింగం మహా రుద్రాభిషేకం

**సత్తెనపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** మట్టి శివలింగం మహారుద్రాభిషేకం మహోత్సవం అత్యంత వైభవోపేతంగా భక్తి పారవశ్యంతో కనుల విందుగా సాగింది. ఆదివారం రాత్రి సత్తెనపల్లి పట్టణంలోని శరభయ్య హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో కోటి లింగాల శ్రీ మహాకాళి సహిత శ్రీ మహా కాళేశ్వరస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి మహా శివలింగం మహా రుద్రాభిషేకం మహోత్సవంలో సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు దంపతులు పాల్గొని తన్మయత్వం చెందారు. శివమాల ధరించిన శివ భక్తులు నియమ నిష్ఠలతో ఈ సృష్టిలో సర్వప్రాణికోటి ఆనందంగా జీవించాలని, సమస్త మానవకోటి ఆయురారోగ్యములు, అష్టైశ్వర్యములు భక్తి, జ్ఞాన, వైరాగ్యములు కలిగి ఆనందంగా జీవించాలనే సత్సంకల్పంతో లోక కళ్యాణార్థం రుద్రునికి ప్రీతికరమైన పవిత్ర పుణ్య నదీ జలాలతో విశేష ద్రవ్యములతో విశేష పుష్పములతో, విశేష మధుర ఫలరసాలతో కలియుగంలో విశేష ఫలితానిచ్చే మట్టి మహా శివలింగ రూపంలో కొలువు దీరిన రుద్రునికి శంఖుఢమరుకం వాయిద్యములతో రుద్రాభిషేకం అంగరంగ వైభవోపేతంగా నిర్వహించి, స్వామి వారికి కర్పూర హారతులు అందజేశారు. అలాగే గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం వేమవరం గ్రామంలో మహత్తరమైన శ్రీ మహాకాళి సహిత శ్రీ మహాకాళేశ్వరస్వామి క్షేత్ర నిర్మాణానికి వై.వి.ఆంజనేయులు దంపతులు 1000 సిమెంట్ బస్తాలను విరాళంగా ప్రకటించారు. ఈ సందర్భంగా మహా రుద్రాభిషేకం నిర్వాహకులు వై.వి.ఆంజనేయులు దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# దేవరంపాడులో ఇంటింటికి పవనన్న బాట కార్యక్రమం

**రాజుపాలెం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** మండలంలోని దేవరంపాడు గ్రామంలో సోమవారం జరిగిన ఇంటింటికి పవనన్న బాట కార్యక్రమం, జెండా ఆవిష్కరణలో సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు బొర్రా వెంకట అప్పారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట అప్పారావుకు అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ వీర మహిళలు, జనసైనికులు హారతులు పట్టారు. అప్పారావు ఇంటింటికి వెళ్ళి రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే జనసేనపార్టీతోనే సాధ్యమన్నారు. రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించిన పవన్‌కళ్యాణ్‌ను సిఎంగా నిలబెట్టుకోవాల్సిన అవసరం మనం దరిపై ఉందన్నారు. పవన్‌కళ్యాణ్ ముఖ్యమంత్రి కావడం ద్వారానే యువతకు ఉద్యోగాలు, పరిశ్రమలు, కంపెనీలు వస్తాయన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్ళి జనసేన పార్టీ మేనిఫెస్టో పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం మండల అధ్యక్షులు తోట నరసయ్య, ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు, రుసు వెంకటేశ్వర్లు, ముప్పాళ్ళ మండల అధ్యక్షులు శిరిగిరి పవన్‌కుమార్, నకరికల్లు మండల అధ్యక్షులు తాడువాయి లక్ష్మి, సత్తెనపల్లి రూరల్ నాదెండ్ల నాగేశ్వరరావు, సత్తెనపల్లి 7వ వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, నకరికల్లు మండల ఉపాధ్యక్షులు షేక్.రఫీ, వీరమ్మ కాలనీ గ్రామ అధ్యక్షులు శ్రీనుబాషా, దేవరంపాడు గ్రామ అధ్యక్షులు ఎగిలిశెట్టి రాముడు, మలిరెడ్డి శ్రీను, మునగ కోటేశ్వరరావు, మద్దిగుంట తిరుపతిరావు, మునగ నారాయణరావు, రాజుపాలెం మండల జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.



# మర్రి ఊడలు పెరిగి ప్రమాద భరితంగా ఉన్న లింగంగుంట్ల పొడపాడు బ్రిడ్జిలు

**పెదకూరపాడు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** మండల పరిధిలోని లింగంగుంట్ల, పొడపాడు గ్రామాల మధ్య ఆర్‌అండ్‌బి వారు నిర్మించిన బ్రిడ్జిలపై మర్రి చెట్లు పెరిగి ప్రమాద భరితంగా దర్శనమిస్తున్నాయి. మర్రిఊడలు బ్రిడ్జి నలుమూలల పాకి పగుళ్ళు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు తెలుపుతున్నారు. కన్నా హయాంలో నిర్మితమైన ఈ రెండు బ్రిడ్జిలు గుంటూరు వెళ్ళే వారికి అనుకూలంగా ఉన్నాయి. ఈ మర్రి ఓటరు పెరగడం ద్వారా ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు తెలిపారు.



# రంజాన్ పండుగ కాదు...జీవన విధానం

**క్రోసూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**
రంజాన్ కేవలం పండుగ మాత్రమే కాదని...ప్రతి మనిషి ఆచరించాల్సిన జీవన విధానమని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు సతీమణి నంబూరు వసంతకుమారి అన్నారు. రంజాన్ నెల సందర్భంగా క్రోసూరు షాదీఖానాలో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫార్ విందుకు వసంతకుమారి హాజరయ్యారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. నంబూరు వసంతకుమారి మాట్లాడుతూ రంజాన్ మాసంలో నిబద్ధతతో జీవిస్తూ సత్యం మాట్లాడుతూ, పరనిందకు పాల్పడకుండా దైవచింతనతో గడపడమే అసలైన జీవితమన్నారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నిబద్ధతతో పాటిస్తారన్నారు. కులం, మతంతో సంబంధం లేకుండా అందరూ దైవభీతి, దేవునిపై నమ్మకంతో సాటివారి పట్ల ప్రేమ చూపాలన్నారు.



# మతోన్మాద బిజెపిని సాగనంపుదాం...దేశాన్ని కాపాడుకుందాం

**అచ్చంపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన అచ్చంపేటలో సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో ప్రజాభేరి వాల్ పోస్టర్లను ఆవిష్కరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సిపిఐ కార్యవర్గ సభ్యులు పున్న కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లౌకికతత్వం సామాజిక న్యాయం వంటి గొప్ప విలువలను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. మండల సిపిఐ కార్యదర్శి ఏనుల మధు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను విశాఖ స్టీల్ పోర్టు ఎల్ఐసి ఎయిర్ ఇండియా రైల్వే ఓడరేవులు గనులు, విద్యుత్ అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ చేయడంతో పాటు ఆదానికి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సంపంగుల ఏడుకొండలు, ఏఐటియుసి నాయకులు ప్రసాద్, నరసింహారావు, ఈశ్వరరావు, నాగేశ్వరరావు, జయన్న తదితరులు పాల్గొన్నారు.



# పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలి: భాజాపా నేతలు

**చిలకలూరిపేట, ఏప్రిల్17, ప్రభాతవార్త:**
కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు అందిస్తున్న పథకాల గురించి ప్రజలకు పార్టీనాయకులు, కార్యకర్తలు వివరించాలని, పార్టీని బలోపేతం చేయాలని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో బూత్ స్వశక్తి అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు డి పుల్లయ్య, బిజెపి నాయకులు అన్నపరెడ్డి వెంకటేశ్వర్లు, పోపూరి సుబ్బారావు, అన్నపరెడ్డి లక్ష్మణ్, పొత్తూరి బ్రహ్మానందం, మాలెంపాటి శ్రీనివాసరావు, ఆచంట శ్రీనివాసరావు, పోలిశెట్టి లక్ష్మి, లావణ్యలు పాల్గొన్నారు.



# రంజాన్ తోఫా పంపిణీ

**సత్తెనపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని 11 వ సచివాలయంలో 20వ వార్డు కౌన్సిలర్ కూకుట్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వార్డులోని ముస్లిం సోదరీ మణులకు, సచివాలయ సిబ్బందికి రంజాన్ తోఫా, నూతన వస్త్రాలు పంపిణీ, సరుకుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా కోఆప్షన్ సభ్యులు సహారా మౌలాలి, 19వ వార్డు కౌన్సిలర్ అవ్వారు శ్రీనివాసరావు, కోఆప్షన్ సభ్యులు తుమ్మల వెంకటేశ్వర్లు, 30వ వార్డు ఇన్‌చార్జి ఉల్లంగుల ప్రసాద్, వైకాపా ట్రేడ్ యూనియన్ నేత వల్లెం నరసింహారావు, వైకాపా నేతలు దాసరి తిరుపతిరావు, అంగులూరి సుబ్బారావులు పాల్గొని ముస్లిం సోదరీ మణులకు రంజాన్ తోఫా, నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.



# మత సామరస్యానికి మారుపేరు రంజాన్

**- నియోజకవర్గ స్థాయి ఇఫ్తార్ విందు వేడుకల్లో యువనేత డాక్టర్ కోడెల శివరామ్**

**సత్తెనపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** దేశంలో మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ వేడుకల్లో భాగమైన ఇఫ్తార్ విందులో పాల్గొనడం తనకు ఎంతో గొప్ప అనుభూతిని కలిగించిందని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరామ్ స్పష్టం చేశారు. ముస్లింల పవిత్ర పండుగ అయిన రంజాన్ మాసం సందర్భంగా డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యువనేత డాక్టర్ కోడెల శివరామ్ నేతృత్వంలో ఆదివారం సత్తెనపల్లి పట్టణంలోని డాక్టర్ కోడెల కార్యాలయం నందు ఇఫ్తార్ విందు వేడుక అత్యంత అట్టహాసంగా జరిగింది. కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో ముస్లింల నమాజ్‌తో పాటుగా ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో యువనేత కోడెల శివరామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత పెద్దల ఆశీర్వచనాలు అందుకున్న యువనేత శివరామ్ మాట్లాడుతూ అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ముస్లిం మత పెద్దలకు, ఇమామ్‌లకు ప్రభుత్వం గౌరవ వేతనం అందించడంలో డాక్టర్ కోడెల శివప్రసాదరావు ప్రత్యేక పాత్ర పోషించారన్నారు. అదే విధంగా నియోజకవర్గంలో ముస్లింల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని మసీదులు, ఈద్గాలు, షాదీఖానాల నిర్మాణం, కబరస్తాన్‌ల ఆధునీకరణ, ముస్లిం మైనార్టీ కార్పోరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయటం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టిన ఘనత డాక్టర్ కోడెల శివప్రసాదరావుకే దక్కుతుందన్నారు. అనంతరం ముస్లిం మత పెద్దలందరికీ పౌష్టికాహారం అందజేసి ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

**సత్తెనపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** స్థానిక డిఎస్‌పి కార్యాలయం రోడ్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద ఇటీవల ప్రారంభించిన శరవణ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పాల్గొన్న వారికి నరాల వైద్య నిపుణులు డాక్టర్ శెట్టిపల్లి శరవణ ప్రమోద్ బిపి, షుగర్, బిఎంఐ తదితర పరీక్షలు ఉచితంగా చేసి ఆయా జబ్బులకు గల లక్షణాలను వివరించారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.



# మృతుని కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సహాయం

**రాజుపాలెం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాజుపాలెం మాజీ జర్నలిస్ట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ సిఆర్పిగా విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యానికి గురై కడదరపు మల్లికార్జునరావు మృతిచెందారు. ఆయన కుటుంబసభ్యులకు స్థానిక ఎంఈఓ మల్లికార్జునశర్మ తన సిబ్బంది ఆధ్వర్యంలో రూ.20 వేలు ఆర్థిక సహాయం సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మృతుడు సిఆర్పి మల్లికార్జునరావు తన విధి నిర్వహణను సక్రమంగా నిర్వహించి తన తోటి ఉద్యోగులతో స్నేహపూర్వకంగా నడుచుకుంటూ పేరు ప్రఖ్యాతలు పొందారని ఆయన కొనియాడారు. బడి మానివేసి ఇంటి వద్దనే ఉంటున్న విద్యార్థులకు భవిష్యత్తుపై చైతన్యం కల్పించి తిరిగే వారిని ప్రభుత్వ పాఠశాలలో వారిని చేర్పించి ప్రోత్సహించడంలో తన కృషి మరువలేనిదని అన్నారు. మృతుని కుటుంబానికి తమ కార్యాలయ సిబ్బంది ఎల్లప్పుడు వారికి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం అరుణశ్రీ, శేషుబాబు, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి తక్షణసాయం

**సత్తెనపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** పట్టణంలోని 24వ వార్డుకుచెందిన అనుమల సుబ్బారావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. వారి కుటుంబసభ్యులకు వైఎస్సార్ భీమా పథకంలో భాగంగా తక్షణసాయంగా రూ.10 వేలను మట్టి ఖర్చుల నిమిత్తం స్థానిక కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బాధిత కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ శెట్టి ఆనంద్, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ అవంతిక, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి వేడుకలు

**రాజుపాలెం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** మండలంలోని కొండమోడు కేఎస్‌ఆర్ విద్యాసంస్థల నందు భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్లు కోనేటి నరసింహారావు, బాడిస మస్తాన్‌రావులు ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్ప వక్త, పండితుడు, విద్యావేత్త, ఉపాధ్యాయుడు, రాజనీతిజ్ఞుడు అని కొనియాడారు. స్వతంత్ర భారతదేశానికి మొదటి ఉప రాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతిగా స్థానాలను అధిరోహించి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చినటువంటి గొప్ప వ్యక్తి అని కొనియాడారు. వారి జన్మదినోత్సవంను ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆలోచనలు నేటి తరాన్ని ఎంతో ప్రభావం చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సాధినేని నరసింహారావు, దేపంగి సురేష్, జె.వీరాంజనేయులు, సి.హెచ్.శ్రీనివాసరావు, బి.మల్లేశ్వరి, ఎస్.కె.రజియ, విద్యార్థినీ విద్యార్థులు అందరూ భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు ఘన నివాళులర్పించారు.



# ప్రజా నాట్యమండలి వెంకటరామయ్య మృతి

**పెదకూరపాడు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని తమ్మవరం గ్రామానికి చెందిన ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి కార్యదర్శి పసుపులేటి వెంకటరామయ్య సోమవారం గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న పెదకూరపాడు నియోజకవర్గ ప్రజానాట్యమండలి గౌరవ అధ్యక్షులు మునగోటి శ్రీనివాసరావు వెంకటరామయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ వెంకటరామయ్య శ్రీకృష్ణరాయభారం, రామాంజనేయ యుద్ధం వంటి అనేక నాటకాలలో రాముడుగా, కృష్ణుడుగా, మంచి నటుడుగా, గాయకుడిగా ప్రఖ్యాతి చెందిన వెంకటరామయ్య మృతి ప్రజా నాట్యమండలికి తీరని లోటని శ్రీనివాసరావు అన్నారు. పెదకూరపాడు మండలంలో ప్రజానాట్యమండలి అభివృద్ధి కొరకు కృషి మరువలేనిదన్నారు. వృద్ధ కళాకారులకు పింఛన్ కొరకు కృషి చేసిన వ్యక్తి అని గుర్తు చేశారు. నివాళులర్పించిన వారిలో ప్రజానాట్యమండలి నాయకులు నందిగం వెంకటరత్నం, వెంకటేశ్వరరావు, చంద్రమ్మ, రాజు, ఏడుకొండలు, సత్యమూర్తి, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# ఈ కెప్టెన్ల జిడ్డు బ్యాటింగ్ జట్టుపై ఎఫెక్ట్!

**న్యూఢిల్లీ:** ఏ ఫార్మాట్ అయినా క్రికెట్‌లో కెప్టెన్ పాత్ర కీలకంగా ఉంటుంది. కొందరుకెప్టెన్లతమ చెత్త ఆటతీరుతో జట్టు మొత్తాన్ని ప్రభావితంచేస్తున్నారు. ఈ ఐపిఎల్‌లోకూడా కొందరు కెప్టెన్లు జట్లకే తమ బ్యాటుకు భారంగా మారారు. వారివల్లనే జట్లు తడబడుతున్నాయని కామెంటేటర్లుసైతం వ్యాఖ్యలుచేస్తున్నారు. ఐపిఎల్‌లో ఆరెంజ్‌క్యాప్‌కోసం పోటీపడుతున్నవారిలో డేవిడ్ వార్నర్ ఒకడు. ఇప్పటివరకూ ఐదు మ్యాచ్‌లు ఆడిన ఆతడు 234 పరుగులతో ఉన్నాడు. అయితే ఈ పరుగులకు 116 స్ట్రైకరేట్‌తో చేసాడు. ఎంతభారీ స్కోరు ఛేజ్‌చేయాలన్నా ప్రత్యర్థిముందు భారీ స్కోరు పెట్టాలన్నా ఓపెనర్‌గా వచ్చే వార్నర్ కీలకం. కానీ ఆతడు మాత్రం జిడ్డుబ్యాటింగ్‌తో ఢిల్లీకేపిటల్స్‌కు తలనొప్పిగా మారాడు. ఇక లక్నోసూపర్ జెయింట్స్ కెప్టెన్ కెఎల్‌రాహుల్‌సైతం ఈ ఏడాదిజట్టు భారంగా ఉన్నాడు. టి20 వరల్డ్‌కప్‌లో చెత్తబ్యాటింగ్‌పై విమర్శలు ఎదుర్కొన్న ఆతడు భారత తరఫున ఒక్క టి20 మ్యాచ్‌కూడా ఆడలేదు. ఈ ఐపిఎల్‌లోరాణించి మళ్లీ భారత టి20 జట్టులోకి పునరాగమనం చేయడం ఆతని లక్ష్యంగా ఉండాలి. కానీ ఐపిఎల్‌లో ఐదు మ్యాచ్‌ల్లో 155పరుగులుచేసాడు. దానికితోడు ఈ రన్స్‌ను 113 స్ట్రైకరేట్‌తో చేసాడు. మరీ ఇంత తక్కువ రేట్‌తో ఎవ్వరూలేరు. మిలిగిన బ్యాటర్ల రాణింపుతోనే లక్నోజట్టు బయటపడుతోంది. ఇక గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాకూడా పెద్దగా ఫామ్‌లోకి రాలేకపోతున్నాడు. గత ఏడాది ట్రోఫీ నెగ్గిన జట్టు ఇపుడు ఐదు మ్యాచ్‌లోకలిపి 49 పరుగులే పాండ్యాచేసాడు. పది ఓవర్లుబౌలింగ్‌చేసినా ఒకే ఒక్క వికెట్ తీసాడు. గత ఏడాది ఆసియాకప్‌నుంచి హార్దిక్ పెర్ఫార్మెన్స్ క్షీణించింది. గతంలోలా ఆతడు భారీ షాట్లతో ఇన్నింగ్స్ షురూచేయడంలేదు. దీనితో ఆతని ఆటపై ప్రతికూల ప్రభావంపడుతోంది.

## ముంబయి ఆడ్‌హాక్ కెప్టెన్‌కు 12 లక్షల జరిమానా




**ముంబయి:** వాంఖడే స్టేడియంలో కోల్‌కత్తా, ముంబయిజట్లమధ్య జరిగిన మ్యాచ్‌లో ముంబయి జట్టు ఐదు వికెట్ల తేడాతో గెలిచిన సంగతి తెలిసిందే. ఈమ్యాచ్‌లో కొన్ని ప్రత్యేకతలు కూడా ఉన్నాయి. తాత్కాలిక కెప్టెన్‌గా సూర్యకుమార్‌యాదవ్ వ్యవహరించాడు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా కెప్టెన్ రోహిత్ రావడం అందరినీ విస్మయపరిచింది. అలాగే స్లో ఓవర్‌రేట్‌కారణంగా కెప్టెన్ సూర్యకు 12 లక్షల జరిమానా పడింది. ఈ సీజన్‌లో ముంబయి కెప్టెన్‌కు స్లోఓవర్‌రేట్‌కారణంగా పెనాల్టీ పడటం ఇదే తొలిసారి. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా రావడంవల్ల ఫీల్డింగ్‌చేయకుండా విశ్రాంతి అవకాశం రోహిత్‌కు దక్కితే సూర్యకుమార్‌కు కెప్టెన్సీ ఛాన్స్ తొలిసారి లభించింది. తాత్కాలిక కెప్టెన్‌గా వ్యవహరించిన తొలిమ్యాచ్‌లోనే సూర్య మ్యాచ్‌ను గెలిపించాడు. అయితే స్లో ఓవర్‌రేట్‌కారణంగా 12 లక్షల జరిమానాను భరించాల్సి వచ్చింది. ఇప్పటికేఐపిఎల్ సీజన్‌లో పలువురు కెప్టెన్లకు స్లో ఓవర్‌రేట్‌కారణంగానే జరిమానాలు విధించారు. ఇపుడు ఆజాబితాలో సూర్యకూడా చేరాడు. మ్యాచ్‌విజయంపై కెప్టెన్ మాట్లాడాడు. 180 పరుగుల లక్ష్యం ఛేదన పెద్ద కష్టం కాదని మొదటి ఆరేడుబంతులకు టైమ్ తీసుకున్నానని, తర్వాత తన సహజశైలిలో ఆడినట్లు చెప్పాడు. తొలి ఏడు పది ఓవర్లలో స్మార్ట్‌గా ఆడటమే ముఖ్యమన్నాడు. బిసిసిఐ తీసుకొచ్చిన ఇంపాక్ట్‌ప్లేయర్‌రూల్‌ప్రకారం ప్రత్యామ్నాయ ఆటగాడు బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌చేయగలడు. కానీ జట్టుకు కెప్టెన్‌గాఉండలేడు. రోహిత్‌ముంబయి ఇండియన్స్‌కు రెగ్యులర్ కెప్టెన్ అయినా ఇంపాక్ట్‌ప్లేయర్‌గా కోల్‌కత్తాపై ఆడటంతో ఈమ్యాచ్ సెకండ్ ఫ్‌లోకూడా సూర్యకుమార్ కెప్టెన్‌గా ఉండాల్సి వచ్చింది. రెండు మ్యాచ్‌ల్లో ఓడిన ముంబయి తర్వాత రెండు విజయాలతో ట్రాక్‌లోకి వచ్చింది.

## ముంబయి ఇండియన్స్‌తో ఆరెంజ్ ఆర్మీ అమీతుమీ!

### నేడు ఉప్పల్‌లో 25వ ఐపిఎల్ మ్యాచ్

కోల్‌కత్తా: ఐపిఎల్ 2023 సీజన్‌లో రెండు విజయాలతో జోరుమీదున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆసక్తికరపోరుకు సిద్ధం అయింది. ఉప్పల్ స్టేడియంలోముంబయి ఇండియన్స్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. రెండు వరుస ఓటములతో టోర్నీని ప్రారంభించిన ఆరెంజ్ ఆర్మీ తర్వాత పంజాబ్‌కింగ్స్, కెకెఆర్‌జట్లను ఓడించింది. హ్యారీబ్రూక్ వంటివారు ఫామ్‌లోకి రావడంతో సన్‌రైజర్స్ పటిష్టం అయింది. ముంబై సైతం సన్‌రైజర్స్ తరహాలోనే తొలిరెండు మ్యాచ్‌లు ఓడి తర్వాత మ్యాచ్‌ల్లో వరుస విజయాలుతో జోరుమీద ఉంది. ఇరుజట్లమధ్య ఇపుడు హోరాహోరీపోరు అనివార్యం అవుతోంది. సన్‌రైజర్స్ జట్టులో ఆటగాళ్లంతా ఫామ్‌లోకి రావడం కలిసొచ్చే అంశం. చెత్తఫీల్డింగ్ ఫ్యాన్స్‌ను కలవరపరుస్తోంది. కెకెఆర్‌తో మ్యాచ్లఓ ఐదు క్యాచ్‌లను ఆటగాళ్లు వదిలేసారు.



స్టార్ ఓపెనర్ మయాంక్ అగర్వాల్ ఫామ్ కూడా జట్టును కలవరపెడుతోంది. నాలుగు ఇన్నింగ్స్‌లో ఆతడు 30 పరుగులుకూడా చేయలేదు. ఈక్రమంలోనే ఉప్పల్‌మ్యాచ్‌కు ఆతడిపై వేటుపడే అవకాశం ఉంది. 8.5 కోట్లభారీ ధరకు కొనుగోలుచేసిన మయాంక్ అగర్వాల్‌కు టీమ్‌మేనేజ్‌మెంట్ అండ ఉంది. హ్యారీబ్రూక్‌తరహాలోనే ఆతడికి మద్దతు ఇస్తుంది. పక్కనపెట్టాలనుకుంటే అభిషేక్‌శర్మ ఓపెనర్‌గా బరిలోకి వస్తాడు. అబ్దుల్‌సమద్ తుదిజట్టులోకి వస్తాడు. వాషింగ్టన్ సుందర్‌ను ఇంపాక్ట్‌ప్లేయర్‌గా వాడతారు. హ్యారీబ్రూక్‌తోపాటు రాహుల్‌త్రిపాఠి, ఎయిడెన్ మార్క్రమ్ కూడాఫుల్‌జోష్‌లో ఉన్నారు. మయాంక్ తచ్‌లోకి వస్తే సన్‌రైజర్స్ బ్యాటింగ్‌కు తిరుగుండదు. బౌలింగ్‌లో మార్కో జాన్సెన్, భువనేశ్వర్‌కుమార్, మయాంక్ మార్కండే చెలరేగుతున్నారు. నటంరాజన్; ఉమ్రాన్‌మాలిక్ తమ మార్క్ చూపించుకోవాలి. ఇక జట్టుపరంగా మయాంక్ అగర్వాల్, హ్యారీబ్రూక్, రాహుల్‌త్రిపాఠి, ఎయిడెన్‌మార్క్రమ్, అభిషేక్‌శర్మ, హెన్రిచ్‌క్లాసెన్, మార్కోజాన్సెన్, మయాంక్ మార్కండే, భువ నేశ్వర్‌కుమార్; ఉమ్రాన్‌మాలిక్, టి నటరాజన్‌లు ఉంటారు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా అబ్దుల్‌సమద్, వాషింగ్టన్‌సుందర్‌లుంటారని అంచనా.

## 2జట్లలో ఇద్దరికి మ్యాచ్ ఫీజులో కోత

**ముంబయి:** ఐపిఎల్ సీజన్‌లో క్రమశిక్షణ తప్పిన కోల్‌కత్తా నైట్‌రైడర్స్ కెప్టెన్ నితీష్‌రాణా, ముంబయి ఇండియన్స్ స్పిన్నర్ హృతిక్ షూకెన్‌కు శిక్షపడింది. వాంఖడే వేదికగా ముంబయి, కోల్‌కత్తామధ్య జరిగినమ్యాచ్‌లో నితీష్‌రాణా వికెట్‌తీసిన హృతిక్ తొలుత నోరుజారాడు. దాంతో పెవిలియన్‌కు వెళుతున్న రాణా వెనక్కివచ్చి మరీ గొడవకు దిగాడు. ఇద్దరికి ముంబయి ఇండియన్స్ కెప్టెన్ సూర్యకుమార్‌యాదవ్, సీనియర్ స్పిన్నర్ పియూష్ చావ్లా సర్దిచెప్పిపంపించారు. రాణా, హృతిక్ దేశవాళీ క్రికెట్‌లో ఢిల్లీజట్టుకు ఆడుతున్నారు. నియమావళి ఉల్లంగించి స్టేడియంలో బూతులు తిట్టుకున్న నితీష్‌రాణా, హృతిక్‌షూకెన్‌కి మ్యాచఫీజులో కోతపడింది. తొలుత నోరుజారిన హృతిక్‌కు పదిశాతం కోతపడితే గొడవని పెద్దదిచేసిన నితీష్‌రాణా మ్యాచ్‌పీజులో 25%కోతప డింది. చివరకుఈమ్యాచ్‌లో ముంబయిఇండియన్స్ 5వికెట్లతేడాతో గెలిచింది.






# పాండ్యా చెత్తకెప్టెన్సీవల్లనే గుజరాత్ ఓటమి: సెహ్వాగ్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ మరో ఓటమికి హార్దిక్ పాండ్యా చెత్తకెప్టెన్సీయే కారణమని మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్రసెహ్వాగ్ అన్నారు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ మూడు వికెట్లు తేడాతో ఓటమి పాలయింది. చివరి ఓవర్‌వరకూ ఉత్కంఠగా సాగిన ఈమ్యాచ్‌లో షిమ్రాన్ హెట్‌మెయిర్ విధ్వసకర బ్యాటింగ్‌తో రాయల్స్ గెలిచింది. ఓటమిపై స్పందించిన సెహ్వాగ్ హార్దిక్ పాండ్యా బౌలింగ్ నిర్ణయాలు తప్పు అన్నాడు. కట్టడిగా బౌలింగ్‌చేసిన సీనియర్ బౌలర్, గత మ్యాచ్ విన్నర్ మోహిత్‌శర్మకు మరో ఓవర్ ఇవ్వకపోవడమే గుజరాత్ టైటాన్స్ విజయావకాశాలను దెబ్బతీసిందన్నాడు. మోహిత్‌శర్మకు మరో ఓవర్ ఇవ్వకప ఓవడం గుజరాత్ టైటాన్స్ ఓటమిని శాసించింది. పేసర్లకంటే స్పిన్నర్లు రాజస్థాన్ బ్యాటర్లను కట్టడిచేయగలరని గుజరాత్ టీమ్ నమ్మింది. మోహిత్‌శర్మకంటే స్పిన్నర్లు రషీద్‌ఖాన్, నూర్ అహ్మద్ వికెట్లు తీస్తారన్న అంచనాలు తప్పు అయ్యాయి. గుజరాత్ తనకు ఉన్న సీనియర్‌బౌలర్‌మోహిత్‌శర్మను నమ్మలేదని, రెండు ఓవర్లలో ఏడుపరుగులే ఇచ్చిన మోహిత్‌కు కనీసం మరో ఓవర్ అయినా ఇవ్వాలని, పైగా గతమ్యాచ్‌ల్లో ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా కూడా వచ్చిన అంశాన్ని సెహ్వాగ్ గుర్తుచేసాడు. రెండు ఓవర్లే ఇచ్చిన పాండ్యా మళ్లీ ఛాన్స్‌ఇవ్వలేదని, నూర్ అహ్మద్‌ను ఇంపాక్ట్‌గా బరిలోకి దించి ఛాన్స్ ఇస్తే కీలక వికెట్‌తో బేక్‌త్రూ అందించాడని, కనీ మరో ఎండ్‌నుంచి పేసర్లు విపరీతంగాపరుగులు ఇచ్చారని అందువల్లనే గుజరాత్‌కు ఓటమితప్పలేదని సెహ్వాగ్ అన్నాడు. ఐదు మ్యాచ్‌ల్లో గుజరాత్ మూడు గెలిచి రెండు ఓడింది. ఈ రెండుమ్యాచ్‌ల్లోకూడా గుజరాత్ తనలక్ష్యాలు కాపాడుకోలేకపోయింది.

## పాయింట్ల పట్టికలో రాజస్థాన్ రాయల్స్ టాప్!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023సీజన్‌లో పాల్గొంటున్న పదిజట్ల బలాబలాలు మారుతున్నాయి. గెలుపు ఓటముల ఆధారంగా పాయింట్ల పట్టిక కూడా మారిపోతోంది. గుజరాత్ టైటాన్స్‌తో జరిగినమ్యాచ్‌లోమూడు వికెట్ల తేడాతో గెలిచిన రాజస్థాన్ రాయల్స్ ఐపిఎల్ పాయింట్ల పట్టికలో టాప్ వన్‌స్థానంలో ఉంది. ఈమ్యాచ్‌లో ముందు బ్యాటింగ్‌చేసిన గుజరాత్ ఏడు వికెట్ల నష్టానికి 177 పరుగులుచేసింది. కెప్టెన్ సంజూశాంసన్ 32 బంతుల్లో 60 పరుగులు షిమ్రాన్ హెడ్‌మేయర్ 26 బంతుల్లో 56 పరుగులు చేయడంతో రాజస్థాన్ 19.2 ఓవర్లలో లక్ష్యంఛేఉదించింది. ఈసీజన్‌లో ఇప్పటివరకూ ఐదు మ్యాచ్‌లు ఆడిన రాజస్థాన్ నాలుగు విజయాలుసాధించింది. 8పాయింట్లతో జట్టుఐపిఎల్ పట్టికలో అగ్రస్థానంలో ఉంది. లక్నోసూపర్‌జెయింట్స్, గుజరాత్ టైటాన్స్, పంజాబ్‌కింగ్స్‌జట్లు ఐదేసి మ్యాచ్‌లు ఆడి తలోమూడు విక్టరీలు సాధించాయి. ఈ 3జట్ల ఖాతాలో ఆరుచొప్పున పాయింట్లు ఉన్నప్పటికీ నెట్‌రన్‌రేట్ ఉన్న లక్నో రెండో ప్లేస్‌లోకి వచ్చింది. గుజరాత్‌మూడు, పంజాబ్ నాలుగోస్థానంలో నిలిచాయి. కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్లఓ ఐదు వికెట్లు తేడాతో విజయం సాధించిన ముంబయి ఇండియనన్స ఒకస్థానం పెంచుకుని 8వ స్థానానికి చేరింది. సన్‌రైజర్స్ తొమ్మిదో స్థానంలో ఉంటే ఢిల్లీకేపిటల్స్ చివరిస్థానంలో ఉంది. ముంబయితో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కత్తా జట్టు బ్యాటర్ వెంకటేశ్ అయ్యర్‌సెంచరీసాధించాడు. 51 బంతుల్లో 104 పరుగులుచేసిన అయ్యర్ ఆరెంజ్‌క్యాప్ హోల్డర్‌గా నిలిచాడు. శిఖర్‌ధవాన్ నాలుగు న్నింగ్స్‌లో 233పరుగులుచేయగా ఐదు ఇన్నింగ్స్‌లో 234 పరుగులుచేసిన అయ్యర్ అరెంజ్‌క్యాప్‌ను సాధించాడు. శుభమన్‌గిల్ 228 పరుగులతో మూడోస్థానంలో ఉంటే దేవిడ్ వార్నర్‌కూడా 228 పరుగులతో నాలుగోస్థానంలో ఉన్నాడు. విరాట్‌కోహ్లీ 214 పరుగులతో ఐదోస్థానంలో ఉన్నాడు.






## స్టార్టప్ కంపెనీల్లో కోకాకోలా పెట్టుబడులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** దేశంలోని స్టార్టప్ కంపెనీలు గత కొంత కాలంగా నిధుల కొరతతో సతమతమవుతున్నాయి. ఈ క్రమంలో ప్రపంచ శీతలపానీయాల దిగ్గజం కోకాకోలా ఫుడ్ డెలివరీ రంగంలోని స్టార్టప్ కంపెనీలో తొలిసారిగా పెట్టుబడులు పెట్టింది. ఫుడ్ డెలివరీ రంగంలో వ్యాపారాన్ని నిర్వహిస్తున్న ప్లాట్‌ఫామ్ థ్రైవ్‌లో మైనార్టీ వాటాను శీతలపానీయాల దిగ్గజం కోకాకోలా కైవసం చేసుకుంది. ఈ కంపెనీ దేశంలో మొదటి స్టార్టప్ ఇన్వెస్ట్‌మెంట్ కావడం విశేషం. ఇప్పటి వరకు మెక్ డొనాల్డ్స్ వంటి ఫ్రాంచైజ్‌లతో ఒప్పందాలు కుదుర్చుకున్న కంపెనీ, ఉత్పత్తులను వినియోగదారులకు చేర్చే వ్యూహంలో భారంగా ఆహారంతో జత చేయడాన్ని ముందుకు తెచ్చింది. కోకాకోలా సెప్టెంబరు 2021లో భారత దేశంలో తన గ్లోబల్ మీల్స్ ప్లాట్‌ఫారమ్ 'కోక్ ఈజ్ కుకింగ్'ని కూడా ప్రారంభించింది. రెస్టారెంట్ల నుంచి ఆహారంతో పాటు తన శీతలపానీయాలను కూడా ఆర్డర్ చేసేలా కస్టమర్లను ప్రోత్సహించడమే దీని లక్ష్యం. ఈ క్రమంలో జొమాటో, స్విగ్గీ వంటి దిగ్గజాలకు పోటీగా అదే రంగంలోన్న థ్రైవ్‌కు మద్దతు ఇచ్చి, వారి ఫుడ్ డెలివరీ ఛానెల్ ద్వారా వినియోగదారులతో సన్నిహితంగా ఉండడానికి కంపెనీ ఇప్పుడు కొత్త పుష్‌ను రూపొందించడానికి సిద్ధంగా ఉంది. తాజా పెట్టుబడి ద్వారా కస్టమర్లు థ్రైవ్ యాప్‌లో ఆహారాన్ని ఆర్డర్ చేసే సమయంలో కేవలం కోకాకోలా బ్రాండ్ కూల్ డ్రింక్స్ మాత్రమే కొనేందుకు వీలు ఉంటుంది. పైగా ప్యాకేజీ డీల్స్, మీల్ కాంబినేషన్లను కంపెనీ డిజైన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇది పరోక్షంగా రెస్టారెంట్లకు కోకాకోలాను దగ్గర చేస్తుంది.

# ఇన్ఫోసిస్ షేర్ల పతనంతో ఎల్‌ఐసికి భారీ నష్టం..

**ముంబై, ఏప్రిల్ 17:** ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా వ్యాపార, ఆర్థిక పరిస్థితులు ఎవ్వరూ ఊహించని స్థాయిలో దిగజారాయి. ఈ క్రమంలో ఇన్ఫోసిస్ సిఇఒ సలీల్ పరేఖ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వ్యాపార వాతావరణంలో కంపెనీల విలీనాలు, అక్విజిషన్ల గురించి మాట్లాడారు. తమ దగ్గర మంచి డేటా కూడా ఉందని అన్నారు. బెంగళూరు కేంద్రంగా పని చేస్తున్న ఇన్ఫోసిస్ మంచి కొనుగోళ్ల కోసం అన్ని వేళలా చూడడంలో ఉందని, దీనికి సరైన వ్యాపార వాతావరణం ప్రస్తుతం ఉందంటూ పరేఖ్ అన్నారు. ప్రస్తుతం కంపెనీ బలమైన బ్యాలెన్స్ షీట్‌కలిగి ఉందని స్పష్టం చేశారు. వ్యూహాత్మకంగా, సాంస్కృతికంగా కూడా సరిపోయే కంపెనీ లేదా ఎంటిటిని కనుగొంటే దానిని కొనుగోలు చేసే మార్గాన్ని పరిశీలిస్తామంటూ వెల్లడించారు. ఇన్ఫోసిస్ సిఇఒ పరేఖ్ చేసిన ఈ వ్యాఖ్యలతో సోమవారం మార్కెట్ల ప్రారంభం నుంచి షేర్లు భారీగా పతనమయ్యాయి. ప్రసుత్తం గందరగోళ ఆర్థిక అస్థిరతలు కొనసాగుతున్న వేళ చేసిన వ్యాఖ్యలు షేర్లపై ప్రతికూలంగా ప్రభావితం చేశాయి. ఈ క్రమంలో అమ్మకాల విధ్వంసాన్ని సృష్టించిన ఇన్ఫోసిస్ స్టాక్ ఏకంగా 12శాతం వరకు క్షీణించింది. వేల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైంది. అమెరికాలో బలహీనమైన స్థూల ఆర్థిక వాతావరణం, ప్రపంచ అస్థిరత విలీనాలు కొనుగోళ్లకు లాభదాయకమైన వాతావరణాన్ని కల్పిస్తున్నాయా అనే ప్రశ్నకు పరేఖ్ బదులిస్తూ పై కామెంట్స్ చేశారు. దీనికి ముందు గతవారాంతంలో ఇన్ఫోసిస్ నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. అయితే ఊహించిన దానికంటే తక్కువ లాభాలను నివేదించడంతో మార్కెట్ వర్గాలు నిరాశకు గురయ్యాయి. అనేక మంది పాలసీదారుల నుంచి సేకరించిన సొమ్మును ఎల్‌ఐసి పెట్టుబడుల రూపంలో పెడుతుందని మనందరికీ తెలిసిందే. ఈ క్రమంలో ప్రభుత్వ యాజమాన్యంలోని దిగ్గజ ఇన్సూరెన్స్ సంస్థ ఎల్‌ఐసి భారీ నష్టాలను చవిచూసింది. సోమవారం మార్కెట్లలో ఐటి షేర్ల పతనం కల్లోలాన్ని నింపింది. ఈ సెగ సామాన్య రిటైల్ ఇన్వెస్టర్లకు మాత్రమే కాకుండా, అతిపెద్ద పెట్టుబడిదారైన ఎల్‌ఐసిని కూడా తాకింది. టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ కంపెనీ షేర్లు మార్కెట్లో దాదాపు 12 శాతం మేర పతనం కావడంతో వేల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైంది. ఈ క్రమంలో ట్రేడింగ్ ప్రారంభమైన కొన్ని సెకన్లలోనే ఎల్‌ఐసి భారీ నష్టాన్ని చవిచూసింది. అందుబాటులో ఉన్న సమాచారంప్రకారం డిసెంబర్ త్రైమాసికం చివరి నాటికి ఎల్‌ఐసి ఇన్ఫోసిస్ సంస్థలో 7.71 శాతం వాటా అంటే 28,13,85,267 షేర్లను కలిగి ఉంది. గురువారం మార్కెట్లు ముగిసే సమయానికి వీటి విలువ రూ.39,073 కోట్లుగా ఉంది. అయితే ఇన్ఫోసిస్ షేరు 10శాతం మేర పతనం కారణంగా సెకన్లలోనే రూ.3,907కోట్ల సంపద ఆవిరైంది. ఇన్ఫోసిస్ షేర్ల పతనం కంపెనీ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి కుటుంబంపై కూడా భారీగానే పడింది. కంపెనీలో ఆయన కుమారుడు రోహన్ మూర్తి వాటా రూ.8,444.47 కోట్లుగా ఉంది. అలాగే సంస్థలో కుమార్తె అక్షతా మూర్తికి రూ.5,409.58 కోట్ల పెట్టుబడులున్నాయి. ఇక సుధా మూర్తికి కంపెనీలో రూ.4,797.69 కోట్ల విలువైన వాటాలున్నాయి.




## 29 నెలల కనిష్టానికి టోకు ద్రవ్యోల్బణం!



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** టోకు ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం మార్చిలో 1.34 శాతానికి దిగివచ్చింది. ఇది 29 నెలల కనిష్టస్థాయి. ఇంధనం, తయారీ ఉత్పత్తుల ధరలు తగ్గడం ఇందుకు కారణం. వరుసగా పదోనెలా డబ్ల్యూపిఐ దిగిరావడం విశేషం. ఈ యేడాది ఫిబ్రవరిలో 3.85 శాతంగా, 2022 మార్చిలో 14.63 శాతంగా నమోదైంది. మార్చిలో ఆహార వస్తువులు మాత్రం మరింత ఖరీదయ్యాయి. ఈ విభాగంలో ద్రవ్యోల్బణం 5.48 శాతంగా నమోదైంది. ఫిబ్రవరిలో ఇది 3.81 శాతంగా ఉంది. 'బేసిక్ మెటల్స్, వస్త్రాలు, ఆహారేతర వస్తువులు, ఖనిజాలు, రబ్బర్-ప్లాస్టిక్ ఉత్పత్తులు, ముడి పెట్రోలియం, సహజ వాయువు, పేపర్, పేపర్ ఉత్పత్తుల ధరలు తగ్గడం వల్ల మార్చిలో ద్రవ్యోల్బణం దిగొచ్చింది' అని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. గోధుమల ద్రవ్యోల్బణం 9.16 శాతం, పప్పు దినుసుల ద్రవ్యోల్బణం 3.03 శాతంగా నమోదైంది. ఇంధనం, విద్యుత్ ద్రవ్యోల్యణ రేటు 8.96 శాతానికి, తయారీ ఉత్పత్తుల ద్రవ్యోల్బణ రేటు 0.77శాతానికి దిగివచ్చింది. కూరగాయల ద్రవ్యోల్బణ రేటు 2.22 శాతంగా, నూనె గింజల ద్రవ్యోల్బణం 15.05శాతంగా నమోదైంది. మార్చిలో వినియోగదారుల ధరల సూచీ ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం కూడా 5.66శాతం వద్ద 15 నెలల కనిష్టానికి చేరిన విషయం విదితమే. ఫిబ్రవరిలో ఇది 6.44 శాతంగా ఉంది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు ద్రవ్యోల్బణానికి రానున్న రోజుల్లో సవాల్ విసిరే అవకాశం ఉందని ఆర్‌బిఐ ఇటీవలి సమీక్షలో పేర్కొంది.

## బంగారం లేటెస్ట్ ధరలు ఇవిగో..

**ముంబై, ఏప్రిల్ 17:** అక్షయ తృతీయ దగ్గరికి వస్తోంది. అక్షయ తృతీయకు బంగారం కొనుగోలు చేయాలనుకునేవారు బంగారం ధరలు తగ్గుతాయా అని ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే బంగారం ధరలు మాత్రం తగ్గేలా కనిపించడం లేదు. ప్రస్తుతం 62వేల రూపాయలుగా ఉన్న ధర రానున్న రోజుల్లో 70వేల రూపాయలకు చేరుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇక తాజాగా దేశంలో బంగారం ధరల విషయానికి వస్తే సోమవారం బంగారం ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. అయితే హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,940గా ఉండగా, 24 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.61,030గా కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,090గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.61,180గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,940గా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,030గా ఉంది. బెంగళూరులో 10 గ్రాముల బంగారం ధర రూ.55,990గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,080గా ఉంది. విజయవాడ, తిరుపతి, విశాఖపట్నంలలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 55,940 రూపాయలుగా ఉండగా, 10గ్రాముల 24 క్యారెట్ల ధర 61,030 రూపాయలుగా కొనసాగుతోంది.



## భారత్‌లో టైర్ల తయారీపై 'మెషిలిన్' దృష్టి!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** భారత్ మార్కెట్లో ప్యాసింజర్ వాహనాల టైర్ల ఉత్పత్తిని ప్రారంభించనున్నట్లు ప్రముఖ ఫ్రెంచ్ టైర్ తయారీ దిగ్గజం మెషిలిన్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రస్తుతానికి దానికి సంబంధించి పరిశీలనలు జరుగుతున్నాయని, భారత్‌ను వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌గా చూస్తున్నామని కంపెనీ సిఇఒ ఫ్లరెంట్ మెనెగాక్స్ చెప్పారు. దేశంలో ప్యాసింజర్ వాహనాల టైర్ల స్థానిక ఉత్పత్తికి అవసరమైన పెట్టుబడులు, అందుకు కావాల్సిన చర్యలపై దృష్టిసారిస్తామని ఆయన పేర్కొన్నారు. కంపెనీ ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో పెట్టుబడులు పెట్టింది. భారత్‌లో స్థానిక ఉత్పత్తికి కొంత ఆలస్యం జరిగింది. ఈ సమస్యను పరిష్క రించే దిశగా ప్రయత్నిస్తున్నామని ఫ్లరెంట్ తెలిపారు. సరైన మౌలిక సదుపాయాలతో భారత్ మార్కెట్ అత్యంత వేగంగా అభివృద్ధి జరుగుతోంది. ఈ తరుణంలో దేశీయంగా తయారీని చేపట్టే ప్రక్రియను వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు. కాగా ఫ్రెంచ్‌కు చెందిన టైర్ తయారీ దిగ్గజం 175 దేశాల్లో 67 ప్లాంట్లను కలిగి ఉంది. ప్రస్తుతం భారత్‌లో పెద్ద సైజ్ టైర్లను మాత్రమే విక్రయిస్తోంది.



# వాణిజ్యం

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస లాభాలకు బ్రేక్ వేసి, సోమవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లకు ఏ దశలోనూ కొనుగోళ్ల మద్దతు లభించలేదు. దేశీయ టెక్ రంగంలోని షేర్లలో వచ్చిన అమ్మకాల ఒత్తిడి సూచీలను కిందకు నెట్టాయి. దీంతో గత తొమ్మిది సెషన్ల వరుస ర్యాలీ నేపథ్యంలో ఇన్వెస్టర్లు కీలక షేర్లలో లాభాల స్వీకరణకు మొగ్గుచూపారు. చివరికి సెన్సెక్స్ 520.25 పాయింట్లు క్షీణించి 59,910.75 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 121.15 పాయింట్లు క్షీణించి 17,706.85 పాయింట్ల వద్ద నిలిచింది.




మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో మారకంలో రూపాయి విలువ 13 పైసలు క్షీణించి 81.98 రూపాయల వద్ద నిలిచింది. హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, సన్ ఫార్మా, నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, విప్రో, టాటా మోటార్స్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎస్‌బిఐ, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. విదేశీ కరెన్సీ నిధుల సమీకరణపై నిర్ణయం తీసుకునేందుకు బ్యాంకు ఆఫ్ బరోడా బోర్డు ఏప్రిల్ 21న భేటీ కానుంది. దీంతో బ్యాంకు షేరు సోమవారం 2.92శాతం పెరిగి 176.30రూపాయల వద్ద నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14